RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ తల్లి



ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :207 సోమవారం , నవంబర్ 17, 2025, పేజీలు -20 వెల :5/-

### చంద్రయాన్-4 ప్రయోగంపై

## ఇస్రో కీలక అప్డేట్



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** త్వరలో చేపట్టబోయే చంద్రయాన్-4 ప్రయోగంపై ఇస్రో చైర్మన్ వి నారాయణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్ తన మొదటి మానవసహిత అంతరిక్ష యాత్ర 2027లో ఉండనుంది. మరో 7 ప్రయోగాలను ఇస్రో ప్లాన్ చేసిందని ఓ జాతీయ మీడియాకిచ్చిన ఇంటర్వ్యూలో పలు విషయాలు వెల్లడించారు.చంద్రయాన్-4 ప్రయోగం ద్వారా ఈ ప్రయోగంలో చంద్రుడి దక్షిన ధ్రువంలోని వాటర్ ఐస్‌ను అధ్యయనం చేయనున్నారు. ఇది ఇస్రో చరిత్రలోనే అత్యంత క్లిష్టమైన అంతరిక్ష యాత్రలో ఒకటిగా నిలువబోతోంది.దీంతో పాటు (జపాన్ ఏరోస్పేస్ ఎక్స్‌ప్లోరేషన్ ఏజెన్సీ)తో కలిసి సంయుక్తంగా నిర్వహిస్తున్న మిషన్ ద్వారా చంద్రుడి ధ్రువాల అన్వేషణ కార్యక్రమం కూడా -2లో

## రామోజీ ఎక్సలెన్స్ అవార్డుల ప్రదానోత్సవం..

### పాల్గొన్న తెలుగు రాష్ట్రాల సీఎంలు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి**




ఈనాడు గ్రూప్ సంస్థల వ్యవస్థాపక అధినేత రామోజీరావు జయంతిని పురస్కరించుకుని హైదరాబాద్‌లోని రామోజీ ఫిలింసిటీలో రామోజీ ఎక్సలెన్స్ అవార్డుల ప్రదానోత్సవం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి భారత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, రామ్మోహన్ నాయుడు, మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు, తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ఏపీ సీఎం చంద్రబాబు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, మాజీ సీజేఐ జస్టిస్ ఎన్వీ రమణ, సినీ ప్రముఖులు -మిగతా2లో



## ఎన్టీఆర్ స్టేడియంలో ఎలక్ట్రిక్ కారు దగ్ధం

**తెలంగాణ పత్రిక ప్రతినిధి**

హైదరాబాద్ నగరంలోని ఎన్టీఆర్ స్టేడియం సమీపంలో ఆదివారం మధ్యాహ్నం ఓ ఎలక్ట్రిక్ కారులో అకస్మాత్తుగా మంటలు చెలరేగి కలకలం సృష్టించాయి. నారాయణగూడ పరిధిలోని ఎన్టీఆర్ స్టేడియం వద్ద పార్క్ చేసి ఉన్న ఓ ఎలక్ట్రిక్ కారు నుంచి ఒక్కసారిగా దట్టమైన పొగలు, మంటలు వ్యాపించాయి.ఇది గమనించిన స్థానికులు వెంటనే అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించారు. హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్న ఫైర్ సిబ్బంది, సుమారు అరగంట పాటు శ్రమించి మంటలను పూర్తిగా అదుపులోకి తీసుకువచ్చారు.

## ఐబొమ్మ, బప్పం టీవీ వెబ్‌సైట్లు క్లోజ్




**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ఐబొమ్మ, బప్పం టీవీ వెబ్‌సైట్లను సైబర్ క్రైమ్ పోలీసులు మూసివేయించారు. శనివారం అరెస్టయిన ఐబొమ్మ నిర్వాహకుడు ఇమ్మడి రవితోనే వాటిని క్లోజ్ చేయించారు. వెబ్ లాగిన్స్, సర్వర్ వివరాలతో మూసివేశారు. 'నా వద్ద కోట్ల మంది డేటా ఉంది.ఈ వెబ్‌సైట్ మీద ఫోకస్ చేయటం ఆపండి' అంటూ గతంలో అతడు పోలీసులకు సవాల్ విసిరినట్లు సామాజిక మాధ్యమాల్లో ఓ లేఖ చక్కర్లు కొట్టింది. ఈ నేపథ్యంలో ఆ సవాల్‌ను స్వీకరించి ఇమ్మడి -మిగతా2లో

### బండి సంజయ్, కిషన్ రెడ్డికి

## ఎంపీ చామల ప్రశ్నలు




**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** కేంద్రమంత్రి అనే హోదాను మర్చిపోయి మాట్లాడటం కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కు అలవాటయిందని కాంగ్రెస్ పార్టీకి చెందిన భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి విమర్శించారు. హిందువులంతా ఏ పార్టీలో ఉన్నా బీజేపీలో చేరాల్సిన పరిస్థితి వచ్చిందని బండి సంజయ్ అంటున్నారని.. ఇది దురదృష్టకరమని ఆయన వ్యాఖ్యానించారు. కేంద్ర క్యాబినెట్ మంత్రి కిషన్ రెడ్డి ఎంపీగా ఉన్న సికింద్రాబాద్ లోక్‌సభ పరిధిలోని జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికల్లో బీజేపీకి డిపాజిట్ గల్లంతయిందని.. అసెంబ్లీ ఎన్నికల కంటే, తాజా ఉప ఎన్నికలో బీజేపీకి ఓట్లు తగ్గాయని ఎంపీ ఎద్దేవా చేశారు. బీజేపీ లోపాయికారిగా బీఆర్ఎస్ పార్టీకి మద్దతు ఇచ్చిందా..? బండి సంజయ్ ప్రజలకు క్లారిటీ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.'బిఆర్ఎస్‌కు మద్దతు ఇచ్చారో లేదో బండి సంజయ్‌కు తెలియకపోతే, పార్టీలో ఇంటర్నల్‌గా చర్చ చేసుకోండి. బండి సంజయ్ కులాలు, -మిగతా2లో

### రైతుల సమస్యలు పట్టించుకోరా..

## కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాలపై హరీశ్‌రావు ఫైర్



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి , కేంద్ర బీజేపీ ప్రభుత్వంపై మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల సమస్యలు పట్టించుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని మండిపడ్డారు. ఆదివారం చిన్న కోడూరు మండలం మల్లారంలోని వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా రైతులు చాలా ఇబ్బందుల్లో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 85లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొంటామని కాంగ్రెస్ ప్రభుత్వమే చెప్పిందని.. అయితే, 6లక్షల మెట్రిక్ టన్నులని మాత్రమే కొనుగోలు చేసిందని ఫైర్ అయ్యారు మాజీ మంత్రి హరీశ్‌రావు. కోనుగోలు చేసిన ధాన్యానికి రూ. 1400 కోట్ల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఏ రోజుకు ఆ రోజు డబ్బులు వేస్తామని చెప్పి ఎందుకు వేయడం లేదని ప్రశ్నించారు. మాటల్లో మాత్రం 24 గంటల్లో డబ్బులు వేస్తామని చెప్పారని.. -మిగతా2లో

## ఎస్సీ, ఎస్టీలకు కూడా క్రీమిలేయర్ ఉండాలి: బీఆర్ గవాయ్



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ఎస్సీ వర్గీకరణకు అనుగుణంగా సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందని, ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లలో క్రీమిలేయర్ ఉండాలనేది తన అభిప్రాయమని భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బీఆర్ గవాయ్ పేర్కొన్నారు.భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్ల పూర్తయిన సందర్భంగా ఏపీ హైకోర్టు న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం సీకే కన్వెన్షన్‌లో ఏర్పాటు చేసిన పాల్గొని ' ఇండియా అండ్ ది లివింగ్ ఇండియన్ ఇన్స్‌స్టిట్యూషన్ ఎట్ 75 ఇయర్స్' అనే అంశంపై ప్రసంగించారు జస్టిస్ గవాయ్ మాట్లాడారు. ప్రస్తుతం ప్రపంచంలోనే 4వ అతిపెద్ద ఆర్థిక శక్తిగా భారత్ ఎదిగిందని వెల్లడించారు. వ్యవస్థలోని లోపాను సరిదిద్ది న్యాయవ్యవస్థ కీలక బాధ్యత వహిస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకుర్, హైకోర్టు న్యాయమూర్తులు, అడ్వొకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### కర్మ హిట్స్ బ్యాక్ ట్వీట్‌పై

## స్పందించిన కవిత..




**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** జూబ్లీహిల్స్ ఎన్నికల ఫలితాలు బీఆర్ఎస్, బీజేపీలకు గట్టి షాక్ ఇచ్చాయి. బీఆర్ఎస్ నేతలైతే గెలుపు తమదే అంటూ గట్టి నమ్మకంతో ఉన్నారు. కానీ, ఫలితం వచ్చిన తర్వాత ఆ పార్టీ నేతలంతా షాక్‌కు గురయ్యారు. సిట్టింగ్ స్థానం తమదే అనుకుని ఎంతో ధీమాతో ఉన్నవారికి ప్రజా తీర్పు మింగుడు పడడం లేదు. అయితే, ఫలితాల రోజు ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత చేసిన పోస్టు నెట్టింట వైరల్‌గా మారిన సంగతి తెలిసిందే. కర్మ హిట్స్ బ్యాక్ అంటూ ఆమె చేసిన ట్వీట్.. తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారితీసింది. ఆమె ఎవరిని ఉద్దేశించి ఆ పోస్టు పెట్టారనేది బహిరంగ రహస్యమే అయినా దానిపై తీవ్ర ఆసక్తి నెలకొంది. అయితే, తాజాగా కవిత ఆ పోస్టుపై -మిగతా2లో

### ఘోర రోడ్డు ప్రమాదం..

## లారీని ఢీకొట్టిన ఆర్టీసీ బస్సు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం నిడిగొండ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. వరంగల్-హైదరాబాద్ జాతీయ రహదారిపై ఆగిఉన్న ఇసుక లారీని ఆర్టీసీ రాజధాని బస్సు ఢీకొట్టింది. దీంతో ఇద్దరు అక్కడికక్కడే మృతిచెందగా, మరో ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదం ధాటికి బస్సు ఎడమవైపు పూర్తిగా ధ్వంసమైంది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. -మిగతా2లో




## బీసీ జేఏసీ ఆధ్వర్యంలో రన్ ఫర్ సోషల్ జస్టిస్ పేరుతో ర్యాలీ

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** బీసీ జేఏసీ ఆధ్వర్యంలో రన్ ఫర్ సోషల్ జస్టిస్ పేరుతో ఆదివారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ బషీర్‌బాగ్ నుంచి లోయర్ ట్యాంక్‌బండ్ వరకు జరిగింది. ఈ ర్యాలీలో బీసీ జేఏసీ వర్కింగ్ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీ వి. హనుమంతరావు, మాజీమంత్రి శ్రీనివాస్ గౌడ్, గుజ్జ కృష్ణ, తదితరులు పాల్గొని ప్రసంగించారు. తెలంగాణ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లు పెంచిన తర్వాతనే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్లని



పెంచకుండా తొందరపడి స్థానిక ఏన్నికలు నిర్వహిస్తే కాంగ్రెస్‌కు బీసీలు గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. -మిగతా2లో

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్
GENERAL NEWS

## చంద్రయాన్-4 ప్రయోగంపై ఇస్రో కీలక అప్డేట్

**-మొదటిపేజీ తరువాయి :** చంద్రయాన్ -4 చంద్రుడి నసుంచి నమూనాలనున భూమికి తీసుకురావడాన్ని లక్ష్యంగా ఇస్రో పెట్టుకుంది. ఇప్పటి వరకు అమెరికా, చైనాలు మాత్రమే ఇలాంటి విజయవంతమైన ప్రయోగాలు నిర్వహించాయి. అంతరిక్షంలో సొంతగా అంతరిక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఇస్రో భావిస్తోంది. దీనికి పని ప్రారంభించినట్లు నారాయణన్ చెప్పారు. ఐదు మాడ్యుళ్లతో ఈ కేంద్రాన్ని 2028లో కక్ష్యలో ప్రవేశపెట్టనున్నట్లు చెప్పారు. దీనిని 2035 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇప్పటికే నాసా ఐఎస్ఎస్, చైనీస్ అంతరిక్ష సంస్థకు తియాంగాంగ్ వంటి సొంత అంతరిక్ష కేంద్రాలు ఉన్నాయి.

## ఐబొమ్మ, బప్పం టీవీ వెబ్‌సైట్లు క్లోజ్

**-మొదటిపేజీ తరువాయి :** ఈ నేపథ్యంలో ఆ సవాల్‌ను స్వీకరించి ఇమ్మడి రవితోనే పోలీసులు ఆయా వెబ్‌సైట్లను క్లోజ్ చేయించడం గమనార్హం. ఇమ్మడి రవి వద్ద స్వాధీనం చేసుకున్న వందల హార్డ్ డిస్క్‌లను పోలీసులు విశ్లేషిస్తున్నారు. నిందితుడి బ్యాంక్ ఖాతాల వివరాలను పరిశీలిస్తున్నారు. ఇమ్మడి రవిని కస్టడీకి తీసుకుని మరిన్ని వివరాలు సేకరించాలని భావిస్తున్నారు. సోమవారం నాంపల్లి కోర్టులో కస్టడీ పిటిషన్‌ను పోలీసులు దాఖలు చేయనున్నారు.

## ఘోర రోడ్డు ప్రమాదం.. లారీని ఢీకొట్టిన ఆర్టీసీ బస్సు

**-మొదటిపేజీ తరువాయి :** జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం నిడిగొండ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. వరంగల్–హైదరాబాద్ జాతీయ రహదారిపై ఆగిఉన్న ఇసుక లారీని ఆర్టీసీ రాజధాని బస్సు ఢీకొట్టింది. దీంతో ఇద్దరు అక్కడికక్కడే మృతిచెందగా, మరో ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదం ధాటికి బస్సు ఎడమవైపు పూర్తిగా ధ్వంసమైంది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను దవాఖానకు తరలించారు. ఆర్టీసీ బస్సు హనుమకొండ నుంచి హైదరాబాద్ వస్తుండగా ఈ ప్రమాదం జరిగిందని తెలిపారు. ప్రమాదం వల్ల హైవేపై కొద్దిసేపు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. ఈ ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడి

-ఐదుగురి పై కేసు నమోదు

-రూ.23500 నగదు, 3సెల్ ఫోన్లు, బైక్ స్వాధీనం

-కారేపల్లి ఎస్ఐ గోపి



(తెలంగాణ పత్రిక నవంబర్ 16 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

పేకాట ఆడుతున్న విశ్వసనీయ సమాచారం మేరకు కారేపల్లి మండలంలోని సూర్యా తండా గ్రామ శివారులో పేకాట స్థావరంపై కారేపల్లి పోలీసులు ఆదివారం దాడులు నిర్వహించడం జరిగిందని కారేపల్లి ఎస్సై గోపి తెలిపారు. పేకాట ఆడుతున్న వారి నుంచి రూ.23500 నగదు, మూడు సెల్ ఫోన్లు, ఒక బైక్ ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. పేకాట ఆడుతున్న వారిలో ఇద్దరు పరార్ కాగా ముగ్గురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు పేర్కొన్నారు. పేకాట ఆడుతున్న వారి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ గోపి తెలిపారు.ఈ దాడుల్లో ఎస్ఐ తో పాటు పోలీస్ సిబ్బంది ఓంకార్, వెంకన్న, సైదులు పాల్గొన్నారు.

### లంకా వారి వివాహం కి హాజరు అయ్యి నూతన వధువరులను ఆశీర్వదించిన అశ్వరావుపేట నియోజకవర్గం బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు సోయం వీరభద్రం



తెలంగాణ పత్రిక దమ్మపేట నవంబర్ 16

ఈ రోజు 16/11/2025 అశ్వరావుపేట నియోజకవర్గం దమ్మపేట మండలం ధురధపాడు గ్రామం లో లంకా రమేష్ -సునీత దంపతుల కుమారుడు లంకా అజయ్- పూర్ణిమ ల వివాహం కి హాజరు అయ్యి నూతన వధువరులను ఆశీర్వధించి వివాహ శుభాకాంక్షలు తెలియజేసిన అశ్వరావుపేట నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ నాయకులు సోయం వీరభద్రం .ఈ కార్యక్రమం లో గంధం శ్రీనివాసరావు,లంకా వినోద్ కుమార్,నవునూరి భవీన్ కుమార్,లంకా సోధరులు పాల్గొన్నారు.

## రామోజీ ఎక్సలెన్స్ అవార్డుల ప్రదానోత్సవం.. పాల్గొన్న తెలుగు రాష్ట్రాల సీఎంలు

**-మొదటిపేజీ తరువాయి :** ఈనాడు గ్రూప్ సంస్థల వ్యవస్థాపక అధినేత రామోజీరావు జయంతిని పురస్కరించుకుని హైదరాబాద్‌లోని రామోజీ ఫిలింసిటీలో రామోజీ ఎక్సలెన్స్ అవార్డుల ప్రదానోత్సవం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి భారత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, రామ్మోహన్ నాయుడు, మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు, తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ఏపీ సీఎం చంద్రబాబు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, మాజీ సీజేఐ జస్టిస్ ఎన్వీ రమణ, సినీ ప్రముఖులు మురళీమోహన్, బ్రహ్మానందం తదితరులు హాజరయ్యారు. జర్నలిజం, గ్రామీణాభివృద్ధి, మానవ సేవ, సైన్స్ అండ్ టెక్నాలజీ, కళ-సంస్కృతి, యూత్ ఐకాన్, మహిళా సాధికారత వంటి ఏడు రంగాల్లో విశేష ప్రతిభ కనబర్చిన వారికి ఈ వేదికపై అవార్డులను ప్రదానం చేయనున్నారు. రామోజీరావు స్ఫూర్తిని కొనసాగిస్తూ వివిధ రంగాల్లో అద్భుతమైన కృషి చేసిన వారిని ఈ పురస్కారాలతో సత్కరించనున్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ సీఎం చంద్రబాబు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పక్కపక్కనే ఆసీనులై నవ్వుతూ మాట్లాడుకోవడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఇద్దరు నేతలు నవ్వులు చిందిస్తూ ముచ్చటించుకుంటున్న దృశ్యాలు అందరి దృష్టిని ఆకర్షించాయి.

## బండి సంజయ్, కిషన్ రెడ్డికి ఎంపీ చామల ప్రశ్నలు

**-మొదటిపేజీ తరువాయి :** బండి సంజయ్ కులాలు, మతాల మధ్య చిచ్చు పెడుతున్నారు. రాష్ట్రంలో ఎవరికి ఓటు వేయాలో ప్రజలకు తెలుసు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో నవీన్ యాదవ్ ఒక కులం, ఒక మతం ఓట్లతో గెలవలేదు. అన్ని వర్గాల వారు ఓట్లు వేశారు. రేవంత్ రెడ్డి ప్రజాపాలనలో బీసీ బిడ్డకు టికెట్ ఇచ్చారు. ప్రజలు ఆదరించారు. తెలంగాణ రాష్ట్రానికి నిధుల కోసం కిషన్ రెడ్డి, బండి సంజయ్ కృషి చేయాలి. సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ అభివృద్ధి కోసం పదే, పదే ఢిల్లీలో కేంద్ర మంత్రులను కలుస్తున్నారు. గత పాలకులు దౌర్జన్యంగా దోచుకున్న తెలంగాణను కాపాడాలి. మోదీ, అమిత్ షా పై కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఒత్తిడి తెచ్చి రాష్ట్రానికి నిధులు తేవాలి. హైదరాబాద్ మెట్రో విస్తరణ, ట్రిపుల్ ఆర్, మూసీ పునరుజ్జీవానికి కేంద్ర ప్రభుత్వం సహకరించాలి. బండి సంజయ్ కులాలు, మతాల ప్రస్తావన పక్కన పెట్టి అభివృద్ధి గురించి మాట్లాడాలి. రాబోయే పార్లమెంట్ సమావేశాల్లో తెలంగాణకు రావాల్సిన నిధుల గురించి కిషన్ రెడ్డి, బండి సంజయ్ చొరవ చూపాలి' అని చామల డిమాండ్ చేశారు.

## రైతుల సమస్యలు పట్టించుకోరా.. కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాలపై హరీశ్‌రావు ఫైర్

**-మొదటిపేజీ తరువాయి :** మాటల్లో మాత్రం 24 గంటల్లో డబ్బులు వేస్తామని చెప్పారని.. చేతల్లో మాత్రం రోజుల తరబడి ఎందుకు ఆలస్యం చేస్తున్నారని నిలదీశారు. గత యాసంగి పంట బోనస్ డబ్బులు రూ.1200 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయని, అవి వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 8డిగ్రీల చలి ఉండటంతో రైతులు ఇబ్బంది పడుతున్నారని.. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే కొనుగోళ్లను వేగవంతం చేయాలని కోరారు మాజీ మంత్రి హరీశ్‌రావు. రైతులకు త్వరితగతిన డబ్బులు వేయాలని సూచించారు. మొక్కజొన్న కొనుగోళ్లలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వేగం పెంచాలని కోరారు. మొక్కజొన్న రైతులను పట్టించుకోవడం లేదని, కొన్నవారికి కూడా డబ్బులు ఎందుకు చెల్లించడం లేదని ప్రశ్నల వర్షం కురిపించారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం గ్రేడ్‌ల పేరిట పత్తి రైతులను అరిగోస పెడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. అకాల వర్షాలతో పత్తి రైతులకు నష్టం వాటిల్లిందని చెప్పుకొచ్చారు. రైతులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇబ్బంది పెడుతున్నాయని మండిపడ్డారు. నేటికి కూడా పంట బీమా ఎందుకు చేయించలేదని మాజీ మంత్రి హరీశ్‌రావు ప్రశ్నల వర్షం కురిపించారు.

## కర్మ హిట్స్ బ్యాక్ ట్వీట్‌పై స్పందించిన కవిత..

**-మొదటిపేజీ తరువాయి :** కర్మ హిట్స్ బ్యాక్ అంటూ ఎవరిని ఉద్దేశించి ట్వీట్ చేశారంటూ మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా.. జై తెలంగాణ అంటూ కవిత సమాధానమిచ్చారు. జాగృతి జనం బాట కార్యక్రమంలో ప్రజలు చెప్పిన వాటి ఆధారంగానే తాను ఆరోపణలు చేసినట్లు చెప్పుకొచ్చారు. తాను ఏసీ రూమ్‌లో కూర్చొని మాట్లాడడం లేదని.. తన ఆరోపణలకు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ నవీన్ కుమార్ వివరణ ఇచ్చినందుకు సంతోషమని అన్నారు. మాజీ మంత్రులు హరీశ్ రావు, గంగుల కమలాకర్ సైతం వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. మిగతా వాళ్లూ ఈ ఒరవడిని కొనసాగించాలని ఆకాంక్షించారు. నక్కలగండి ప్రాజెక్టు వ్యవహారంపై జాగృతి చేసిన డిమాండ్‌కు ప్రభుత్వం తలొగ్గిందని చెప్పుకొచ్చారు. తనపై బీఆర్ఎస్ వాళ్లు చేసే కామెంట్లకు జాగృతి కార్యకర్తలు కౌంటర్ చేస్తారని హెచ్చరించారు.బాధ్యత గల ప్రజాప్రతినిధులను ప్రశ్నిస్తే వివరణ ఇవ్వాలే తప్ప ఎదురుదాడికి దిగడం ఏంటని ప్రశ్నించారు. బీఆర్ఎస్‌లో అంతర్గతంగా జరుగుతున్న పరిణామాలను సీఎం రేవంత్ రెడ్డి అనుకూలంగా వాడుకుంటున్నారని ధ్వజమెత్తారు. అసలు రేవంత్ రెడ్డికి మాట్లాడే అవకాశం ఇచ్చిందే బీఆర్ఎస్ వాళ్లని ఆగ్రహించారు. ఏ పార్టీ కూడా ఆడవాళ్లకు న్యాయం చేయడం లేదని.. కాంగ్రెస్ పార్టీలో పదవుల కోసం మహిళలే ధర్నాలు చేశారని కవిత ఎద్దేవా చేశారు. రాహుల్ గాంధీని పక్కనపెట్టి ప్రియాంక గాంధీకి న్యాయం చేయమని ముఖ్యమంత్రి రేవంత్ మాట్లాడగలరా? అని నిలదీశారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో తన పాత్ర ఏమీ లేదని.. తాను ప్రేక్షకపాత్ర మాత్రమే వహించినట్లు చెప్పుకొచ్చారు కవిత.

## బీసీ జేఏసీ ఆధ్వర్యంలో రన్ ఫర్ సోషల్ జస్టిస్ పేరుతో ర్యాలీ

**-మొదటిపేజీ తరువాయి :** తక్షణమే అఖిలపక్షంతో సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీకి వెళ్లి ప్రధానమంత్రి నరేంద్రమోదీతో చర్చించాలని సూచించారు. బీసీలను కాంగ్రెస్ ప్రభుత్వం నమ్మించి మోసం చేస్తే రాష్ట్రం అగ్నిగుండమే అవుతోందని వార్నింగ్ ఇచ్చారు. డిసెంబర్ ఒకటో తేదీ నుంచి జరిగే పార్లమెంట్ సమావేశాల్లో బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ ప్రభుత్వం తన రాజకీయ కార్యాచరణ ప్రకటించాలని కోరారు. కాంగ్రెస్ పరంగా స్థానిక ఎన్నికలు నిర్వహిస్తే తాము ఒప్పుకోమని.. చట్టబద్ధమైన రిజర్వేషన్లు బీసీలకు ఇవాల్సిందేనని స్పష్టం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో బీసీ వాదంతో కాంగ్రెస్ గెలిచిందనే విషయాన్ని సీఎం రేవంత్‌రెడ్డి మర్చిపోవద్దని పేర్కొన్నారు. రేపు(సోమవారం) 17వ తేదీన జరిగే తెలంగాణ రాష్ట్ర కేబినెట్ సమావేశంలో ఢిల్లీకి వెళ్లే అఖిలపక్షం తేదీని ప్రకటించాలని కోరారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో బీజేపీ ప్రభుత్వం వ్యతిరేకంగా ఉన్నందుకే జూబ్లీహిల్స్ ఎన్నికలలో డిపాజిట్ గల్లంతైందని విమర్శించారు. ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే బీసీ రిజర్వేషన్ల బిల్లుకు కేంద్రప్రభుత్వం ఆమోదం తెలపాలని.. లేకపోతే డిసెంబరు మొదటి వారంలో పార్లమెంట్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు. బీసీ బిల్లుని కేంద్రం ఆమోదించకపోతే వచ్చే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీజేపీకి జూబ్లీహిల్స్ ఎన్నికలలో పట్టిన గతే పడుతుందని బీసీ జేఏసీ నేతలు హెచ్చరించారు.

## ప్రజాస్వామ్యం లో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకం

తెలంగాణ జర్నలిస్ట్ మీడియా యూనియన్ వ్యవస్థాపక,రాష్ట్ర అధ్యక్షులు, ఐ,ప్రభాకర్.

కొత్తగూడెం ఆర్ సి నవంబర్ 16 (తెలంగాణ పత్రిక ) ఉమ్మడి ఖమ్మం జిల్లా,



ప్రజాస్వామ్యం లో ఫోర్త్ ఎస్టేట్ గా ప్రసిద్ధి చెందిన పాత్రికేయరంగం ఎంతో ప్రాధాన్యత సంతరించుకుందని ఇందులో జర్నలిస్టుల పాత్ర కీలకమని సీనియర్ జర్నలిస్ట్ చార్మినార్ న్యూస్ ఎడిటర్ ఐ ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. నవంబర్ 16 జాతీయ జర్నలిజం దినోత్సవం సందర్భంగా సమాజం లో దీని విశిష్టత ను ఈ పత్రికా ప్రతినిధి కి ఆయన తెలియజేసారు. ఆధునిక ప్రపంచంలో జర్నలిస్టులు శక్తివతమైన భూమిక పోషిస్తారనీ. వ్యవస్థలు సక్రమంగా కొనసాగటానికి పారదర్శకత, జవాబుదారితనం అవసరంనీ. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధి గా వుంటూ సమస్యల సాధన లో తమ వంతు కృషి చేస్తూ నిరంతరం పాత్రికేయరంగంలో అలుపెరుగని పోరాటం చేస్తున్నదనీ. జర్నలిస్టులను మిర్రర్ ఆఫ్ సోసైటీ గా అభివర్ణిస్తారనీ. కేవలం వార్తలు అందించటమే కాకుండా సమస్యల పరిష్కారం కై వివిధ సూచనలు చేయడం. సామాజిక , ఆర్థిక , రాజకీయ, విద్యావిషయక, సాంకేతిక , ఆరోగ్యసంబంధిత, ఇతర అనేక అంశాలను జనసామాన్యానికి అర్ధమయ్యే భాష లో చైతన్యపరచడం. ప్రభుత్వం పనితీరు ను వాచ్ డాగ్ గా నిరంతరం జాగరూకత తో పరిశీలిస్తూ అర్హులైన వారికి పథకాలు అందటం లో అత్యంత ప్రముఖ పాత్ర పోషిస్తారు కనుక ఈ రంగాన్ని ఫోర్త్ ఎస్టేట్ గా వ్యవహరిస్తారనీ. బాధ్యతాయుత పాత్రికేయ రంగం, ఇందులో జర్నలిస్టుల క్రియాశీలత ను ప్రజలకు తెలియజేయటానికి ఈ దినోత్సవం ఉపయోగ పడుతుందని, రానున్న సమాజం లో " జర్నలిజం " ఉజ్వల భవిష్యత్ కలిగివుంటుందని వారు ఆకాంక్షించారు.

# ప్రజల కలలను సాకారం చేసిన ప్రజా ప్రభుత్వం, ఇందిరమ్మ ఇళ్లతో ప్రతి కుటుంబంలో సంతోషం

-అంగరంగ వైభవంగా ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశం
-ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారు
-ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందజేసిన విప్

కథలాపూర్ తెలంగాణ పత్రిక నవంబర్ 16

జగిత్యాల జిల్లా వేములవాడ నియోజకవర్గం కథలాపూర్ మండలం పోతారం గ్రామానికి చెందిన పెంటల బుజ్జమ్మ నూతన ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి చేసుకొని నేడు గృహ ప్రవేశం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారు ముఖ్య అతిథిగా హాజరై నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో



పాల్గొన్నారు.. పెంటల బుజ్జమ్మ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారి సహకారంతో నేడు స్వంత ఇంటి కల సాకారం



అయ్యిందని తెలిపారు..ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వేల్పుల సాంబయ్య జ్ఞాపకార్థం గ్రామంలో బెంచిల ఏర్పాటు



మాజీ వార్డు సభ్యురాలు వేల్పుల మమత సురేష్

పరకాల నవంబర్ 16 తెలంగాణపత్రిక

గీసుకొండ మండలములోని మచ్చాపూర్ గ్రామములో మాజీ వార్డు సభ్యురాలు వేల్పుల మమత సురేష్



దంపతులు గ్రామములో 25 వేల రూపాయలు వెచ్చించి బెంచిలను ఆదివారం ఏర్పాటు చేశారు. ఈ సంధర్భంగా దాత సురేష్ మాట్లాడుతూ తన తండ్రి వేల్పుల సాంబయ్య స్మారకార్థం బెంచీలు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఖాళీ సమయాల్లో వృద్దులు, గ్రామస్థుల కష్ట సుఖాలను పంచుకునే వేదికగా ఈ బెంచీలు ఏర్పాటు తోడ్పడుతుందని ఆకాంక్షించారు. ఎస్సి కాలనిలో బెంచీలు ఏర్పాటు చేసిన కార్యక్రమములో ప్రభుత్వ ఉపాద్యాయులు కర్ణక టి రాంమూర్తి,గ్రామస్థులు నమిండ్ల పరం జ్యోతి,రవి,చక్రపాణి,సంపత్,నర్సయ్య, క్రిష్ణ,రాజయ్య,సురేందర్,కుమార స్వామి,సురేష్,పైడి,కుమార్,అజయ్,సునీల్, బంటి,నరసింహ స్వామి, నరసింగ, రాజు తదితరులు పాల్గొన్నారు.

# కవ్వాల్ అభయారణ్యం ఒడిలో ఇసుక మాఫియా రాజ్యమేలుతోంది: అధికారుల కళ్లు గప్పి కాదు, 'తెరిచే' అక్రమ దందా!

తెలంగాణ పత్రిక ప్రతినిధి జితేందర్ నవంబర్ 16:

మంచిర్యాల జిల్లాలోని జన్నారం మండలం కవ్వాల్ టైగర్ జోన్ పరిధిలో అక్రమ ఇసుక రవాణా నిరంతరాయంగా, ఎలాంటి భయం లేకుండా సాగుతోంది. ఒకరో ఇద్దరో కాదు, రోజుకు 20 నుంచి 30 ట్రాక్టర్లు ఇసుకను నదీ పరీవాహక ప్రాంతాల నుంచి దర్జాగా తరలిస్తున్నా, స్థానిక అధికార యంత్రాంగం ఉద్దేశపూర్వక మౌనం పలు అనుమానాలకు తావిస్తోంది. కళ్ల ముందు ఇంత దారుణం జరుగుతున్నా.. చర్యలు తీసుకోకపోవడం వెనుక అధికారుల చేతివాటం ఉందా? అనే ప్రశ్నలు ఇప్పుడు తీవ్రచ్చనీయాంశమయ్యాయి.?నిబంధనలు గాలికే... అక్రమార్కులకు రాజమార్గం సాధారణంగా, కవ్వాల్ టైగర్ రిజర్వ్ పరిధిలో అటవీ సంపద, పర్యావరణ సంరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి. కానీ, ఇక్కడ అక్రమ ఇసుక తవ్వకాలు, రవాణా నిస్సిగ్గుగా కొనసాగుతున్నాయి. ఈ దందాపై అటవీ శాఖ, రెవెన్యూ, పోలీస్, ఎంపీడీవో అధికారులు నిఘా ఉంచాల్సిన బాధ్యత ఉన్నా, వారంతా చోద్యం చూస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అక్రమ రవాణా చేస్తున్న ట్రాక్టర్ డ్రైవర్లను ప్రశ్నించగా, వారు "మాకు ఎమ్మార్వో, ఫారెస్ట్ అధికారులు, ఎస్.ఐ. అనుమతి ఉంది" అంటూ చెప్పే సమాధానాలు, ఈ మాఫియాకు అధికారిక అండదండలు ఉన్నాయనే వాదనకు బలం చేకూరుస్తున్నాయి. కేవలం 'ఇందిరమ్మ ఇళ్లు' అనే సాకు వెనుక, లక్షలాది రూపాయల వాణిజ్య దందా నడుస్తోందని స్థానికులు తేల్చి చెబుతున్నారు.

**నంబర్ లేని ట్రాక్టర్లు: ప్రజల ప్రాణాలకు ముప్పు**

ఈ అక్రమ రవాణాలో పాల్గొంటున్న అనేక ట్రాక్టర్లకు




రిజిస్ట్రేషన్ నంబర్లు (నంబర్ ప్లేట్లు) లేకపోవడం మరింత తీవ్రమైన విషయం. చట్ట ప్రకారం రోడ్లపై తిరగడానికి అనర్హమైన ఈ వాహనాలను అధికారులు ఎందుకు అనుమతిస్తున్నారు? కేవలం లాభాపేక్షతో ఇసుక నింపుకున్న ట్రాక్టర్లు, పట్టుబడతామనే భయంతో మితిమీరిన వేగంతో దూసుకుపోతున్నాయి. ఒకవేళ ఈ నంబర్ లేని ట్రాక్టర్లు ప్రమాదం సృష్టించి, ఎవరినైనా ఢీకొని పారిపోతే, ఆ వాహనాన్ని, యజమానిని గుర్తించేదెలా? రోడ్డు భద్రతకు, ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగిస్తున్న ఈ వ్యవహారంపై అధికారులు ఉదాసీనంగా ఉండటం దారుణం. "మాఫియా నుంచి లంచాలు తీసుకుని, ఈ అక్రమార్కులకు అధికారులు లైసెన్స్ ఇచ్చారా?" అని జన్నారం ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

**ఆధారాలు ఉన్నా.. చర్యలు శూన్యం**

ఈ అక్రమ రవాణాకు సంబంధించిన ఫోటోలు, వీడియోలు, లాటిట్యూడ్ వివరాలు, వాహనాల వివరాలు (కొన్నింటికి నంబర్లు లేకున్నా) ప్రతి ఒక్క అధికారికి పంపినట్లు సమాచారం. ఇంత పక్కా ఆధారాలు సమర్పించినా, కనీసం ఒక్క ట్రాక్టర్‌ను




కూడా సీజ్ చేయకపోవడం, ఒక్క అధికారిపైనా విచారణ మొదలు పెట్టకపోవడం వెనుక 'అదృశ్య శక్తి' ఏదో పనిచేస్తుందనే అనుమానాలు బలపడుతున్నాయి.

**తక్షణమే ప్రత్యేక కార్యాచరణ అవసరం**

జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే జోక్యం చేసుకుని, కేవలం జన్నారం మండలంలోని ట్రాక్టర్లను పిలిపించి, నంబర్ లేని వాహనాలను రోడ్లపై తిరగకుండా కౌన్సిలింగ్ ఇవ్వాల్సిన అవసరం ఉంది. కేవలం మౌఖిక ఆదేశాలు కాకుండా, నంబర్ ప్లేట్లు లేని, అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ప్రతి వాహనంపై కఠిన చర్యలు తీసుకోవాలి. అభయారణ్య సంపదను, ప్రజల ప్రాణాలను పణంగా పెడుతున్న ఈ దందాకు అడ్డుకట్ట వేయడంలో స్థానిక అధికారులు విఫలమైతే, వారిపైనే చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు, పర్యావరణ పరిరక్షకులు డిమాండ్ చేస్తున్నారు.

# ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే నాయిని

తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ నంబర్ 16

వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని హన్మకొండ ప్రాంతంలోగల ప్రభుత్వ పాటశాలను ఈ రోజు నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి సందర్శించారు, ఈ సందర్బంగ విద్యార్థులకు ప్రభుత్వం ద్వారా అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు, నాణ్యత సదుపాయల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు, విద్యార్థులకు అందిస్తున్న అహారంలో తప్పనిసరిగ నాణ్యత లోపంలేకుండా చూడాలని పాఠాశాల సిబ్బందికి తెలియజేశారు, ఈ సందర్బంగా పాఠాశాలలో ఎర్పాటుచేసిన విజ్ఞణా శాస్త్ర



ప్రదర్శనను ఆసక్తిగా తిలకించారు, విద్యార్థుల నైపుణ్యాన్ని అభినందించి ఇలాంటి ప్రతిభ ఉన్నా విద్యార్థులను ప్రోత్సాహించాలని వీరికి ప్రభుత్వం ద్వారా ఎలాంటి సహయాసహకారాలు అందించాడానికైన నేను సిద్దంగా ఉంటానని



తెలిపారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు నాయిని రాజేందర్ తో పాటు ఫ్లోర్ లీడర్ తోట వెంకటెశ్వర్లు, మాజీ కార్పోరేటర్ అబుబకర్, పాఠశాల సిబ్బంది తదితరులు ఉన్నారు.

# గ్రామాల్లో బెల్ట్ షాపుల జోరు మద్యం మత్తులో యువత



గుండాల,తెలంగాణ పత్రిక ప్రతినిధి:(యాదాద్రి)

పల్లెలు భారతదేశానికి పట్టుకొమ్మలాంటివని పెద్దలు అంటుండేవారు కానీ నేడు మద్యం మత్తులో యువత తాగి ఊగుతుంటే గ్రామాలలో ఉన్న బెల్టు షాపులను నివారించడానికి ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం శోచనీయం.ఆర్థికంగా కుటుంబాలు నష్టపోయి చావు బతుకులతో కాలం గడుపుతున్న కుటుంబాలు ఎన్నో సంపాదించిన దాంట్లో సగభాగం మద్యంకే ఖర్చు చేస్తున్న కుటుంబాలు అనేకం ఏ గ్రామంలో చూసిన ఊరికి 10 బెల్ట్ షాపులకు తగ్గకుండా సూర్యోదయం కాకముందే మొదలు కొంటే సూర్యాస్తమయినా గాని వదలని మందుబాబులు ఇంత జరుగుతున్న సంబంధిత అధికారులు ఏనాడు ఏ గ్రామాన్ని సందర్శించిన దాఖలు లేవని ప్రజలు వాపోతున్నారు,ఇప్పటికైనా బెల్ట్ షాపులను తొలగించి గ్రామాలలో ఉన్న యువతకు విముక్తి కల్పించాలని ఆయా బాధిత కుటుంబాల సభ్యులు కోరుకుంటున్నారు.

# వరి కొయ్యలకు నిప్పుపెడితే రైతులకు నష్టం

-భూసారం కోల్పోయి పంట దిగుబడి తగ్గుతుంది
-పొలాన్ని కలియ దున్నితేనే పంటలకు మేలు



గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 16

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల వ్యవసాయ అధికారి సలావుద్దీన్ పత్రిక ప్రకటన ద్వారా తెలియజేస్తూ మండల వ్యాప్తంగా రైతులు పంట వ్యర్థాలు దహనం చేయడం వల్ల భూసారానికి, రైతులకు నష్టం కలుగుతుందని అన్నారు వరి కొయ్యలను కాలిస్తే పర్యావరణ కాలుష్యం ఏర్పడడంతో పాటు పంటలకు మేలు చేసే సూక్ష్మజీవులు నశిస్తున్నాయిని సారవంతమైన భూమి దెబ్బతింటుందనిన్నారు.రైతులు చిన్నపాటి జాగ్రత్తలు తీసుకుంటే వరి కొయ్యల మిగులు అవశేషాలతో సిరులు సంపాదించవచ్చని వరి కొయ్యాలు కాల్చడం ద్వారా విపరీతమైన వేడితో భూమిసారాన్ని కోల్పోయి ముఖ్యంగా నత్రజని,ఫాస్ఫరస్ లాంటి పోషక పదార్థాల శాతం తగ్గుతుందిని తెలిపారు.పంటలకు ఉపయోగపడే సూక్ష్మజీవులు,రైతుమిత్ర పురుగులు నశించడముతో పాటు పంట దిగుబడి సరిగా రాదని భూమికి పీచు పదార్థంగా ఉపయోగపడే అవశేషాలు కాలిపోతాయిని పంటలకు అవసరమైన ఖనిజ లవణాలు దెబ్బతింటాయిని అన్నారు.పొలాల్లో తిరిగే పాములు,ఉడుములు,నెమళ్లు,తొండలు ఇలా అనేక జీవరాసులు చనిపోయే ప్రమాదం ఉంది.దీంతో కొయ్యలను నేలలో కలియదున్నడం వల్ల సేంద్రియ కర్బనశాతం పెరిగి దిగుబడులు 5నుంచి 10శాతం వరకు అధికంగా వచ్చే అవకాశముంది కావున దుక్కి దున్నే సమయంలో సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ చల్లితే అవశేషాలు రెండు వారాల్లో ముర్గి పోషకాలుగా అందుబాటులోకి వస్తాయిని దీన్ని ఫలితంగా డీఏపీ వాడకం సగం వరకు తగ్గుతుంది కాబట్టి సూపర్ ఫాస్ఫేట్ చల్లితే భూమిని చౌడు బారడం నుంచి తప్పించడమే కాక భూమిలో సేంద్రియ పదార్థాల స్థాయిని పెంచుతుంది.ఇలా చేయడం వల్ల నీటి నిలువ చేసుకునే సామర్థ్యం పెరిగి కలియ దున్నితే ఎకరాకు దాదాపుగా టన్ను వరకు ఎరువు తయారవుతుందిని వ్యవసాయ అధికారి తెలిపారు.

# ప్రజాశక్తి రిపోర్టర్ చింత వెంకన్నకు పరామర్శ

డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యా నాయక్ .

డోర్నకల్ నవంబర్ 16 (తెలంగాణ పత్రిక)



మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం ప్రజాశక్తి రిపోర్టర్ చింత వెంకన్న,కు గాలి బ్లాడర్ స్టోన్స్ సర్జరీ చికిత్స జరిగింది అని తెలుసుకొని అనంతరం మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని మూడో వార్డు సీతారాంపురం కాలనీలో ఇంటిదగ్గర విశ్రాంతి తీసుకుంటున్న మరిపెడ మండల ప్రజాశక్తి రిపోర్టర్ చింత వెంకన్న, ను పరామర్శించిన, డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్, ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకుని ఆరోగ్యం త్వరగా కోలుకోవాలని, వైద్యుల సూచనల ప్రకారం సమయానుసారంగా మందులు వాడుతూ విశ్రాంతి తీసుకోవాలని డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ తగు సూచనలు తెలిపారు, వారి వెంట, మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండి ఆయూబ్ పాషా, మరిపెడ మున్సిపల్ మూడో వార్డు మాజీ కౌన్సిలర్ రేఖ లలిత వెంకటేశ్వర్లు, వీరబోయిన మురళి, జర్పుల, కాలు నాయక్, పానుగోతు వెంకన్న, బాలాజీ , కెలోత్ వస్రాం, శ్రీను, అరవింద్, చింత వెంకన్న కుటుంబ సభ్యులు తదితరులున్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నూతన గృహ ప్రవేశానికి హాజరైన వొడితల ప్రణవ్

- సొంతింటి కళ కోసం ఎదురుచూస్తున్న వారికి కాంగ్రెస్ ప్రభుత్వం అండ.
- కాంగ్రెస్ ప్రభుత్వం అంటే పేదోల్ల ప్రభుత్వం.
- అర్హులైన అందరికి విడతల వారిగా ఇందిరమ్మ ఇళ్లు అందజేస్తాం..

హుజురాబాద్ నవంబర్ 16 (తెలంగాణ పత్రిక)



ప్రతి పేదవారి కుటుంబంలో సొంతింటి కళ అనేది జీవిత లక్ష్యమని అలాంటి కళను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రివర్గం,కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ ఇళ్ల ద్వారా నెరవేరుస్తున్నామని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.ఆదివారం రోజున హుజూరాబాద్ పట్టణ పరిధిలోని ఒకటవ వార్డు కొత్తపల్లిలో గౌరవేని లక్ష్మీ నూతన గృహప్రవేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.గృహ ప్రవేశ సమయంలో లబ్ధిదారు ఒకింత భావోద్వేగానికి లోనయ్యారు.ఇంటి నిర్మాణం కోసం ఇన్నేళ్లుగా ఎదురు చూశామని ఇప్పుడు ఇళ్లు కట్టుకొని గృహ ప్రవేశానికి వెళ్లడం ఆనందంగా ఉందని తెలిపారు.రాబోయే రోజుల్లో హుజూరాబాద్ నియోజకవర్గంలో అర్హులైన పేదవారికి విడతల వారిగా ఇళ్లు అందిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పెద్ద పోచమ్మ విగ్రహ ప్రతిష్టాపన. బోధన్ పట్టణంలో 21.22.23 తేదీలలో నిర్వహించబడను.

తెలంగాణ పత్రిక బోధన్ నవంబర్. 16.



నిజాంబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని పెద్ద పోచమ్మ విగ్రహ ప్రతిష్టాపన 16 అవార్డు పట్టణాభివృద్ధి కమిటీ సభ్యులు పోచమ్మ ఆలయం దగ్గర పరిశుద్ధ పనులను శుభ్రం చేయిస్తున్న మున్సిపల్ కమిషనర్ కృష్ణ జాదవ్ అమ్మవారి ఆలయం దగ్గర వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా. చర్యలు చేపడుతున్నట్లు కమిషనర్ తెలిపారు. అమ్మవారి కార్యక్రమంలో పట్టణ అభివృద్ధి కమిటీ సభ్యుడు శ్రీనివాస్. మున్సిపల్ కమిషనర్ కమిషనర్ యాదవ్ పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో మెరిసిన 'పొంగులేటి బ్రదర్స్'



(తెలంగాణ పత్రిక నవంబర్ 16 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

ఖమ్మం : ఖమ్మం నగరంలో శనివారం జరిగిన పలువురు ప్రముఖుల కుటుంబ వివాహ మహోత్సవాల్లో పొంగులేటి బ్రదర్స్ మరింత ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆయన సోదరుడు పొంగులేటి ప్రసాద్ రెడ్డి తమ సతీమణులతో కలిసి రెండు వివాహ వేడుకలకు హాజరై శు భాకాంక్షలు తెలిపారు. ఎంఎంఆర్ గార్డెన్స్‌లో మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి చిన్న కుమార్తె వివాహ వేడుకకు హాజరైన ఇద్దరు సోదరులు నూతన వధూవరులను ఆశీర్వదించారు. "నిండు నూరేళ్లు ఆనందంగా, చల్లగా జీవించాలి" అంటూ దీవెనలు అందించారు. అదేవిధంగా లక్ష్మిగార్డెన్స్ లో జొన్నలగడ్డ రవి కుమారుని వివాహ వేడుకలో పాల్గొన్నారు. కుటుంబ సభ్యులను పలకరించి శు భాకాంక్షలు తెలిపారు. అంతకుముందు ఎస్ఆర్ %డ% బీజిఎన్ఆర్ కళాశాల మైదానంలో నిర్వహించిన కోటి దీపోత్సవంలో మంత్రి పొంగులేటి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. దీపోత్సవానికి వచ్చిన ఆయనకు నిర్వాహకులు ఘన స్వాగతం పలికి సత్కారం చేశారు.

## క్రీడా పాఠశాలను ప్రారంభించిన మంత్రి వాకిటి శ్రీహరి

తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ నవంబర్ 16



హనుమకొండ జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో తెలంగాణ క్రీడ పాఠశాలను ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, కలెక్టర్ స్నేహ శబరీష్తో కలిసి మంత్రి వాకిటి శ్రీహరి ప్రారంభించారు. ఈ సందర్భంగా హైదరాబాద్కు ధీటుగా వరంగల్ నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యం అని మంత్రి పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# రన్ పర్ బిసి సోషల్ జస్టీస్ విజయవంతం

మందమర్రి టౌన్ నవంబర్ 16 (తెలంగాణ పత్రిక )

మందమర్రి పట్టణం సింగరేణి హై స్కూల్ అంబేద్కర్ చౌరస్తా లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఆదివారం రన్ పర్( పరుగు) ప్రారంభించడం జరిగింది. అంబేద్కర్ విగ్రహం నుండి మార్కెట్ కూడలి వరకు కొనసాగిన ఈ రన్ (పరుగు) జాతీయ బీసీ సంక్షేమ సంఘం మందమర్రి పట్టణ కమిటీ పట్టణ అధ్యక్షుడు సకినాలు శంకర్ ఆధ్వర్యంలో బీసీ బాంధవులు ఈ రన్ లో పాల్గొని విజయవంతం చేయడం చేశారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు సకినాల శంకర్ ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ.. బీసీలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో42% రిజర్వేషన్లు అమలు చేయాలని, జనాభా దామాషా ప్రకారం రావలసిన హక్కులకై న్యాయపోరాటం రాజకీయ పోరాటం చేయకుంటే రేపటి తరాలకు మనం అన్యాయం చేసిన వాళ్లకు అవుతామని, బీసీ ఉద్యమాన్ని అణగదొక్కలనీ మన స్వరాన్ని అణిచివేయడానికి పన్నుతున్న బీసీ వ్యతిరేకులు కుట్రలు, కుతంత్రాలు పన్నుతుంటే మౌనంగా ఉండకుండా ఎదిరించవలసిన బాధ్యత మనపై ఉందని అన్నారు. బీసీ బిల్ పై పార్లమెంట్లో






చర్చ పెట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇందుకోసం రాజ్యాంగాన్ని సవరణ చేసి 9వ, షెడ్యూల్లో చేర్చాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై వత్తిడి పెంచడానికి, తెలంగాణ రాష్ట్ర బీసీ జేఏసీ ఇచ్చిన పిలుపు మేరకు అష్టాంగ ఆందోళనలు కార్యక్రమాలలో భాగంగా (ఆదివారం) రోజున దరాష్ట్ర వ్యాప్తంగా
రన్ ఫర్ బిసి జస్టిస్ ఉద్యమ బీసీ జేఏసీ పిలుపుమేరకు కార్యక్రమం చేపట్టామని, ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీసీ సోదరులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి నేరేళ్ల వెంకటేష్, మందమర్రి పట్టణ ప్రధాన కార్యదర్శి బత్తుల సతీష్ బాబు, ఉపాధ్యక్షులు దేవరపల్లి ప్రభాకర్, ఏదుల పురం రాజు, ఎగ్జిక్యూటివ్ వర్కింగ్ ప్రెసిడెంట్ గట్ల సారంగపాణి, మడ్డి వేణుగోపాల్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ లు జమాల్పూర్ నర్సోజి, మునిశెట్టి సత్యనారాయణ, పోలు సంపత్, మేడ గోని శంకర్, పోలు కుమార్, రాజలింగు, చింతల రమేష్, సిహెచ్. మహేందర్, మేడి రాజు, సముద్రాల శ్రీనివాస్, ఒడ్నాల ప్రభాకర్, ప్రసాద్, మందమర్రి పట్టణ రజక సంఘం అధ్యక్షుడు రామ్ చందర్, గంగపుత్ర సంఘం అధ్యక్షుడు మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# అమాత్యుల సహకారంతో జిల్లా అభివృద్ధి ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణంతో సేద తీరనున్న భక్తులు. మంత్రి సీతక్క.

ఏటూరునాగారం(ములుగు) నవంబర్16 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:

జిల్లా సమీపంలోని గట్టమ్మ గుట్ట వద్ద నిర్మించనున్న ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణంతో భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సేదతీరే అవకాశం ఉందని, తల్లికి తలవంచందే భక్తులు ముందు కదలరని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రం లోని ఘట్టమ్మ తల్లి దేవాలయం వద్ద 45 లక్షల రూపాయలతో నిర్మించి తలపెట్టిన బ్రిడ్జి నిర్మాణ పనులను కలెక్టర్ దివాకర్ టి.ఎస్., గ్రంధాలయ చైర్మన్ బానోత్ రవిచంద్రర్ లతో కలిసి మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు బట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి





సహకారంతో జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నామని, దీనిలో భాగంగా అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని వివరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాలకు వెళ్లే భక్తులు, పర్యాటకులు ముందుగా గట్టమ్మ తల్లిని దర్శించుకున్న అనంతరమే ముందు సాగుతారని, జాతీయ రహదారి ఆనుకొని ఉన్న గట్టమ్మ తల్లి ఆలయం వద్ద అన్ని సౌకర్యాలు కల్పించడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గట్టమ్మ తల్లిని దర్శించుకున్న అనంతరం భక్తులు సేద తీర్చడానికి అనేక స్థలాలు ఉన్నాయని, నూతనంగా నిర్మిస్తున్న బ్రిడ్జికి నిధులు సరిపోను పక్షంలో అదనపు నిధులు కేటాయించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# చుంచుపల్లి మండలంలో అక్రమ వెంచర్ల పెరుగుదల

-గీన్ ల్యాండ్ కేటాయింపు లేకుండా కోట్లను దోచుకుంటున్న భూ మాఫియా

భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ 16 నవంబర్ భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్( తెలంగాణ పత్రిక)

చుంచుపల్లి, న్యూస్ బ్యూరో

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండల పరిధిలో ఇటీవల భారీగా వెలుగులోకి వస్తున్న అక్రమ నివాస స్థలాల వెంచర్లు స్థానిక ప్రజల్లో ఆందోళన కలిగిస్తున్నాయి. వ్యవసాయ భూములను చట్టపరమైన మార్పిడి (కన్వర్షన్) లేకుండానే నివాస ప్లాట్లుగా మార్చి, ప్రతి వెంచర్‌లో తప్పనిసరిగా కేటాయించాల్సిన గ్రీన్ ల్యాండ్ / ఓపెన్ స్పేస్‌ను చూపకుండానే కోట్ల రూపాయలు దోచుకుంటున్నారనే ఆక్షేపణలు వినిపిస్తున్నాయి. స్థానికులు ఆరోపిస్తూ అని తెలిపారు.

-చట్టపరమైన నిబంధనల ఉల్లంఘన

తెలంగాణ రాష్ట్రంలో నివాస లేఆవుట్లు అభివృద్ధి చేయాలంటే క్రింది నిబంధనలు తప్పనిసరి:

-అవసరమైన నిబంధన చట్టం/అమలు అధికారం

వ్యవసాయ భూమిని నివాస ప్రయోజనానికి మార్చే కన్వర్షన్ ( నాలా యాక్ట్ ) రెవిన్యూ డిపార్ట్మెంట్. /



తహసీల్దార్ లేఆవుట్ ఆమోదం డీటీసీపీ/డైరెక్టర్ అఫ్ టౌన్ ప్లానింగ్ లేదా స్థానిక మున్సిపాలిటీ/ప?చాయతీ అర్బన్/లోకల్ బాడీ కనీసం 10–15% గ్రీన్ ల్యాండ్ / ఓపెన్ స్పేస్ కేటాయింపుఔట్ రూల్స్ రోడ్లు, డ్రైనేజ్, విద్యుత్, నీటి సరఫరా వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధి తెలంగాణన్సిపాలిటీస్ యాక్ట్ 2019 రేరా నమోదు (విస్తీర్ణం నిర్ణీత ప్రమాణాలకు పైగా ఉంటే) ీఎస్ రేరా అథారిటీ ఈ నిబంధనలు పాటించకుండా వెంచర్‌లువిక్రయించడం అక్రమంగా పరిగణించబడుతుంది. ప్రజల ఆర్థిక నష్టం ు జాగ్రత్త సూచనలు అక్రమ ప్లాట్ల కొనుగోలు వల్ల: భూమి రిజిస్ట్రేషన్ రద్దయ్యే ప్రమాదం భవిష్యత్తులో నిర్మాణ అనుమతులు రాకపోవచ్చు బ్యాంకు రుణం మంజూరు కాకపోవచ్చు ప్రజలు కోర్టు చుట్టూ తిరగాల్సి రావచ్చు అక్రమ వెంచర్ల గురించి ప్రజలు క్రింది అధికారులకు ఫిర్యాదు చేయవచ్చు: కార్యాలయం ఫిర్యాదు చేయవచ్చు భూమాఫియా కార్యకలాపాలపై సమగ్ర విచారణ కోరారు ప్రజలు విమర్శిస్తూ స్థానిక గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తూ అని వ్యాఖ్యానించారు. వాతావరణానికి హానికరం

గ్రీన్ ల్యాండ్ లేకపోవడం వల్ల:

భూగర్భ జలాల శోషణ తగ్గుతుంది ఉష్ణోగ్రతలు పెరుగుతాయి పార్కులు, వాకింగ్ ట్రాక్‌లు, పిల్లల ఆట స్థలాలు లభించవు పట్టణ ప్రగతి అస్తవ్యస్తమవుతుంది పర్యావరణ నిపుణులు హెచ్చరిస్తూ అన్నారు. చట్టబద్ధతను పక్కనబెట్టి కోట్ల రూపాయలు సంపాదిస్తున్న ఈ అక్రమ రియల్ ఎస్టేట్ వ్యవహారాలపై జిల్లా పరిపాలన, రెవిన్యూ, పంచాయతీ రాజ్ శాఖలు తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# సిరిసిల్లలో నిరాశ్రయుల నివాస కేంద్రం

మెప్మా ఆధ్వర్యంలో నిర్వహణ్న
ఎవరూ లేని వారికి ఆశ్రయంన్న
వసతి కష్టాలు దూరంన్న

సిరిసిల్ల ప్రతినిధి, నవంబర్ 16, తెలంగాణ పత్రిక



నిరాశ్రయుల కేంద్రమూలో నేతన్న చేర్పించారు.... నర్సింహ అనే కార్మికుడి నీ సామాజిక వేత్త వేముల మార్కండేయలు కార్మికులకు కనీస సౌకర్యాల కోసం రాత్రిపూట నిద్ర పోవడానికి నేతన్నలకు మంచి అవకాశం చలిలో రోడ్డుమీద గద్దల మీద పడుకునే వారికి ఇది మంచి అవకాశం ప్రభుత్వం కల్పించిన నిరాశల కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని మార్కండేయులు కోరారు. కార్మికులకు చుట్టాలు బంధువులు రక్తసంబంధికులు లేని వారికి ఇల్లు జగాలు ఆస్తులు లేని వారికి ఒంటరిగా ఉండే వారికి మంచి సౌకర్యం ప్రభుత్వం ఇలాంటివి ఏర్పాటు చేయడం చాలా సంతోషదగ్గ విషయం అభినందనీయం నీ మార్కండేయులు కోరారు. పట్టణంలో స్టేడియం పక్కన సంతోష్ మాత గుడి దగ్గరలోని లలితా నగర్ లోని వృద్ధులకు నేతన్నలకు నిరాశ్రయుల కేంద్రం కు ఒంటరిగా ఉండే కార్మికులను తరలిస్తున్న వేముల మార్కండేయులు వాడ వాడ కారా?నాలో సర్వే జరుగుతుంది. ఇట్టి ఆశ్రమంలో ఉండేవారు ఆసక్తి గలవారు తమ పేర్లను తమ వివరాలను రైతుల నేతన్నల మనోధైర్య కేంద్రం కోఆర్డినేటర్ వేముల మార్కండేయులు సెల్ నెంబర్ 9948394061 కు సంప్రదించాలని కోరారు.

# భక్తుల విశ్వాసాన్ని పెంపొందించే విధంగా అభివృద్ధి కార్యక్రమాలు

-అనుకున్న సమయానికి అన్ని పనులు పూర్తి చేయడానికి కృషి.

మంత్రి సీతక్క.

ఏటూరునాగారం(ములుగు) నవంబర్16 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:

వచ్చే సంవత్సరం జనవరి 28 నుండి 31వ తేదీ వరకు జరిగిన శ్రీ మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతర సందర్భంగా భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాల విషయంలో అనుకున్న సమయంలోనే అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేస్తామని, భక్తుల మనోభావాలు దెబ్బ తినకుండా అమ్మవార్ల గద్దెల ప్రాంతాన్ని పునరుద్ధరిస్తామని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. ఆదివారం ఎస్.ఎస్. తాడ్వాయి మండలం మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ దేవాలయం అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి లతో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క శ్రీ సమ్మక్క సారలమ్మ తల్లులను దర్శించుకున్నారు. అనంతరం మంత్రి



మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక బంధువుగా బాధ్యుడిగా వ్యవహరిస్తూ అమ్మవార్ల జాతరను విజయవంతం చేయడానికి చొరవ చూపుతున్నారని, అమ్మవార్ల కీర్తి ప్రతిష్టలను ప్రపంచవ్యాప్తంగా తెలియజేసే విధంగా ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవడమే కాకుండా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని వివరించారు. జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వారంలో పాటు పరిశీలించి సంబంధిత అధికారులకు సూచనలు సలహాలు చేస్తున్నామని, అన్ని అభివృద్ధి కార్యక్రమాలను అనుకున్న సమయానికి పూర్తి చేస్తామని తెలిపారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి రానున్న మేడారం జాతర



సందర్భంగా హన్మకొండ జిల్లా కేంద్రం నుండి తాడ్వాయి మండల కేంద్రం వరకు పలు వ్యాపారాలు చేసుకోవడానికి అవకాశం కల్పించడంతోపాటు వారికి ఆర్థిక సాయం చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. భక్తి, శ్రద్ధ, బాధ్యతతో పనిచేస్తూ ముందుకు సాగుతున్నామని ఎన్ని కోట్ల మంది భక్తులు వచ్చిన ఇబ్బందులు కలగకుండా అన్ని వసతులు ఏర్పాటు చేస్తున్నామని సీతక్క తెలిపారు. ఈ కార్యక్రమంలో పూజారుల సంఘం అధ్యక్షులు జగ్గారావు, ఈ ఓ వీరస్వామి, ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్, ట్రైబల్ వెల్ఫేర్, ఇరిగేషన్ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నిర్వాసితుల 20 ఏళ్ల నిరీక్షణకు తెర

ఫలించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కృషి

నారాయణపూర్, మంగపేట, చెర్లపల్లి(ఎన్) గ్రామాలకు రూ.23.50 కోట్లు మంజూరు

గంగాధర, నవంబర్ 16 (తెలంగాణ పత్రిక) :

ఎల్లంపల్లి ప్రాజెక్టు కారణంగా ముంపునకు గురైన నారాయణపూర్, మంగపేట, చెర్లపల్లి(ఎన్) గ్రామాల నిర్వాసితులకు 20 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న పరిహార సమస్యకు చివరికి పరిష్కారం లభించింది. మొత్తం రూ.23.50 కోట్లను ప్రభుత్వం మంజూరు చేయడంతో ముంపు ప్రభావిత కుటుంబాల్లో ఆనందం వెల్లివిరిసింది. ఎన్నికల సమయంలో పరిహారం అందించడంపై ఇచ్చిన హామీ మేరకు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఈ సమస్యను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం మంత్రిని గత ఫిబ్రవరిలో స్వయంగా



నారాయణపూర్‌కు తీసుకువెళ్లి ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రత్యక్షంగా చూపించారు. దీంతో ప్రభుత్వం వెంటనే స్పందించి పరిహార నిధులను ఆమోదించింది. పరిహారం మంజూరు వార్త వెలువడడంతో ఆదివారం గంగాధర మండలం మధురనగర్ చౌరస్తాలో నిర్వాసితులు, స్థానిక ప్రజలు, కాంగ్రెస్ నాయకులు సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చిత్రపటాలకు పాలాభిషేకం చేసి ఆనందం వ్యక్తం చేశారు. తమ సమస్యను గుర్తించి పరిహారం ఇచ్చినందుకు సీఎం, మంత్రికి మరియు కృషి చేసిన ఎమ్మెల్యే సత్యానికి వారు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గంగాధర మార్కెట్ కమిటీ చైర్మన్ జాగిరపు రజిత శ్రీనివాస్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తీర్మల్ రావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తోట కరుణాకర్, సింగిల్ విండో వైస్ చైర్మన్ వేముల భాస్కర్, మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, బుచ్చన్న, రామిడి రాజిరెడ్డి, బుర్గ గంగన్న, సాగి అజయ్ రావు, సత్తు కనుకయ్య, కర్ర విద్యాసాగర్, తోట సంధ్య, కవిత, వేముల అంజి, బాపురెడ్డి, మేర్గ కొండయ్య, స్వామి, దికొండ మధు, నగేష్, కొల ప్రభాకర్, మ్యాక్ వినోద్, మహేష్, గంగివేణి నవిన్ తదితరులు పాల్గొన్నారు.

# క్లాత్ మర్చంట్ వర్కర్స్ కి కనీస వేతనం 26 వేలు ఇవ్వాలి

క్లాత్ మర్చంట్ వర్కర్స్ అసోసియేషన్ మహాసభలో డబ్బికార్

మిర్యాలగూడ ప్రతినిధి//నవంబర్ 16:(తెలంగాణ పత్రిక):-

క్లాత్ మర్చంట్ వర్కర్స్ కి కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డబ్బికార్ మల్లేష్ డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక సిఐటియు కార్యాలయంలో ద క్లాత్ మర్చంట్ వర్కర్స్ అసోసియేషన్ మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్లాత్ మర్చంట్ లో పనిచేసే కార్మికుల చేత యాజమాన్యాలు వెట్టి చాకిరి చేయించుకుంటుందని ఆరోపించారు 8 గంటల పని విధానాన్ని రద్దు చేసి పది నుంచి 12గంటలు పని చేయించుకుంటున్నారని ఆరోపించారు. రోజంతా కష్టపడిన కనీస వేతనం అందక వర్కర్లు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. షాపింగ్ మాల్స్ లో విధులు నిలబడి ఉండాల్సి ఉంటుందన్నారు. దాని వలన అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని చెప్పారు. పెరిగిన ధరలతో వేతనాలు సరిపోక సామాన్యులు అనేక ఇబ్బందులు పడుతున్నారని వచ్చే వేతనం సరిపోక అప్పుల పాలవుతున్నారన్నారు. కనీసం కార్మికులు సంఘం పెట్టుకునే అవకాశం కల్పించకుండా ఒత్తడికి గురి చేస్తున్నారని చెప్పారు. క్లాత్ మర్చంట్ వర్కర్స్ కు కనీస వేతనం అమలు చేయాలని, పిఎఫ్, ఈఎస్ఐ అమలుచేయాలన్నారు. కేంద్రం తెచ్చిన కొత్త చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరారు. వర్కర్లు ఐక్యంగా ఉండి హక్కుల సాధన కోసం బలమైన ఉద్యమాలు చేయాలన్నారు. కార్మికల పక్షాన సీఐటీయూ అండగా ఉంటుందన్నారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా డబ్బికార్ మల్లేష్, ప్రధాన కార్యదర్శిగా దైద దేవయ్య, ఉపాధ్యక్షులుగా రాపోలు శ్రీనివాస్,జె. గురువయ్య, సహాయ కార్యదర్శిగా రఘుకుమార్, వెంకటస్వామి, కోశాధికారిగా సుబ్బారావులను



ఎన్నుకున్నారు .ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరపల్లి వెంకటేశ్వవెంకటేశ్వర్లుజిల్లా సహాయ కార్యదర్శి డా.మల్లు గౌతంరెడ్డి, హమాలి వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తిరుపతి రామ్మూర్తి, కెవిపిఎస్ రాష్ట్ర నాయకులు పరు శు రాములు, సిపిఎం మండల కార్యదర్శి రవి నాయక్, ఆ యూనియన్ నాయకులు దేవయ్య, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యే

సిరిసిల్ల ప్రతినిధి, నవంబర్ 16, తెలంగాణ పత్రిక

బోయినిపల్లి మండలం మల్లాపూర్ గ్రామానికి చెందిన ఐల శివరామ్‌కు ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తయింది. ఈ సందర్భంగా ఆదివారం నిర్వహించిన గృహ ప్రవేశ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం పేదల గృహావసరాల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ, అర్హులైన ప్రతి కుటుంబానికి ఇళ్లను అందించడమే లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని వేగవంతం చేసి, మరింత మంది లబ్ధిదారులకు ప్రయోజనం చేకూర్చే దిశగా కృషి చేస్తామని తెలిపారు. తదుపరి, శివరామ్ కుటుంబానికి లభించిన ఇందిరమ్మ ఇల్లును ఎమ్మెల్యే సత్యం ప్రారంభించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బోయినిపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి, కాంగ్రెస్ నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.





## హనీ కేఫ్ హొటల్ ను ప్రారంభించిన ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాజీ ఎమ్మెల్యే తిప్పన

మిర్యాలగూడ ప్రతినిధి//నవంబర్ 16:(తెలంగాణ పత్రిక):-

మిర్యాలగూడ పట్టణం హనుమాన్ పేట్ బైపాస్ లో మాలోత్ రవి నాయక్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేయబడిన హని కేఫ్ హొటల్ ను ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్, మాజీ మార్కెట్ చైర్మన్ ధనావత్ చిట్టిబాబు నాయక్, తో కలిసి ప్రారంభించిన



మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు తిప్పన విజయసింహారెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరంతరం రద్దీగా ఉండే హైవేలో ప్రయాణికులకు నాణ్యమైన ఆహార పదార్థాలను అందించి ప్రజల మన్ననలు పొందాలని హొటల్ దిన దినాభివృద్ధి చెంది ఆర్థికంగా లాభం పొందాలని వారు ఆర్థికంగా ఎదిగేటందుకు హొటల్ ఎంతగానో ఉపయోగపడాలని వారు అన్నారు. అనంతరం యాజమాన్యం అతిథులను శాలువాలు భోగిలతో ఘనంగా సన్మానించినారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ లు ధనావత్ రాందాస్ నాయక్, ధనావత్ వెంకటేశ్వర్లు నాయక్, మాజీ సర్పంచులు ధనావత్ సూర్య నాయక్, బాణావత్ సైదా నాయక్, నాయకులు ధనావత్ భాస్కర్ నాయక్, ధనావత్ లచ్చు నాయక్, ఇస్లావత్ మంగ్త నాయక్, గంగుల బిక్షం యాదవ్, భూక్య రమేష్ నాయక్, ధనావత్ సైదా నాయక్, మాలోత్ స్వామి నాయక్, ధనావత్ శ్రవణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నేడే రాష్ట్ర మధ్యాహ్న భోజన పథకం యూనియన్ నాలుగో మహాసభలను విజయవంతం చేద్దాం

జిల్లా సిఐటియు అనుబంధ మధ్యాహ్న భోజన యూనియన్ పిలుపు..

సిరిసిల్ల ప్రతినిధి, నవంబర్ నవంబర్ 16, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా జిల్లా సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం రోజున రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నంలో తలపెట్టిన రాష్ట్ర మధ్యాహ్న భోజన పథకం యూనియన్ సిఐటియు నాలుగో



మహాసభలు విజయవంతం చేయాలని జిల్లా కేంద్రంలో సిఐటియు అనుబంధం మధ్యాహ్న భోజన కార్మికుల ఆధ్వర్యంలో మహాసభల పోస్టర్లు విడుదల చేయడం జరిగింది. ఈ రాష్ట్ర మహాసభలకు ఈ జిల్లాలోని అన్ని గ్రామాలలో పనిచేస్తున్నటువంటి మధ్యాహ్న భోజన కార్మికులు పెద్ద ఎత్తున రంగారెడ్డి జిల్లాఇబ్రహీంపట్నంలో జరుగుతున్న మహాసభలను ఇక్కడి నుంచి తరలి వెళ్లి విజయవంతం చేయాలని ఈ సందర్భంగా జిల్లా సిఐటియు పిలుపునివ్వడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో జిల్లా సిఐటి అనుబంధ మధ్యాహ్న భోజన యూనియన్ జిల్లా కార్యదర్శి గురిజాల శ్రీధర్, మరియు మధ్యాహ్న భోజన కార్మికులు గొట్టే బాలమణి, మ్యకాలా కవిత, వసంత, లక్ష్మి, రేణుకా, తదితరులు పాల్గొన్నారు.

## ఐకేపీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను డిఆర్డీఓ రఘువరన్ పరిశీలించారు





కొడిమ్యాల నవంబర్ 16.తెలంగాణ పత్రిక.

కొడిమ్యాల మండలం అప్పారావుపేట గ్రామంలోని కొడిమ్యాల ఐకేపీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను డిఆర్డీఓ రఘువరన్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా సెంటర్ ఇన్‌చార్జి, కొనుగోలు నిర్వహకులతో మాట్లాడి కొనుగోలు వివరాలు, వరి తేమ శాతం, లోడింగ్ పరిస్థితులు, ఇంకా ఎంత మేరకు ధాన్యం రావాల్సి ఉందన్న అంశాలను వివరంగా తెలుసుకున్నారు.తదనంతరం సివిల్ సప్లై అధికారులతో సమావేశం నిర్వహించిన రఘువరన్, రైస్ మిల్లులకు సంబంధించి వివిధ అంశాలపై చర్చించారు. ఈ పరిశీలనకు డిఆర్డీఓతో పాటు ఎపిఎం మల్లేశం, సీసీ విరాకుమార్, విఓఏలు మౌనిక, అన్నపూర్ణ, కమిటీ సభ్యులు, రైతులు హాజరయ్యారు.

## కార్తీక వన మాసోత్సవములో పద్మశాలీల వనభోజనాలు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నవంబర్ 16 తెలంగాణ పత్రిక

కార్తీక వన మహొత్సవంలో భాగంగా గ్రేటర్ హైదరాబాద్ పద్మశాలి సంఘం కన్వీనర్ పాషికంటి మల్లేష్ ఆధ్వర్యంలో రాఘవేంద్ర నగర్ లోని రేణుక ఎల్లమ్మ దేవాలయంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా నాచారంలోని పద్మశాలీలు పెద్ద సంఖ్యలో పాల్గొని కలిసి భోజనాలు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బారాస రాష్ట్ర నాయకులు సాయి జన్ శేకర్ జయరాజ్ పద్మనాభం సదానందం చందు రఘు రాజు నర్సింగరావు నరేష్ రాజు తదితరులు పాల్గొన్నారు.



## కామారెడ్డిలో బీసీలరన్ ఫర్ సోషల్ జస్టిస్



**కామారెడ్డి, నవంబర్ 16, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

కామారెడ్డిజిల్లా కేంద్రంలోని రామారెడ్డి చౌరస్తా నుండి గుమస్తా కాలనీ వరకు బీసీలకు విద్యా,ఉద్యోగ,రాజకీయ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లే ధ్యేయంగా బీసీ జేఏసీ ఆధ్వర్యంలో "రన్ ఫర్ జస్టీస్" కార్యక్రమం చేపట్టడం జరిగింది.రిజర్వేషన్లు ఎవరిచ్చే భిక్ష కాదు రాజ్యాంగ పరంగా ఇది మా హక్కు అని,42 శాతం రిజర్వేషన్లు చట్ట పరంగా 9వ షెడ్యూల్లో చేర్చాలని,రాజ్యాంగ సవరణ చేసి న్యాయపరంగా మా హక్కులు ఇవ్వాలని కోరారు.ఆరు శాతం ఉన్న అగ్రవర్ణాలకు 10 శాతం రిజర్వేషన్లు ఇచ్చి,60 శాతం ఉన్న బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తే కూడా ఓర్వలేని స్వార్థపూరిత అగ్రవర్ణ నాయకుల కుట్రలని భగ్నం చేస్తమని,వాళ్ళకి రాజకీయ భవిషత్తు లేకుండా చేస్తామని హెచ్చరించారు. త్వరలోనే ప్రారంభమయ్యే పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లోనే బీసీ ల బిల్లు పెట్టి ఆమోదం తెలపాలని లేని పక్షంలో లక్షలాది మందితో పార్లమెంట్ ముట్టడి చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు నీల నాగరాజు,సాప శివరాములు,కుంబాల లక్ష్మణ్ యాదవ్,చింతల శంకర్,రాజేందర్,సుదర్శన్,ప్రశాంత్,రవి,కృష్ణ,స్వామి,ప్రభంజన్,విక్రమ్,అరవింద్,ప్రమోద్,కిరణ్,వినోద్,సాయి,శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## వసతి గృహము విద్యార్థులకు నాల్గు జతల బట్టలు పంపిణి





**సంగారెడ్డి నవంబర్ 16 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.....**

సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల కేంద్రములో ఎస్సీ వసతి గృహము విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం 2025-26 సంవత్సరానికి గాను నాల్గు జతలు ఏకరూప దుస్తులు పంపిణి చేయడం జరిగింది. వాటిని నేడు వసతి గృహము అధికారి కృష్ణ వంశీ గారి చేతుల మీదుగా విద్యార్థులకు అందజేయడం జరిగింది. అనంతరం వసతి గృహము అధికారి మాట్లాడుతూ హాస్టల్ విద్యార్థుల ఉన్నతికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేయడం జరుగుతుంది. కావున విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరడమైనది. చదువే కాకుండా ఆట,పాటలలో బాగా రాణించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమం లో ట్యూటర్ శివ శంకర్, వసతి గృహము సిబ్బంది మొగులప్ప, నర్సమ్మ మరియు పుష్పమ్మ పాల్గొన్నారు.

## కళ్యాణమంటపానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



**కామారెడ్డి, నవంబర్ 16,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

కామారెడ్డి జిల్లాదోమకొండ మండల కేంద్రంలోని పద్మశాలి సంఘం-2కొట్టలగడ్డ కళ్యాణ మండపం రేకుల షెడ్డు నిర్మాణానికి కామారెడ్డి శాసనసభ్యులు, శాసనసభ పక్ష ఉపనేత శ్రీ కాటిపల్లి వెంకటరమ రెడ్డి ఆదివారం భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం కొట్టాల గడ్డ సభ్యులు, మహిళలు బస్టాండ్ నుంచి సంఘం భవనం వరకు డప్పు చప్పుల మధ్య బైక్ ర్యాలీలతో ఘన స్వాగతం పలకడం జరిగింది. మహిళలు ఎమ్మెల్యేకు హారతి పట్టి స్వాగతం పలికారు. సందర్భంగా ఆయన స్థానిక సంఘ భవనం వద్ద షెడ్డు నిర్మాణానికి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు కుల సభ్యుల విన్నపం మేరకు బోరు మోటారు మంజూరుకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కన్వీనర్ కుంట లక్ష్మారెడ్డి, బిజెపి కామారెడ్డి పట్టణ కార్యదర్శి నరేందర్ రెడ్డి, దోమకొండ మండల యూత్ అధ్యక్షుడు , దోమకొండ పట్టణ అధ్యక్షుడు తిప్పాపురం రవి, నరేందర్ రెడ్డి, రవీందర్ రెడ్డి,స్థానిక భాజపా నాయకులు,పద్మశాలి సంఘం- 2కొట్టాలగడ్డ కమిటీ అధ్యక్షుడు సబ్బని జగదీష్, సదర్ పెద్దమనిషి కన్న దామోదర్, సాయిబాబా ఆలయ నిర్మాణదాత పాస్కంటి బాలయ్య, జిల్లా పద్మశాలి సంఘం కోశాధికారి సబ్బని ధర్మపురి, ఆలయ కమిటీ ప్రతినిధులు, పాండిదారులు, పద్మశాలి సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# ఇల్లంతకుంటలో డబుల్ బెడ్‌రూం పట్టాలపై ఆరోపణలు

**అనర్హులకు ఇళ్లు అర్హులు కంగారూ**

**ఇల్లంతకుంట నవంబర్ 16 తెలంగాణ పత్రిక**

డబుల్ బెడ్‌రూం ఇళ్ల కేటాయింపులో అనర్హులకు పట్టాలు ఇవ్వడం స్థానికంగా ఉద్రిక్తతకు దారితీసింది. ఈ నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు బీఆర్ఎస్ నాయకులతో కలిసి కాలనీని శనివారం పరిశీలించారు.పరిశీలన అనంతరం రసమయి మాట్లాడుతూ అర్హులైన ఇల్లులేనివారిని పక్కనబెట్టి కరీంనగర్‌లో ఉంటున్న కొందరికి, కాంగ్రెస్ నాయకుల ఇంట్లో పనిచేసేవారికి ఇళ్లు కేటాయించారని,కాలనీలో విద్యుత్, మంచినీరు వంటి వసతులు కల్పించకుండా హడావుడిగా పట్టాలు ఇచ్చేశారన్నారు.డబుల్ బెడ్‌రూం కాలనీ వద్ద కాకుండా రైతువేదికలో పట్టాలు ఇవ్వడంపై ప్రశ్నలు లేవనెత్తారు.42 ఇళ్లలో 6 అనర్హులకు వెళ్లాయి





ఇల్లంతకుంటలో కేటాయించిన 42 డబుల్ బెడ్‌రూం ఇళ్లలో ఆరుగురు అనర్హులని స్థానికులు ఆరోపించినట్టు రసమయి వెల్లడించారు.దర్యాప్తు చేయాలని కలెక్టర్‌కు విజ్ఞప్తి ఈ వ్యవహారంపై జిల్లా కలెక్టర్ దర్యాప్తు జరిపి, అర్హులైన పేదలకు ఇళ్లు కేటాయించాలని డిమాండ్ చేశారు.తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలోనే కాలనీల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలకు నిధులు తెచ్చినట్టు గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఒగ్గు నర్సయ్యయాదవ్, చేరుకుపెల్లి రాజిరెడ్డి, గొడుగు తిరుపతి, ఎండి.సాదుల్, మల్లెంకి శ్రీనివాస్, కూనబోయిన రఘు, ఆరే కొమురయ్య, ర్యాగటి రమేష్, సావనపల్లి అనీల్, రాయులు యాదవ్, ప్రశాంత్ రెడ్డి, తిరుపతి రెడ్డి, కార్తీక్, అంతగిరి భాస్కర్, ప్రశాంతు, శంకర్ లింగం తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో జరగబోయే దళితుల ఆత్మగౌరవ సభకు వెళ్ళిన ఎమ్మార్పీఎస్ నాయకులు.

**కోటగిరి తెలంగాణ పత్రిక నవంబర్ 16.**

కోటగిరి ఉమ్మడి మండలాల ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు ఢిల్లీలో జరగబోయే దళితుల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయడానికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. దళితుల ఆత్మ గౌరవ సభ నవంబర్ 17న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిరాసన తెలపడానికి భారీ ఎత్తున నిజామాబాద్ జిల్లాలోని కోటగిరి, పోతంగల్ నుండి పలు మండలాల నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున వెళ్తున్నామని నిజామాబాద్ ఎమ్మార్పీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి సోంపూర్ పొంచిరాం తెలిపారు. ఈ సందర్భంగా పొంచిరాం మాట్లాడుతూ.....సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సిజేఐ బి ఆర్ గావాయ్ పై దాడికి నిరసనగా





ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నవంబర్ 17న ఉదయం 11 గంటలకు నిరసన మహాధర్నా కార్యక్రమం పేర్కొన్నారు చేపట్టనున్నారని పేర్కొన్నారు. గావాయ్ పై దాడి చేసిన వ్యక్తి మీద కేసు నమోదు చేస్తూ కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూనమన్నారు. మహా ధర్నాలో మద్దతుగా జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకులు మండల నాయకులు పాల్గొంటున్నామన్నారు.ఈ కార్యక్రమంలో కోటగిరి పోతంగల్ మండలాల ఎమ్మార్పీఎస్ నాయకులు వివిధ మండలాలలోని గ్రామ ఎమ్మార్పీఎస్ అధ్యక్ష ఉపాధ్యక్షులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు విద్య ఉద్యోగ రాజకీయ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం రన్ ఫర్ సోషల్ జస్టిస్ నిర్వహణ

**-తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలి..... బీసీ జేఏసీ కన్వీనర్ బంటు వెంకటేశ్వర్లు**

**మిర్యాలగూడ ప్రతినిధి//నవంబర్ 16:(తెలంగాణ పత్రిక):-**

బీసీలకు విద్యా ఉద్యోగ రాజకీయ రంగాల్లో రిజర్వేషన్ల సాధన కోసం బీసీ జేఏసీ ఇచ్చిన రాష్ట్ర పిలుపుమేరకు ఈరోజు మిర్యాలగూడ పట్టణంలోని రాజీవ్ గాంధీ చౌరస్తా దగ్గర నుంచి సాగర్ రోడ్ లోని పూలే విగ్రహం వరకు రన్ ఫర్ సోషల్ జస్టిస్ పేరుతో రన్ నిర్వహించినట్లు బీసీ జేఏసీ పట్టణ కన్వీనర్ బంటు వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా బంటు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీ రిజర్వేషన్ల కోసం అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని అన్నారు. డిసెంబర్ ఒకటి నుంచి ప్రారంభమయ్యే పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో కాంగ్రెస్ కూటమిలో ఉన్నటువంటి ఇండియా భాగస్వామ్య పక్షాలు పార్లమెంట్లో బిజెపిని నిలదీయాలని, బీసీల పక్షాన కాంగ్రెస్ పార్టీ పోరాడాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న బిజెపి ఎంపీలు రిజర్వేషన్ల గురించి ఏమాత్రం పట్టించుకోకుండా ఉండడం సరికాదన్నారు. బీసీ రిజర్వేషన్లను అడ్డుకునే వారికి తగిన బుద్ధి చెప్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ మిర్యాలగూడ నియోజవర్గ అధ్యక్షులు గుండెబోయిన నాగేశ్వరావు యాదవ్, ప్రముఖ సామాజికవేత్త జాడి రాజు, బీసీ విద్యార్థి సంఘం జేఏసీ అధ్యక్షులు గాదగోని మహేష్ గౌడ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి దుర్గయ్య, రజక, బీసీ



యువజన సంఘం పట్టణ కార్యదర్శి దోనేటి శేఖర్ ముదిరాజ్, వడ్డెర సంఘం నాయకులు వద్దిరాజ్ రాజ్ కుమార్, డివిఆర్ యాదవ్, యాదవ సంఘం జిల్లా నాయకులు అంజి బాబు యాదవ్, బీసీ సంఘం నాయకులు పి చైతన్య యాదవ్, యాదవ సంఘం యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పురిటిలోనే... బేబీని సిపిఆర్ చేసి కాపాడిన 108 సిబ్బంది..



**తల్లి బిడ్డ క్షేమం హనుమకొండ జిఎంహెచ్ హాస్పిటల్ కు తరలింపు.**

**అభినందించిన కరీంనగర్ జిల్లా మేనేజర్ సయ్యద్ ఇమ్రాన్....**

**వీణవంక ప్రతినిధి, నవంబర్ 16 ( తెలంగాణ పత్రిక).**

మంచిర్యాల జిల్లా నస్పూర్ మండలం సీతారాంపల్లికి చెందిన చిర్రకుంట మౌనిక (22) సం మొదటి కాన్పు పురిటినొప్పులతో బాధపడుతూ, లో ప్లేటిలెట్స్ 39వేలు ( త్రంబో సైటోపినియా) 108 వాహనంలో తరలిస్తుండగా, మార్గమధ్యలో విక్టిమ్ కి పురిటి నొప్పులు తీవ్రం అయి ప్రసవం కాగా,ఇట్టి ప్రసవంలో ముందుగా బేబీ (ఫిమేల్)యొక్క బటక్స్ అసాధారణ ప్రసవంగా బయటకు వచ్చాయి. ఆ తర్వాత హ్యాండ్స్ బయటికి వచ్చి బేబీ తల ఇరుక్కుపోయి హ్యాంగ్ అయింది.అట్టి సందర్భంలో ఈఎంటి చాకచక్యంగా వ్యవహరించే రెండు చేతులను ఉపయోగించి టెక్నిక్స్ వాడి బేబీని పూర్తిగా బయటికి తీయగా బేబీ లో ఏడుపు కదలికలు లేనందున వెంటనే ఎన్ ఎన్ ఆర్ (సీపీర్)నిర్వహించి బేబీ తిరిగి ప్రాణం పోసుకునేలాగా చేశా రు.తల్లి, బిడ్డని ని సురక్షితంగా హన్మకొండ జిల్లా జి ఎం హెచ్ హాస్పిటల్లో అడ్మిట్ చేయడం జరిగింది.ఇది అంతా గమనించిన బాధితురాలు యొక్క భర్త వంశీ వారి యొక్క కుటుంబ సభ్యులు 108 సిబ్బంది ఈఎంటి బక్కతట్ల



ఐలయ్యకు , పైలట్ సులుగురి శ్రీధర్ 108 సంస్థకి ఆనంద భాష్పాలతో కృతజ్ఞతలు తెలియజేసినారు.. సిబ్బంది సమాస్ఫూర్తితో చాకచక్యంగా వ్యవహరించి తల్లిని, బిడ్డను కాపాడిన విధానానికి జిల్లా మేనేజర్ సయ్యద్ ఇమ్రాన్ మరియు ప్రోగ్రాం మేనేజర్ జనార్ధన్ ప్రత్యేకంగా అభినందించారు.అలాగే ఏలాంటి అత్యవసర పరిస్థితుల్లో పూర్తిస్థాయిలో సేవలు అందించడానికి కరీంనగర్ జిల్లా తరుపున బాధితులకు 24/7 అందుబాటులో సిద్ధంగా ఉన్నామని తెలియజేసినారు.

# డబుల్ బెడ్రూం పథకం రాజకీయంగా ఆర్థికంగా ఏటీఎంగా మారింది

**-అర్హులకు ఇల్లు కేటాయించాలి**
**మాజీ మంత్రి జీవన్ రెడ్డి.**

**జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) నవంబర్ 16**



జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడారు.జగిత్యాల పట్టణానికి ప్రత్యేకత ఉంది ఉమ్మడి రాష్ట్రంలో ఇల్లు లేని నిరుపేద వర్గాల అందరికీ ఇల్లు కల్పించాలని ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకంలో భాగంగా నూకపల్లి లో అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూమి తో పాటు 100 ఎకరాల ప్రైవేట్ పట్టా భూములు సేకరించి 4000 మందిని గుర్తించి, లే ఔట్ తో ఇల్లు మంజూరు చేసినారు.ఇళ్ల నిర్మాణం వివిధ దశల్లో ఉండగా, యధావిధిగా నిర్మాణం పూర్తి చేసి ఉంటే 4000 మంది సొంత ఇంటి యజమానులు అయ్యేవారు. కాంగ్రెస్ పార్టీకి ఎక్కడ పేరు వస్తుందో అని డబుల్ బెడ్రూం ఇళ్ల నిర్మాణ పథకం తెర పైకి తీసుకు వచ్చారు.2023 అసెంబ్లీ ఎన్నికల ముందు ఇందిరమ్మ లబ్ధదారులు కాకుండా 3500 మంది లబ్ధిదారులను గుర్తించి, ఇల్లు కేటాయించారు.మౌలిక వసతులు కల్పించకుండా రాజకీయ లబ్ధి కోసం ఇల్లు కేటాయించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అనంతరం మౌలిక వసతులు త్రాగునీరు కు రూ.14.5 కోట్లు, రోడ్డు,విద్యుత్, సౌకర్యాల కోసం రూ.18 కోట్లు కేటాయించారు మౌలిక వసతుల కల్పన అనంతరం కూడా లబ్ధిదారులు ఇళ్లలో చేరలేదు.జగిత్యాల మున్సిపాలిటీ లో రెండు వార్డులు అదనంగా ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావించి, పౌరుల సౌకర్యం కోసం రెండు వార్డులు 49,50 మంజూరు చేశారు.లబ్ధిదారులు తక్షణమే ఇళ్లలో చేరేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్,మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఎటువంటి చర్యలు చేపట్టలేదు.లబ్ధిదారులు ఇళ్లలో చేరకపోవటానికి,ఇల్లు నిర్మాణ నాణ్యత ప్రమాణాలు లోపించి ఉండాలి. లబ్ధిదారుల అర్హత ప్రశ్నార్థకం అయి ఉండాలి.ఇల్లు లేని వారు సుమారు 50 శాతం ఇళ్ల లో చేరారు.నిర్మాణం పూర్తి చేసి, కేటాయించనీ ఇళ్ళు సిద్ధంగా ఉన్నాయి.ప్రజావాణి లో విజ్ఞప్తి చేసుకున్న వారిలో 530 మందికి కేటాయించారు.3500 మందికి కేటాయించిన ఇళ్లలో వెంటనే చేరాలి.ప్రభుత్వ నిబంధన ప్రకారం ఇల్లు లేని వారిని గుర్తించి ఇల్లు కేటాయించాలి.ప్రభుత్వం అద్దెతో పాటు విద్యుత్ రాయితీతో సుమారు 5000 ఆర్థిక లబ్ది పొందుతున్న లబ్ధిదారులు ఇళ్లలో చేరడం లేదు.ఇల్లు మంజూరు కానీ వారు ఇప్పటికీ ఇల్లు కావాలని అధికారుల చుట్టూ తిరుగుతున్నారు.ఇల్లు లేని నిరుపేదలు జగిత్యాల పట్టణంలో వందల సంఖ్యలో ఉన్నారు.ఖాళీ ఉన్న ఇళ్లను కబ్జా చేసుకునేందుకు ప్రయత్నం చేయడం నిరుపేదల వేదనకు అద్దం పడుతోంది.తాత్కాలికంగా ఉన్న వార్డు ఓటరు లిస్ట్ నుండి తొలగించి, ఇల్లు కేటాయించిన 3500 లబ్ది దారులను వారి ఇళ్ల లోకి తరలించాల్సిన బాధ్యత అధికారుల పై ఉంది.240 కోట్ల వ్యయంతో డబుల్ బెడ్రూం ఇళ్ల నిర్మాణం చేపట్టారు.నూకపల్లి డబుల్ బెడ్రూం కాలనీలో 3500 లబ్ధిదారులు సుమారు 10 వేల ఓటర్లు ఉన్నారు.జగిత్యాలలో 50 వార్డుల్ ఒక్కో వార్డులో 200 ఓట్లు ఉండే అవకాశం ఉంది.. ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేసే అవకాశం ఉంది.మున్సిపల్ ఎన్నికల్లో కుట్ర కొనసాగుతుంది డెడ్జెన్ ఏర్పాటు చేసి, ఇళ్ల లోకి చేరలేని వారి ఇళ్లు నిజంగా ఇల్లు లేని వారికి కేటాయించే అవకాశం ఉంటుంది.స్థానికంగా కళ్లకు కట్టినట్లు ఓటు చోరీ కనపడుతుంది.నూకపల్లి డబుల్ బెడ్రూం పథకం ఏటీఎం గా మారింది.రాజకీయ నాయకులకు రాజకీయంగా, ఆర్థికంగా ఏటీఎం గా మారింది.మున్సిపల్ ఎన్నికల్లో ఓటు చోరీ కుట్ర తో లబ్ది పొందే వారు ఎవరు.ఓటు చోరీ అరికట్టే బాధ్యత జిల్లా కలెక్టర్ పై ఉంది.సమాజంలో నిరుపేద వర్గాలు ఎవరైనా ఇళ్ళు కేటాయించాలి అనే ప్రభుత్వ నిబంధనల ప్రకారం కేటాయించాలి.ఇల్లు కేటాయించిన వారు రెండేళ్ల నుండి ఇళ్లలోకి వెళ్ళడం లేదంటే జిల్లా అధికార యంత్రాంగం పై బాధ్యత లేదా అని ప్రశ్నించారు.ఈ విషయం లేఖ ద్వారా సీఎం రేవంత్ రెడ్డికి దృష్టికి తీసుకెళ్తున్న.లబ్ధిదారులు తాత్కాలికంగా ఉంటున్న ఓటు తరలించాలి లేదంటే ఎన్నికల ప్రక్రియను పరిహాసం చేసినట్టు అవుతుంది.ఎస్ఆర్ఎస్పి ఆక్రమణకు గురి అవుతున్న భూములు, చెరువులు, కుంటలు బఫర్ జోన్ హద్దులు ఏర్పాటు చేయాలని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.రాజ్యంగా నిబంధనలను అనుగుణంగా ప్రభుత్వ భూములు రక్షించేందుకు నావంతు ప్రయత్నం చేస్తున్న.జగిత్యాలలో వినియోగదారులకు అందుబాటులో ఉండాలని పట్టుబట్టి ఇసుక బజార్ ఏర్పాటు చేయించిన.వినియోగదారులకు ధరలు అందుబాటులో ఉండాలి.అని ధరలు తగ్గించాలని కూడా లేఖలు రాశాను.అక్రమ ఇసుక రవాణా బెల్ట్ షాపు లా మారింది.అక్రమ ఇసుక రవాణాను అరికట్టాల్సిన బాధ్యత రెవెన్యూ అధికారులు, మైనింగ్ అధికారులు ప్రజా ప్రతినిధులపై ఉంది అని జీవన్ రెడ్డి స్పష్టం చేశారు.

# కార్తీక వనసమారాధనల్లో పొంగులేటి సందడి

**-సామాజిక ఐక్యతే అభివృద్ధికి మూలం : మంత్రి**

**(తెలంగాణ పత్రిక నవంబర్ 16 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)**





సత్తుపల్లి/కొత్తగూడెం : తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆదివారం ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలోని సత్తుపల్లి, కొత్తగూడెం ప్రాంతాలలో పలు సామాజిక వర్గాలు నిర్వహించిన కార్తీకమాస వనసమారాధన కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మొదటగా సత్తుపల్లి పట్టణంలోని గౌరీగూడెంలో ఉన్న మామిడి తోటలో జరిగిన రెడ్డి వారి కార్తీక మాస వనసమారాధనలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ప్రసంగిస్తూ… కార్తీక వనసమారాధనలు మనసంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని, ఇలాంటి కార్యక్రమాలు సామాజిక ఐక్యతను, కుటుంబ బంధాల అనురాగాన్ని దృఢపరుస్తాయని అన్నారు. అన్ని వర్గాల ప్రజలు సమిష్టిగా కృషి చేసినప్పుడే ప్రాంతీయ అభివృద్ధి సాధ్యమవుతుందని, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని హామీ ఇచ్చారు. అనంతరం సంఘం సభ్యులు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించారు. అదేవిధంగా సత్తుపల్లి పట్టణ ఆర్యవైశ్య సంఘం నిర్వహించిన వనసమారాధన కార్యక్రమంలోనూ మంత్రి ఉత్సాహంగా పాలుపంచుకున్నారు. అనంతరం మంత్రి కొత్తగూడెం రైటర్ బస్తీలో ఆర్యవైశ్య సంఘం నిర్వహించిన కార్తీక మాస వనసమారాధనలో పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలిపారు. అక్కడి నుంచి లక్ష్మీదేవిపల్లి మండలం హేమచంద్రపురం మామిడి తోటకు వెళ్లి అక్కడ జరిగిన రెడ్డి సంఘం వనసమారాధన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని అందరితో కలిసి భోజనం చేశారు. మంత్రి పర్యటన సందర్భంగా ఈ ఈ ప్రాంతాలన్నింటా సందడి వాతావరణం నెలకొంది.

# జగిత్యాల-కరీంనగర్ ప్రధాన రహదారిపై మండల రైతుల రాస్తారోకో

**వరి కొనుగోలు నిలిపివేతపై మండలంలోని రైతుల నిరసన**

**కోడిమ్యాల నవంబర్ 16. తెలంగాణ పత్రిక.**





కొడిమ్యాల మండలంలోని రైతులు పూడూర్ గ్రామంలోని ప్రధాన రహదారిపై ధర్నా నిర్వహణ.ధాన్యం కొనుగోలు నిలిపివేతపై రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. మండల రైతుల ఆధ్వర్యంలో శనివారం జరిగిన నిరసన కార్యక్రమంలో భాగంగా, రైతులు జగిత్యాల%–%కరీంనగర్ ప్రధాన రహదారి పై రాస్తారోకో నిర్వహించారు.రైతులు మాట్లాడుతూ, మండలంలోని పలు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వరి ధాన్యాన్ని తీసుకెళ్లినా అధికారులు కొనుగోలు చేయడంలేదని తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.ప్రభుత్వం ప్రకటించిన కొనుగోలు విధానాన్ని అమలు చేయాలని, రైతులను ఇబ్బందుల్లోకి నెట్టి వేయొద్దని డిమాండ్ చేశారు.రాస్తారోకో కారణంగా ప్రధాన రహదారిపై వందలాది వాహనాలు అరగంటకు పైగా నిలిచిపోయాయి. ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు.స్థానిక ఎమ్మార్వో మండలోజు కిరణ్ కుమార్ పోలీసులు అక్కడికి చేరుకుని రైతులతో మాట్లాడి, సమస్యను పై స్థాయికి తీసుకెళ్లే చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో రాస్తారోకో ఎత్తివేశారు.రైతులు హెచ్చరిస్తూ, ధాన్యం కొనుగోలు తక్షణమే ప్రారంభించకపోతే మరింత తీవ్ర ఆందోళనలు చేపడతామని తెలిపారు.

# పార్కుల అభివృద్ధి పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్ బన్నాల

**-నిర్ణీత సమయంలో పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటు లోకి తేవాలి**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నవంబర్ 16 తెలంగాణ పత్రిక**



చిల్కానగర్ డివిజన్లోని బాలాజీ ఎంక్లేవ్ సీనియర్ సిటిజన్స్ పార్క్ లో, ఫ్రీడమ్ పార్కులో నార్త్ కళ్యాణ్ పూరి పార్కులో కొనసాగుతున్న అభివృద్ధి పనులను హార్టికల్చర్ విభాగమ అధికారులతో కలిసి పర్యవేక్షించిన చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ డివిజన్లోని బాలాజీ ఎంక్లేవ్ ఫ్రీడమ్ పార్కులో గజబు చుట్టూ ఫ్లోరింగ్ పనులను, ఫ్రీడమ్ పార్కులో నూతన బోర్ ఏర్పాటు మొదలగు పనులను నిర్ణీత సమయంలో పూర్తిచేసి ప్రజలకు వీలైనంత త్వరలో అందుబాటులోకి తీసుకురావాలని జిహెచ్ఎంసి ఆర్టికల్చర్ విభాగం అధికారులను ఆదేశించడం జరిగింది. నార్త్ కళ్యాణ్ పూరి లోని పార్కులో స్ట్రీట్ లైట్స్ కి అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మలను అన్నిటిని వెంటనే తొలగించే విధంగా అన్ని చర్యలు చేపట్టాలని పార్కులో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తానని తెలపడం జరిగింది. కార్యక్రమంలో బాలాజీ ఎంక్లేవ్ అసోసియేషన్ సభ్యులు జగదీశ్వర్ రెడ్డి ఓంకార్ సింగ్ వేణుగోపాల్ రెడ్డి హార్టికల్చర్ విభాగమ్ అధికారులు బాలు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ ఎద్దుల కొండల్ రెడ్డి, కోకొండ, ముద్దం శ్రీనివాస్ యాదవ్ ఫోటో బాలు,జగన్ శ్యామ్ ,బంటి గౌడ్ మొదలగు వారు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే బిఎల్ఆర్ ను కలసిన బిఆర్ఎస్ నేతలు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నవంబర్ 16 తెలంగాణ పత్రిక**



చిల్కానగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఉద్యమకారులు కార్యకర్తలు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని వారి నివాసం లో ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసారు అనంతరం చిల్కానగర్ డివిజన్ లోని పలు కాలనీలలోని సంక్షేమం అభివృద్ధి పార్టీ కార్యకలాపాలను వారి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది వారు సానుకూలంగా స్పందిస్తూ చిల్కానగర్ డివిజన్ ను అభివృద్ధిలో పథం లో మరింత ముందుకు నడిపిస్తానని కాలనీల్లో ఎలాంటి అసౌకర్యాలున్నా నా దృష్టికి తీసుకురావాలని వాటిని వెంటనే సాల్వ్ చేస్తానని మీరు నిత్యం ప్రజలతో మమేకం కావాలని డివిజన్ నాయకులకు ఆదేశించారు అలాగే చిల్కానగర్ డివిజన్ లో అతి త్వరలో పార్టీ నూతన అధ్యక్షుని కూడా ఎన్నుకుందామని అందరం కలసి పనిచేయాలని తెలియజేసారు. ఈ కార్యక్రమం లో చిల్కానగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఉద్యమకారులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆధునిక యంత్రాలతో వ్యవసాయం మరింత లాభసాటి..ప్రణవ్..

**-డ్రోన్ స్ప్రే పై రైతులకు అవగాహన కల్పించాలి.**
**-కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం.**





**హుజురాబాద్ నవంబర్ 16 (తెలంగాణ పత్రిక)**

ఆధునిక కాలంలో రైతులకు డ్రోన్ స్ప్రే పై అవగాహన కల్పించి,వ్యవసాయాన్ని మరింత లాభసాటిగా తీర్చిదిద్దాలని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.ఆదివారం రోజున జమ్మికుంట పట్టణంలోని డ్రోన్ స్ప్రే నూతన కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా డ్రోన్ స్ప్రే వలన కలిగే లాభాలు,రైతుకు ఏ విధంగా వీటి వాడకం వల్ల ఉపయోగం కలుగుతుందో తెలియజేయాలని నిర్వహకుణ్ణి కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని,ఇలాంటి ఆధునిక యంత్రాలతో రైతులకు మరింత లాభసాటిగా చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# రన్ ఫర్ సోషల్ జస్టిస్

**-బీసీలకు విద్య ఉద్యోగాలలో రాజకీయాలలో 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని .**

**తెలంగాణ పత్రిక వలిగొండ మండలం నవంబరు 15.**



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం కేంద్రంలో. పొద్దున మార్నింగ్ వాకర్స్ తో వలిగొండ న్యూ బస్టాండ్ నుండి హైస్కూల్ వరకు మార్నింగ్ వాక్కు నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో బీసీ సంఘం మండల అధ్యక్షులు సాయిని యాదగిరి మాట్లాడుతూ. బీసీలకు విద్య ఉద్యోగ రాజకీయ రంగంలో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని ఇందుకోసం రాజ్యాంగాన్ని సవరించడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచడానికి తెలంగాణ రాష్ట్ర జేఏసీ ఇచ్చిన పిలుపుమేరకు వలిగొండ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో బీసీ సంఘం టౌన్ అధ్యక్షులు నానచర్ల రమేష్ బీసీ సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు పబ్బు సురేందర్ కాసుల వెంకటేశం పబ్బు వెంకటరమణ బత్తిని బిక్షపతి పబ్బు శివ మారగోని బాలయ్య కౌడి కృష్ణ మార్నింగ్ వాకర్స్ లో పాల్గొన్నారు.

# ములుకనూరు సహకార గ్రామీణ పరపతి సంఘం లో 72 వ అఖిల భారత సహకార వారోత్సవాలు

**భీమదేవరపల్లి మండల ప్రతినిధి: బుగ్గ సుధీర్ కుమార్, నవంబర్ 16 (తెలంగాణ పత్రిక)**



ప్రతి సంవత్సరం 14 నవంబర్ నుండి 20 నవంబర్ వరకు జరుపు కొను సహకార వారోత్సవాల్లో భాగంగా తేదీ:16-11-2025 ఆదివారం రోజున సంఘం హెడ్ ఆఫీస్ లో "సహకార సంఘాల ద్వారా గ్రామీణాభివృద్ధిని బలోపేతం చేయడం" మరియు "ప్రపంచ పోటీ శక్తికి అనుగుణంగా సహకార వ్యాపార నమూనాలలో ఆవిష్కరణ" అను అంశములపై వారోత్సవాలు జరుపుకోవడం జరిగింది . ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సంఘ అధ్యక్షులు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి, అతిథులుగా ఎల్ యాకుబ్ ప్రిన్సిపాల్ సహకార శిక్షణ కేంద్రం వరంగల్, శ్రీ నాగనారాయణ అసిస్టెంట్ రిజిస్టర్ లెక్చరర్ సహకార శిక్షణ కేంద్రం వరంగల్, శ్రీ అఫ్జల్ సీనియర్ ఇన్స్పెక్టర్ డి.సి.ఓ ఆఫీస్ హనుమకొండ, సంఘ జనరల్ మేనేజర్ రామ్ రెడ్డి సంఘ కార్యవర్గ సభ్యులు, అడహక్ కమిటీ సభ్యులు, సంఘ సభ్యులు మరియు ఉద్యోగులు పాల్గొన్నారు.

# గ్రామాలలో జోరుగా బెల్ట్ షాపులు

**మద్యం మత్తులో యువత**
**సంబంధిత అధికారుల పర్యవేక్షణ కరువు**
గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 16



పల్లెలు భారతదేశానికి పట్టుకొమ్మలాంటివని పెద్దలు అంటుండేవారు కానీ నేడు మద్యం మత్తులో యువత తాగి ఊగుతుంటే గ్రామాలలో ఉన్న బెల్టు షాపులను నివారించడానికి ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం శోచనీయం.ఆర్థికంగా కుటుంబాలు నష్టపోయి చావు బతుకులతో కాలం గడుపుతున్న కుటుంబాలు ఎన్నో ఉన్నాయి సంపాదించిన దాంట్లో సగభాగం మద్యంకే ఖర్చు చేస్తున్న కుటుంబాలు అనేకం ఏ గ్రామంలో చూసిన ఊరికి 10 బెల్ట్ షాపులకు తగ్గకుండా సూర్యోదయం కాకముందే మొదలు కొంటే సూర్యాస్తమయినా గాని వదలని మందుబాబులు ఇంత జరుగుతున్న సంబంధిత అధికారులు ఏనాడు ఏ గ్రామాన్ని సందర్శించిన దాఖలు లేవని ప్రజలు వాపోతున్నారు,ఇప్పటికైనా బెల్ట్ షాపులను తొలగించి గ్రామాలలో ఉన్న యువతకు విముక్తి కల్పించాలని ఆయా బాధిత కుటుంబాల సభ్యులు కోరుకుంటున్నారు.

# కొడిమ్యాలలో జాతీయ పత్రిక దినోత్సవ వేడుకలు

**టి యూ డబ్ల్యూ జే హెచ్-143 మండల అధ్యక్షుడు మహిపాల్**
కొడిమ్యాల, అక్టోబర్ 16: తెలంగాణ పత్రిక.



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని టీయూడబ్ల్యూజే హెచ్-143 ప్రెస్ క్లబ్ కార్యాలయంలో అధ్యక్షుడు కొలకాని మహిపాల్ ఆధ్వర్యంలో జాతీయ పత్రిక దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సభ్యులు ఆనందాన్ని పంచుకున్నారు.కార్యక్రమానికి హాజరైన జిల్లా ప్రధాన కార్యదర్శి అడ్లగట్ట గంగాధర్ మాట్లాడుతూ, జర్నలిస్టుల అభ్యున్నతికి యూనియన్ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని, యూనియన్ బలోపేతానికి ప్రతి సభ్యుడు సక్రమంగా సహకరించాలని తెలిపారు.అనంతరం మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కొలకాని మహిపాల్ మాట్లాడుతూ,అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డులు, రైల్వే పాసులు అందుబాటులోకి రావాలన్న విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు బూర్ల రమేష్,సభ్యులు కొల్లూరి రవి, ఎండి రఫీ, బర్ల నరేష్, కొండూరి సురేష్, గుండు రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డిలో ఆకట్టుకున్న ఉర్దూ కవి సమ్మేళనం

సంగారెడ్డి నవంబర్ 16 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి..



సంగారెడ్డి పట్టణంలో కొత్త బస్టాండ్ సమీపంలోని సిటీ ఆడిటోరియంలో ఆదివారం ఉర్దూ కవి సమ్మేళనం జరిగినది. రాష్ట్రం నలుమూలల నుండి వచ్చిన ఉర్దూ కవులు తమ కవితలను ప్రదర్శించారు. ఈ యొక్క కార్యక్రమం లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జగ్గారెడ్డి, కవుల ప్రతిభను ప్రశంసించారు. కవులల్లో ఇంత ఔన్నత్యం ఉన్నదంటే ఉర్దూ కవులు కూడా చాలా సమ్మేళనాలు చేయడం అదృష్టంగా భావిస్తున్నానని ఆయన తెలిపారు ఈ కార్యక్రమం సమ్మేళనం ఉర్దూ కవులు ఎంత బాగా ఆకట్టుకునేలా సమ్మేళనాలు చేయడం సంతోషకరమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి సంతోష్ కుమార్, మాజీ కౌన్సిలర్ షఫీ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బి ఆర్ ఎస్ పార్టీ చర్లపల్లి డివిజన్ అధ్యక్షుడు గా నేమూరీ మహేష్ గౌడ్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నవంబర్ 16 తెలంగాణ పత్రిక



చర్లపల్లి డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు గా నేమూరీ మహేష్ గౌడ్ ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది.చర్లపల్లి డివిజన్ పరిధిలోని చక్రిపురం సిరి గార్డెన్ లో జరిగిన సమావేశంలో బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తల సమక్షం లో ప్రకటించడం జరిగిందీ.

# సమాజ చైతన్యాని కి కమ్మ కులస్తులు బాసటగా నిలవాలి

**-కోదాడ ప్రాంత అభివృద్ధికి సహకారం అందిస్తాం తుమ్మల యుగంధర్, మాజీ ఎమ్మెల్సీ తొండపు దశరథ జనార్ధన్**
**-ఘనంగా కాకతీయ కమ్మ సంక్షేమ సంఘ కార్తీక మాస వనభోజనాలు**
**-వనభోజనాలకు తరలివచ్చిన వేలాదిమంది కమ్మ కులస్తులు**
కోదాడ : నవంబర్ 16 (తెలంగాణ పత్రిక)






సమాజ చైతన్యానికి కమ్మ కులస్తులు బాసటగా నిలవాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు తుమ్మల యుగంధర్, మాజీ ఎమ్మెల్సీ తొండాపు దశరథ జనార్దన్ రావులు అన్నారు. ఆదివారం కోదాడ మండల పరిధిలోని ద్వారకుంట ఇండస్ట్రియల్ ఎర్నేని బాబు మామిడి తోటలో కాకతీయ కమ్మ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్తీక మాస వనభోజన వేడుకల్లో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. కమ్మ కులస్తులు అన్ని రంగాల్లో రాణించి కమ్మ కులానికి వన్నె తేవాలన్నారు. అనాదిగా కమ్మ కులస్తులు సమాజంలో మార్గదర్శకంగా గౌరవ సూచకంగా వ్యవహరిస్తున్నారని అదే స్ఫూర్తిని భవిష్యత్ తరాలు కూడా పాటించాలన్నారు. కోదాడ ప్రాంతా అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానన్నారు. కార్తీక మాసంలో మహిళలు చేసిన నోములు, వ్రతాలు, ఉపవాసాల పుణ్యఫలాలు అందరికీ కలగాలన్నారు. వనభోజన మహోత్సవాలు కమ్మ కులస్తుల ఐక్యతకు సమానత్వానికి నెలవులన్నారు. ఉన్నత స్థానాల్లో ఉన్నవారు సామాజిక వర్గంలో ఉన్న నిరుపేదలకు విద్యా, వైద్య, ఉపాధి రంగాల్లో అవకాశాలు కల్పించాలన్నారు. ప్రతిభ కలిగిన పేద విద్యార్థులకు సహాయ సహకారాలు అందించాలన్నారు. కాకతీయ కమ్మ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎర్నేని బాబు మాట్లాడుతూ ప్రతి ఏడాది కాకతీయ కమ్మ సంక్షేమ సంఘం ఆధ్వర్యం లో కార్తీక మాస వనభోజనాలు నిర్వహిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. ఈ సందర్భంగా తొలుత గోపూజ, ఉసిరి చెట్టుకు పూజలు, శివలింగానికి పాలాభిషేకాలు కాకతీయ కమ్మ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎర్నేని బాబు ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. అనంతరం సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అతిథులను శాలువా మెమెంటోళ్ళతో ఘనంగా సత్కరించారు. అధ్యకుడు ఎర్నేని బాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కాకతీయ కమ్మ సంక్షేమ సంఘం ప్రతినిధులు మాజీ డిసిసిబి చైర్మన్ ముతవరపు పాండురంగారావు, డాక్టర్ సుబ్బారావు ,డాక్టర్ రామారావు డాక్టర్ లక్ష్మీప్రసాద్, డి.ఎస్.పి కృష్ణ ప్రసాద్ ముత్తినేని సైదేశ్వరరావు, తొండపు జగన్మోహన్రావు, తొండపు సతీష్, చుందూరు వెంకటేశ్వరరావు, మందలపు శేషు, నలజాల శ్రీనివాసరావు, దండా వీరభద్రం, సాదినేని అప్పారావు, సాతులూరి హనుమంతరావు, వేమూరి విద్యాసాగర్, పోటు కోటేశ్వరరావు, చిట్టి బాబు, సామినేని శ్రీనివాసరావు, కర్రీ సుబ్బారావు, ఉప్పగండ్ల శ్రీనివాస్, ముత్తవరపు హరిబాబు, పొందూరి రమేష్, కొడాలి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# అప్పుల బాధ తట్టుకోలేక కాంగ్రెస్ యువజన నాయకుడు ఆత్మహత్య

కామారెడ్డి ,నవంబర్ 16, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



ఆర్థిక ఇబ్బందులు, అప్పుల భారం తట్టుకోలేక, కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడిగా పనిచేస్తున్న యువనాయకుడు సతీష్ (29) గడ్డి మందు తాగి ఆత్మహత్యకు పాల్పడటం దేవయిపల్లి గ్రామంలో విషాదం నింపింది. అతని నిబద్ధత, పార్టీ పట్ల విశ్వాసాన్ని గుర్తించిన నాయకులు, కార్యకర్తలు సతీష్ మరణం పై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కామారెడ్డి జిల్లాదేవాయిపల్లి గ్రామానికి చెందిన సతీష్, స్థానికంగా కాంగ్రెస్ పార్టీ కార్యకలాపాలలో చురుకుగా పాల్గొంటూ యువతకు ఆదర్శంగా నిలిచారు. అయితే, గత కొంతకాలంగా అతను తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడని, ఈ అప్పుల ఒత్తిడిని తట్టుకోలేక, సతీష్ గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసుకున్నట్లు పోలీసులకు భార్య లావణ్య ఫిర్యాదు చేసినట్లు ఎస్సై నరేష్ తెలిపారు. ఆయన తెలిపిన కథనం ప్రకారం కుటుంబ సభ్యులు, స్థానికులు అతన్ని ఆసుపత్రికి తరలించినప్పటికీ, చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మృతి చెందారు. మృతుడి భర్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. రాజకీయాలకు అతీతంగా మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే మదన్‌మోహన్..(సతీష్ మృతి గురించి తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే మదన్‌మోహన్ వెంటనే దేవయిపల్లి గ్రామానికి చేరుకున్నారు. పార్టీలో సతీష్ సేవలను గుర్తుచేసుకుని, అతని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా, ఎమ్మెల్యే మదన్‌మోహన్ మానవత్వాన్ని చాటుకున్నారు. సాధారణంగా ముఖ్యనాయకులు ఇలాంటి సందర్భాల్లో హాజరవడం వరకే పరిమితమవుతారు. కానీ, ఎమ్మెల్యే మదన్‌మోహన్ మాత్రం సతీష్ పట్ల తమకున్న అభిమానాన్ని, పార్టీ కార్యకర్తల పట్ల తమకున్న బాధ్యతను నిరూపించుకున్నారు.

# లాటరీల పేరుతో ఆర్థిక మోసాలు చేస్తే కఠిన చర్యలు

**సూర్యాపేట ఎస్పీ నరసింహ**
సూర్యాపేట జిల్లా బ్యూరో, (తెలంగాణ పత్రిక) నవంబర్ 16



సూర్యాపేట జిల్లాలో స్థిరాస్తి లాటరీల పేరుతో జరుగుతున్న ఆర్థిక మోసాలను అరికట్టేందుకు పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటామని సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఆదివారం స్పష్టం చేశారు. ప్రజల కష్టార్జితమైన డబ్బును లక్ష్యంగా చేసుకుని కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు మరియు వ్యక్తులు కలిసి మోసపూరిత పద్ధతుల్లో లాటరీలు నిర్వహిస్తున్నట్లు దర్యాప్తులో బయటపడిందన్నారు.జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో "1000 కట్టు%-%ప్లాటుపట్టు" వంటి బ్యానర్లతో ప్రజల్లో ఆశలు రెచ్చగొట్టేలా లాటరీలు నిర్వహిస్తున్నారని ఎస్పీ తెలిపారు. భూములు, ప్లాట్లు, ప్లాట్ల పేరుతో లాటరీలు నిర్వహించడం పూర్తిగా చట్ట విరుద్ధమని స్పష్టం చేశారు.ఇటువంటి పథకాలు ఆర్థిక లాభం మాటల్లో పెట్టి అమాయకులను లక్ష్యంగా చేసుకునే నేరపూరిత కార్యక్రమాలని పేర్కొన్నారు.లాటరీల రూపంలో ఇలాంటి స్కీములు నడపడం చిన్నచిన్న మోసాలు కాదని, ఇవి పూర్తిగా వ్యవస్థీకృత ఆర్థిక నేరాలు అని ఎస్పీ అన్నారు. పోలీసులు ఇప్పటికే కొన్ని సంఘటనల్లో దర్యాప్తు చేపట్టి, బాధ్యత వహించిన వారిని పిలిపించి హెచ్చరించినట్లు వెల్లడించారు.చట్టం ప్రకారం లాటరీ పేరు పెట్టి భూములు లేదా ప్లాట్లు అమ్మడం తీవ్రమైన నేరం.ప్రజల డబ్బును మోసం చేసే చర్యలపై ఇకపై కఠిన వైఖరిని అవలంబిస్తామని ఎస్పీ స్పష్టం చేశారు. లాటరీలు నిర్వహిస్తూ ఏ వ్యక్తి ఆర్థిక లాభం పొందడానికి ప్రయత్నించినా, సంబంధిత వారికి కేసులు నమోదు చేసి జైలుకు పంపడం తప్పదని స్పష్టం చేశారు.అవసరమైతే ప్రత్యేక పోలీస్ బృందాలను కూడా రంగంలోకి దింపుతామని తెలిపారు.ప్లాట్ లాటరీలు, ఫ్లాట్ లాటరీలు, "చిన్న మొత్తంలో పెట్టి పెద్ద లాభం పొందండి" అనే ప్రయోగాలు అన్నీ మోసపూరితమేనని ప్రజలు గుర్తించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.ఇలాంటి లాటరీలలో డబ్బు పెట్టి మోసపోవద్దని, ఎక్కడైనా అనుమానాస్పద కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే దగ్గరలోని పోలీస్ స్టేషన్‌ను సమాచారం చేయాలని సూచించారు.లాటరీల రూపంలో జరుగుతున్న మోసాలను అరికట్టేందుకు పోలీస్ శాఖ ప్రజల్లో అవగాహన కార్యక్రమాలను చేపట్టనున్నట్లు ఎస్పీ తెలిపారు గ్రామ స్థాయిలో కూడా ఈ విషయంపై సమాచారం పంచేందుకు చర్యలు చేపడతామని పేర్కొన్నారు.

# ఘనంగా సామ రామిరెడ్డి కుమారుడు సూర్యప్రకాశ్ రెడ్డి వివాహ మహోత్సవం

**వివాహానికి హాజరైన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మరియు మాజీ జడ్పీ చైర్మన్ సందీప్ రెడ్డి మరియు ప్రముఖులు.**
తెలంగాణ పత్రిక వలిగొండ మండలం నవంబర్ 15.



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని ముద్దాపురం గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ సామరామిరెడ్డి కుమారుడు సూర్యప్రకాశ్ రెడ్డి వివాహము చిట్యాల మండల కేంద్రంలో బి.ఎన్.రెడ్డి1 ఫంక్షన్ హాలులో నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మరియు వలిగొండ మండల నాయకులు నూతి రమేష్ భారత రాజు నరసింహ గరిసె రవి పాశం సత్తిరెడ్డి బత్తిని సహదేవు యుగేందర్ రెడ్డి తుమ్మల శ్రీనివాస్ తుమ్మల సంతోష్ పలుసం సతీష్ గౌడ్ బద్దం సంజీవరెడ్డి కాసుల వెంకన్న పాలకూర్ల వెంకటేశం కొండూరు భాస్కర్ కొండూరు సాయి పులిపలుపుల రాములు గౌడ్ ఏర్పుల వెంకటేశం కాడిగళ్ళ రవి గాడి గళ్ళ లింగయ్య కట్ట సత్తయ్య చిట్టేడి జనార్దన్ రెడ్డి చిలుముల సత్తిరెడ్డి బత్తిని పాండు మరియు మండలం పరిధిలోని సామరామిరెడ్డి అభిమానులు కాంగ్రెస్ కార్యకర్తలు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించినారు.

# విద్య రంగంలో ఉన్న సమస్యలు పరిష్కరించాలి

**విద్య కాషాయీకరణకు వ్యతిరేకంగా ఉద్యమిద్దాం**
**తెలంగాణ ఉద్యమ నాయకులు రాయపూడి చిన్ని, టి పి టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు రామ నరసయ్య**
**కోదాడ : నవంబర్ 16 (తెలంగాణ పత్రిక)**

రాష్ట్రంలో విద్యారంగాన్ని పటిష్టం చేయకుండా విద్యార్థుల పట్ల వ్యతిరేకత భావంతో విద్యా వ్యతిరేక విధానాల అవలంబిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉద్యమించాలని తెలంగాణ ఉద్యమ నాయకులు రాయపూడి చిన్ని, టి పి టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు రామ నరసయ్య తెలిపారు. ఆదివారం కోదాడ పట్టణంలోని లాల్ బంగ్లాలో జరిగిన పిడిఎస్యు కోదాడ డివిజన్ 23వ మహాసభ సందర్భంగా వారు పాల్గొని మాట్లాడారు. పిడిఎస్యు మహాసభకు ముందుగా బిగిపిడికిలి జెండాను జిల్లా అధ్యక్షులు పుల్లూరి సింహాద్రి ఎగరవేసి మహాసభలను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా మహాసభ కు ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాయపూడి చిన్ని, రామ నర్సయ్య లు మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థి వ్యతిరేక విధానాల అవలంబిస్తూ ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేయడానికి కుట్రలు పన్నుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. జార్జిరెడ్డి, జంపాల, శ్రీపాద శ్రీహరి, కోలాశంకర్




లాంటి ఎందరో అమరవీరులు అందించిన స్ఫూర్తితో గత 50 సంవత్సరాలుగా విద్యారంగ సమస్యలపై ఉద్యమిస్తున్న విద్యార్థి సంఘం పిడిఎస్యు అని కొనియాడారు. రాష్ట్రంలో విద్యారంగం పట్ల నిర్లక్ష్య భావంతో పరిపాలన కొనసాగిస్తూ, ఈ ప్రభుత్వం ఆలంబిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలపై విద్యార్థులు ఐక్యంగా ఉద్యమించి సమస్యలు పరిష్కరించుకోవాలని పిలుపునిచ్చారు. రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చేముందు విద్యారంగంలో ఉన్న సమస్యలు పరిష్కరించడంలో ప్రధాన పాత్ర పోషిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యార్థుల గురించి పట్టించుకునే పరిస్థితి లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలోని బిజెపి



ప్రభుత్వం విద్యా కాషాయకరణ పెంచి పోషిస్తూ విద్యార్థుల మెదళ్లను మతోన్మాదం వైపు మళ్లించే ప్రయత్నం చేస్తుందని వారు అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జాతీయ విద్యా విధానానికి వ్యతిరేకంగా ఉద్యమించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ మహాసభలో పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలేబోయిన కిరణ్ కుమార్, జిల్లా అధ్యక్షులు పుల్లూరి సింహాద్రి, ఉపాధ్యక్షులు భరత్ పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి పులి రాఖి, ఉమేష్, సాయి, గణేష్, విష్ణు, వీరబాబు, సిద్ధార్థ, సాయి చరణ్, శ్రీమంత్, మణి తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు 42శాతం రిజర్వేషన్ లపై కేంద్ర ప్రభుత్వము పార్లమెంట్లో బిల్లు పెట్టి ఆమోదం పొందిన చర్యలు తీసుకోవాలి

**బీసీ 42శాతం రిజర్వేషన్ లకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది .... ఎమ్మెల్సీ శంకర్ నాయక్**
**మిర్యాలగూడ ప్రతినిధి//నవంబర్ 16:(తెలంగాణ పత్రిక):-**

బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించే విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి వున్నదని కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు గల్లీ నుండి ఢిల్లీ వరకు ఉద్యమాన్ని చేపట్టి ప్రజలను చైతన్యపరిచి రిజర్వేషన్ సాధించుకోవాల్సిన అవసరం బీసీ నాయకులపై ఉందని శాసన మండలి సభ్యులు, డీసీసీ అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్ అన్నారు. రిజర్వేషన్ సాధన కోసం బీసీ జేఏసీ ఇచ్చిన పిలుపు మేరకు బీసీ నాయకులు తిరుమలగిరి అశోక్ ఆధ్వర్యంలో స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శంకర్ నాయక్ ఆ దీక్షలో పాల్గొని వారికి మద్దతు తెలుపుతూ అనంతరం వారు మాట్లాడుతూ బీసీ లకు రిజర్వేషన్ పెంపు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం శాసనసభ, మండలిలో తీర్మానం చేసిందని కేంద్ర ప్రభుత్వానికి బిల్లు కాపీ పంపడం జరిగిందని



చెప్పారు. బిల్లు అమలు పరచకుండా గవర్నర్ వద్ద బిల్లును పెండింగ్ లో పెట్టించింది కేంద్ర ప్రభుత్వమని తెలిపారు. ప్రతి బీసీ బిడ్డ బిల్లు అమలు కోసం ఉద్యమం చేపట్టి బీజేపీ నాయకులపై ఒత్తిడి తేవాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి పార్లమెంట్ లో బిల్లు పెట్టి ఆమోదం పొందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. బిల్లు ఆమోదం పొందే వరకు బీసీ నాయకులు సమరశీల పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పగిడి రామలింగయ్య యాదవ్ మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వ రెండు నాలుకలా దొరణి అవలంబిస్తుందని అందువలన బీసీలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని పేర్కొన్నారు. బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్ మాట్లాడుతూ జనాభా దమాషా ప్రకారం బీసీలకు రిజర్వేషన్ పెంచాలని కోరారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు అమలు పరిచే విషయంలో ఏర్పడని ఆటంకం బీసీ రిజర్వేషన్లు అమలుపరిచే విషయంలో ఆటంక పరచడం తగదన్నారు. బీసీ సంఘం నాయకులు తమ్ముడబోయిన అర్జున్ మాట్లాడుతూ రిజర్వేషన్ అమల పరిచే వరకు ఉద్యమం ఆగదన్నారు. కేంద్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ పెంచే విషయంలో తగిన చర్యలు తీసుకోకపోతే ఉద్యమం మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# హలో కామ్రేడ్ చలో ఖమ్మం

**తెలంగాణ పత్రిక వలిగొండ మండలం నవంబర్ 15.**

భారత కమ్యూనిస్టు పార్టీ వలిగొండ మండల కౌన్సిల్ సమావేశం ఎల్లంకి మహేష్ అధ్యక్షన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ యానాల దామోదర్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు భారత్ గడ్డ పై సిపిఐ భారత్ కమ్యూనిస్ట్ పార్టీ (100)వంద సంవత్సరంములు నిండి (101) నూట ఒక్కటివ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న సందర్భము డిసెంబర్ 26న ఖమ్మం నడిబొడ్డున జరుగు శత జయంతి ఉత్సవాల ముగింపు సభకు మన పార్టీ సభ్యులంతా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. 1925 డిసెంబర్ న అభర్భవించిన భారత కమ్యూనిస్టు పార్టీ భారతదేశానికి సంపూర్ణ స్వతంత్రం కావాలని గర్జించి బ్రిటిష్ వారి నుండి మన దేశ విముక్తి కోసం రాజీలేని పోరాటాలు జరిపింది ,ఆనాడు నిషేధం విధించింది కాన్పూర్ విరోట్ పెషధర్ కేసులు పెట్టి




నాయకులను జైళ్ళులలో నిర్బంధించారు, అయినప్పటికీ అన్ని వర్గాల ప్రజలను చైతన్య పరిచి ప్రజాసంఘాలను నిర్మించి దేశ విముక్తి కొరకు పోరాటం చేసింది తదనంతరము భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి, నిజాంను గద్దె దించటానికి జరిగిన తెలంగాణ రైతంగ సాయుధ పోరాటంలో 4500మంది అమరులైన అదరక బెదరక పోరాటం చేసి నిజం నవాబును ప్రారదోలి 10 లక్షల భూమిని పంచి, 3000 గ్రామాలను విముక్తి చేసిన ఘన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీది "గరీబ్ హటావో " అని చెప్పి బ్యాంకులను చేసిన ఘన చరిత్ర కలిగిన పార్టీ సిపిఐది, ఈనెల 21న నల్గొండకు వచ్చి బస్సు జాతాను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు... ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బోడ సుదర్శన్ మండల కార్యదర్శి సలిగంజి వీరస్వామి సహాయ కార్యదర్శి ఎలంక మహేష్ సిపిఐ సీనియర్ నాయకులు ఎలగందుల అంజయ్య పోలేపాక యాదయ్య వలిగొండ పట్టణ కార్యదర్శి సలిబద్రి రవీందర్ బాలగోని సత్యనారాయణ నరిగే యాదయ్య కట్ల యాదగిరి బోడిగే సుదర్శన్ సుద్దాల సాయికుమార్ మేడి దేవేందర్ మారోజు నరసింహ చారి కోయగూరి రాములయ్య సలిగంజి కృష్ణ కుమార్ పోషణ పోయిన బొందయ్య తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణ నిధి డిపాజిట్లు చేయండి అత్యధిక వడ్డీని పొందండి

**బంగారంపై ఒక గ్రామ కు 7400 రుణాలు ఇస్తామని**
**రెండు లక్షల వరకు ఇన్సోసిస్ ఉంటుందని**
**డిపాజిట్లకు నవంబర్ 31 చివరి అవకాశం**
**డిసిసిబి బ్యాంకు మేనేజర్ రవీందర్**
**వెల్దుర్తిమండల ప్రతినిధి,నవంబర్,16 (తెలంగాణ పత్రిక):**



స్వర్ణ నిధి డిపాజిట్లు డిపాజిట్లు చేయండి అత్యధిక వడ్డీ రాయితీ పొందండి అని డిసిసిబి బ్యాంక్ మేనేజర్ రవీందర్ బ్యాంకు ఖాతాదారులకు పిలుపునిచ్చారు ఈ డిపాజిట్ 444 రోజులకు గాను 500 నుండి పదివేల వరకు డిపాజిట్లు చేసి అత్యధిక వడ్డీ రాయితీలను పొందే అవకాశం ఉందన్నారు బ్యాంకు ద్వారా ఆర్డి రికరింగ్ డిపాజిట్ ద్వారా స్కీం లో చేరాలన్నారు 20 436 పి ఎం ఎస్ ఎస్ వై పి పీఎం జేజే వై స్కీం ల ద్వారా రెండు లక్షల వరకు ఇన్సోసిస్ ఉందని ఖాతా ద్వారా డిపాజిట్ నవంబర్ 31 వరకు చివరి అవకాశం ఉందన్నారు మరియు బ్యాంకు ద్వారా వ్యవసాయ వ్యవసాయయేతర చిన్న తరహా రుణాలు గృహ రుణాలు ఎస్హెచ్ లోన్స్ పీఎం ఈజీజీ బ్యాంకు ద్వారా రుణాలు ఇవ్వడం జరుగుతుందన్నారు బ్యాంకు ద్వారా యూపీఐ ఫోన్ పే గూగుల్ పే ఆర్ టి జి ఎస్ వసతులు ఉన్నాయన్నారు ఈ అవకాశాలు బ్యాంకు ఖాతాదారులు కొత్తగా డిపాజిట్ చేసే వినియోగదారులు వినియోగించుకోవాలన్నారు పూర్తి వివరాల కోసం బ్యాంకు సిబ్బందిని సంప్రదించాలన్నారు అలాగే బంగారంపై ఒక గ్రాముకు 7400 రుణం ఇస్తామని తెలిపారు ఈనెల 18న ఉప్పులింగాపూర్ లో స్వర్ణ నిధి డిపాజిట్ల అవగాహన జరుగుతుందన్నారు ఈ కార్యక్రమానికి ఖాతాదారులు కొత్తగా డిపాజిట్లు చేయదలచుకున్న ప్రతి ఒక్కరు పాల్గొనాలని డిసిసిబి మేనేజర్ రవీందర్ కోరారు.

## వీణవంక పోలీసుల మెరుపు దాడి..7 ఇసుక ట్రాక్టర్ల పట్టివేత..

**వీణవంక ఎస్సై ఆవుల తిరుపతి..**
**వీణవంక ప్రతినిధి, నవంబర్ 16 ( తెలంగాణ పత్రిక).**



ఆదివారం తెల్లవారుజామున వీణవంక ఎస్సై ఆవుల తిరుపతి, హెడ్ కానిస్టేబుల్ అశోక్, కానిస్టేబుల్స్ వినీత్, దినేష్ లు కలిసి అక్రమంగా మానేరు నది నుండి ఇసుక తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లపై మెరుపు దాడి చేసి కొండపాక, పోతిరెడ్డిపల్లి కి చెందిన (07) ఇసుక ట్రాక్టర్లు పట్టుకుని పోలీస్ స్టేషన్ కి తరలించి కేసు నమోదు చేయడం జరిగిందని, వీణవంక ఎస్సై ఆవుల తిరుపతి తెలిపారు.

## నూతన దేవాలయాల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం

**-ఇసుక బావి మల్లన్న దేవాలయం ఆవరణలో నూతన గదుల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జి.ఎం.ఆర్**
**పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 16 తెలంగాణ పత్రిక**



నూతన దేవాలయాల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్చెరువు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ఆదివారం ఉదయం అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని బీరంగూడ ఇసుక బావిలో గల శ్రీ భ్రమరాంబ మల్లికార్జున మల్లన్న స్వామి దేవాలయం ఆవరణలో నూతనంగా నిర్మించ తలపెట్టిన గదులు మరియు షెడ్ నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, తులసి రెడ్డి, దామోదర్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఇంటూరి వారి ఓణి అలంకరణ వేడుకలకు హాజరైన మాజీ ఎమ్మెల్యేలు కందాళ మరియు సండ్ర

**(తెలంగాణ పత్రిక) నవంబర్ 16 కూసుమంచి**



ఖమ్మం ఫంక్షన్హాల్ నందు ఇంటూరి హరీష్ -కరుణ కుమార్తె ఏక్ష శ్రీ ఓనీ అలంకరణ ఫంక్షన్ హాజరై చిన్నారిని ఆశీర్వదించాన పాలేరు మాజీ శాసనసభ్యులు కందాల ఉపేందర్ రెడ్డి సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి డైరెక్టర్ ఇంటూరి శేఖర్ కూసుమంచి మండల ప్రధాన కార్యదర్శి ఆసిఫ్ పాషా నెలకొండపల్లి మండల పార్టీ అధ్యక్షులు వున్నం బ్రహ్మయ్య , మాజీ సర్పంచ్ బానోత్ కిషన్ నాయక్, కొప్పుల ఉపేందర్ రెడ్డి, సంకీర్తన్ రెడ్డి సోషల్ మీడియా అధ్యక్షుడు వడ్యా బాలకృష్ణ స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నరేంద్ర మోదీ నాయకత్వంలోనే దేశాభివృద్ధి సాధ్యం : గోదావరి అంజిరెడ్డి

**బొల్లారంలో బీజేపీలో భారీ చేరికలు**
**పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 16 తెలంగాణ పత్రిక**



బొల్లారం మున్సిపాలిటీలో బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన చేరికల కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో యువత బీజేపీలో చేరింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన బీజేపీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి నూతన కార్యకర్తలకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. దేశ ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో జరుగుతున్న అభివృద్ధి, సింగారెడ్డిలో స్థానికంగా జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు యువతను బీజేపీ వైపు ఆకర్షిస్తున్నాయని ఆమె తెలిపారు. 13వ వార్డు పాతబస్తీ, పెద్దమ్మగుడి ప్రాంతాలకు చెందిన 30 మంది యువత, 14వ వార్డులో సమీర్ ఆధ్వర్యంలో 50 మంది యువకులు బీజేపీ సిద్ధాంతాలకు ఆకర్షితులై కిషోర్ చారి నాయకత్వంలో పార్టీకి చేరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు భరత్ చారి, రవీందర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ అఖిల్, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు అరుణ్, బన్నీ, విష్ణు చారి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీటీసీ రామిరెడ్డి కుటుంబ సభ్యులును పరామర్శించిన మంత్రి పొంగిలేటి మరియు ఎమ్మెల్యే జారె

**అశ్వరావుపేట ఆర్ సి, నవంబర్ 16, తెలంగాణ పత్రిక.**



అశ్వరావుపేట నియోజకవర్గంలో అన్నపురెడ్డిపల్లి మండలం రాజాపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మాజీ ఎంపీటీసీ రామిరెడ్డి తమ్ముడు మాల్లారెడ్డి ఇటీవలే మరణించగా రాష్ట మంత్రివర్యులు పొంటిలేటి శ్రీనివాసరెడ్డి తో కలిసి చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించి కుటుంబ సభ్యలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసిన ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఈ కార్యక్రమాలలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ సబ్ జూనియర్ ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్‌లో రన్నరప్

-అండర్-14 జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించిన అక్షజ్ కంటిపూడి అభినందన
-పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ సన్మానం

పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 16 తెలంగాణ పత్రిక



సంగారెడ్డి జిల్లా పటాన్చెరు డివిజన్ సింఫనీ కాలనీకి చెందిన ప్రతిభావంతుడు మాస్టర్ అక్షజ్ కంటిపూడి జాతీయ సబ్ జూనియర్ ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్‌లో తెలంగాణ తరపున అండర్-14 జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించి, జట్టును టియర్-2 రన్నరప్‌గా నిలబెట్టాడు. ఈ సందర్భంగా పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ గారు అక్షజ్‌ను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ విజయం చిన్న వయసులోనే అరుదైన నాయకత్వ నైపుణ్యాలను ప్రదర్శించిన అక్షజ్ కఠోర శ్రమకు నిదర్శనమని ఆయన అభినందించారు. క్రమశిక్షణ, నిరంతర ప్రాక్టీస్ ద్వారా సాధించిన ఈ విజయంతో అక్షజ్ పటాన్చెరుకు గర్వకారణమయ్యాడని తెలిపారు. అక్షజ్ సాధన వెనుక అతని తల్లిదండ్రులు హరి, రేఖ కంటిపూడి గారి ప్రోత్సాహం ఎంతో కీలకమని కార్పొరేటర్ కొనియాడారు. పిల్లల్లో ఉన్న ఆసక్తిని గుర్తించి దాన్ని పెంపొందించడంలో తల్లిదండ్రుల పాత్ర అత్యంత ముఖ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్విన్ కాలనీ ప్రెసిడెంట్ సత్యనారాయణ, అక్షజ్ తల్లిదండ్రులు హరి-రేఖ కంటిపూడి, శ్రీనివాస్ చింత్యాల తదితరులు పాల్గొన్నారు.

## నూతన గృహ ప్రవేశం-టీ స్టాల్ ప్రారంభోత్సవాలలో పాల్గొన్న

బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు కొంగర రవికుమార్

పరకాల నవంబర్ 16 తెలంగాణపత్రిక



గీసుగొండ మండల కేంద్రంలో బీజేపీ గీసుగొండ మండలఉపాధ్యక్షురాలు కత్తి హేమలత-వెంకటేశ్వర్లు దంపతుల నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి హాజరై వారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. అదే విధంగా, గంగదేవిపల్లి గ్రామానికి చెందిన గొనే బిందు-శ్యామ్ దంపతులు నూతనంగా ప్రారంభించిన 'టీ వనం' టీ స్టాల్ ప్రారంభోత్సవంలో పాల్గొని, వారి కొత్త వ్యాపారం అభివృద్ధి చెందాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో మండల ప్రధాన కార్యదర్శి సల్ల రాజు, కందికొండ ప్రదీప్, అసెంబ్లీ కన్వీనర్ ముల్క ప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు అల్లం కేదారి, మండల కార్యదర్శి మర్రి కుమార్, వటుకుల గోపి, కోట అనిల్, చాపర్తి నవీన్, పాకనటి శ్రీకాంత్, బీజేవైఎం మండల అధ్యక్షుడు అడువాలా అఖిల్, మడిశెట్టి రాము, సల్ల రమేష్, గడ్డమీడి బాలరాజు, గొనే ఐలయ్య, సింగిరెడ్డి అనిల్, పెండ్లి శశాంక్, సల్ల సంబరాజు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బడుల్లో టాయిలెట్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్సీ వినతి కేంద్ర మంత్రి సావిత్రి ఠాకూర్‌ను కలిసి వినతిపత్రం అందజేత



పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 16 తెలంగాణ పత్రిక

రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో టాయిలెట్లు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, స్వచ్ విద్యాలయ మిషన్ కింద టాయిలెట్ నిర్మాణాలకు నిధులు ఇవ్వాలని కేంద్ర మంత్రి సావిత్రి ఠాకూర్‌ను ఎమ్మెల్సీ అంజిరెడ్డి కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూపలుచోట్ల మరుగుదొడ్లు శిథిలావస్థలో ఉన్నాయని, కొన్నిచోట్ల పూర్తిగా లేవని తెలిపారు. టాయిలెట్లు లేక బయటకు వెళ్తే చిన్నారులు పాము కాట్లకు గురవుతున్న సంఘటనలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ముఖ్యంగా పేద కుటుంబాల ఆడపిల్లలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ప్రతి పాఠశాలలో సామూహిక మరుగుదొడ్ల ఏర్పాటు అత్యవసరమని, దానికై కేంద్రం తక్షణ నిధులు కేటాయించాలని కోరినట్లు ఎమ్మెల్సీ తెలిపారు. తమ వినతిపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించినట్లు ప్రకటించారు.

# కామారెడ్డిసెంట్రల్ లైటింగ్ పునరుద్ధరణకు స్పందించిన కలెక్టర్ కు అభినందనలు

సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్

కామారెడ్డి, నవంబర్, 16( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ నుండి అటు నరసన్నపల్లి వరకు ఇటు టేక్రియాల్ వరకు సెంట్రల్ లైటింగ్ కామారెడ్డి పట్టణ వీధిలైట్ల కొరకు సోమవారం ప్రజావాణిలో కలెక్టర్ కి సిపిఎం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మెమోరాండం ఇవ్వడం జరిగిందని తెలిపారు స్పందించిన కలెక్టర్ వెంటనే మున్సిపల్ కమిషనర్ను పిలిపించి సమస్య పరిష్కారం కోసం ప్రయత్నం చేశారని దాంట్లో భాగంగానే సెంట్రల్ లైటింగ్ మరియు కామారెడ్డి పట్టణంలోనీ స్ట్రీట్ లైట్లకు సంబంధించి ఒక్క పోల్ కూడా బల్బు లేకుండా ఉండకూడదని కలెక్టర్ సూచన చేయడంతో మున్సిపల్ కమిషనర్ అలాగే మున్సిపల్ డిఈ మొత్తం కూడా సెంట్రల్ లైటింగ్ అలాగే స్ట్రీట్ లైట్లు సర్వే చేయించి ఎస్టిమేషన్ తయారు చేయించారని



కామారెడ్డి పట్టణానికి మొత్తం కరెంటు వెలుతురు ఇవ్వడానికి అయ్యే ఖర్చు 80 లక్షలు గా తయారు చేశారని తెలిపారు ఇట్టి ఎస్టిమేషన్ను కలెక్టర్ వెంటనే అప్రూవల్ ఇచ్చి కామారెడ్డి పట్టణ ప్రజలతోపాటు జిల్లా కేంద్రంకు వచ్చే ప్రజలకు అట్లాగే ఉదయమే లేసి డిగ్రీ కాలేజ్ గ్రౌండ్ నుండి హౌసింగ్ బోర్డ్ వరకు వాకింగ్ చేసే వాకర్స్కు అట్లాగే మహిళలకు పిల్లలకు అందరికీ ఉపయోగపడే నిర్ణయాన్ని వెంటనే తీసుకున్న జిల్లా కలెక్టర్ కి కామారెడ్డి పట్టణ ప్రజల తరఫున హౌసింగ్ బోర్డు ప్రజల తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నామని తెలిపారు కలెక్టర్ ఈ నిర్ణయం వల్ల కామారెడ్డి పట్టణం తోపాటు హైవే మీద ఉన్న హౌసింగ్ బోర్డ్ కాలనీ బృందావన్ కాలనీ జి ఆర్ కాలనీ కౌండిన్య కాలనీ వికాస్ నగర్ లక్ష్మీ నగర్ అలాగే కొత్త బస్టాండ్ ఏరియా మున్సిపల్ ఏరియా అన్ని కూడా వెలుగులతో నిండిపోతాయని తెలిపారు పట్టణంలో ఉన్న అనేక సమస్యలను కూడా కలెక్టర్ దృష్టికి తీసుకొస్తామని ఇలాగే పరిష్కారానికి మార్గం చూపించి ప్రజలకు సహకరించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ముదాం అరుణ్ కుమార్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ రేణుక, మోహన్ పటేల్, దశరథ్, సత్యం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడ మండల మోడల్ స్కూల్ లో విద్యార్థుల అరణ్యరోధన

కూరగాయల టెండర్ అయిపోయి పదిహేను రోజులు గడిచిన రీటెండర్ లకు పిలువని వైనం
గత 15 రోజుల నుండి ఏకలవ్య పాఠశాలలో ఉప్పు కారంతో కూడిన భోజనం
విద్యార్థుల తల్లిదండ్రులు నిలదీస్తున్న మౌనం వీడని పాఠశాల యాజమాన్యం

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- నవంబర్ 16. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-





మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండలం ఏకలవ్య మోడల్ పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థుల అవస్థలు. గత నాలుగు రోజుల నుండి ఏకలవ్య పాఠశాలలో ఉప్పు కారంతో కూడిన భోజనం తిని, కడుపులో మంటతో పిల్లలు నానావస్థలు పడుతున్నారు. పాఠశాలకు కూరగాయల పంపిణీ టెండర్ అయిపోయి 15 రోజులు గడిచినప్పటి నుండి నేటి వరకు టెండర్లకు పిలవకుండా తాచ్చారం చేస్తూ... కూరగాయలు తెప్పించకుండా, అందుబాటులో ఉన్న ఎల్లిపాయ కారంతోనే భోజనం పెట్టి చేతులు దులుపుకుంటున్నారు. ఈ పాఠశాల అడవి ప్రాంతంలో ఉండటంవల్ల పిల్లలు బయటకు రాలేక! ఎవరికి చెప్పుకోలేక? తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు. నిన్న జరిగిన పేరెంట్స్ కమిటీ సమావేశంలో విద్యార్థినీ, విద్యార్థుల తల్లిదండ్రులు నిలదీసినప్పటికీ పాఠశాల యాజమాన్యం మౌనంతో ఉండడం చర్చనీయాంశంగా మారింది. చివరికి ఈరోజు పేరెంట్స్ కమిటీ సభ్యులు వస్తున్నారని గుడ్డుతో కూడిన భోజనం పెట్టడంతో, ఆ భోజనంలోనే పురుగులు రావడంతో పేరెంట్స్ వాళ్లు కూడా అట్టి భోజనాన్ని బయటపడేసి, ఉపాధ్యాయులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది ఇలా ఉండగా ఏకలవ్య స్కూలు ఇంగ్లీష్ మీడియం అయినప్పటికీ, ఉత్తర భారతదేశం నుండి వచ్చిన ఉపాధ్యాయులు పూర్తిగా హిందీలోనే బోధిస్తున్నారని, ఈ భాష ఈ ప్రాంత విద్యార్థులకు అర్థం కాకపోవడంతో, విద్యార్థులు చదువులు అప్పటికంటే ఇప్పుడే చాలా వెనుకబడి ఉన్నారని విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఉదయం ఎనిమిది గంటలకు వచ్చిన ఉపాధ్యాయులు, మధ్యాహ్నం ఒంటిగంట వరకే ఉండి ప్రభుత్వం వాళ్లకు కల్పించిన క్వార్టర్స్ లోకి వెళ్లిపోయి, మళ్లీ పిల్లల ముఖం చూసిన సందర్భాలు లేవంటే? లేవు!. మరుసటి రోజు ఉదయం ఎనిమిది గంటలకు మాత్రమే ఉపాధ్యాయులు తరగతి గదులకు ప్రత్యక్ష మౌతున్నారని, అసలు పాఠశాలలో విద్యార్థులు ఏం చేస్తున్నారు, ఎలా ఉన్నారని కూడా పట్టించుకోవడం లేదని పేరెంట్స్ కమిటీ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఏకలవ్య స్కూలుకు చైర్మన్ గా ఉన్న జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ తక్షణమే స్పందించి, పాఠశాల యాజమాన్యం పై కఠినమైన, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పేరెంట్స్ కమిటీ సభ్యులు ఆరోపిస్తున్నారు.

# కవ్వాల్ టైగర్ జోన్ పరిధిలో ఆగని వేగం, మరొక్క మూగజీవి బలి!

తెలంగాణ పత్రిక ప్రతినిధి జితేందర్ నవంబర్ 16:

టైగర్ జోన్ పరిధిలో పెంకి డ్రైవింగ్‌పై తీవ్ర ఆందోళన

మంచిర్యాల జిల్లా, జన్నారం మండలంలోని కవ్వాల్ టైగర్ రిజర్వ్ పరిధిలో వాహనదారుల అతివేగం మరో అమాయక మూగజీవి ప్రాణాన్ని బలిగొంది. పైన పంపిన ఫోటోలో కన్పిస్తున్నట్లుగా, అత్యంత వేగంగా వచ్చిన ఏదో ఒక వాహనం ఢీకొట్టడంతో, ఒక కోతి తీవ్ర రక్తస్రావమై రోడ్డుపైనే దుర్మరణం పాలైంది. ఈ విషాదకర ఘటన వన్యప్రాణుల సంరక్షణ పట్ల, ముఖ్యంగా సంరక్షిత అటవీ ప్రాంతాలలో వాహనదారుల నిర్లక్ష్యం పట్ల స్థానికులు, పర్యావరణ ప్రేమికులలో తీవ్ర ఆందోళన కలిగిస్తోంది.

అటవీ మార్గంలో అతివేగం... మృత్యుఘోష ?కవ్వాల్ టైగర్ రిజర్వ్ అనేది అంతరించిపోతున్న పులులు, ఇతర వన్యప్రాణులకు ఆవాసం. ఈ ప్రాంతంలో వాహనాలు నియంత్రిత వేగంతో (సాధారణంగా గంటకు 20 నుండి 30 కిలోమీటర్లు) వెళ్లడం తప్పనిసరి. జంతువులు తరచుగా రోడ్లను దాటే ప్రాంతాలలో ప్రత్యేకంగా బోర్డులు కూడా ఏర్పాటు చేస్తారు. అయినప్పటికీ, కొందరు వాహనదారులు ఈ నిబంధనలను బేఖాతరు చేస్తూ, ఇష్టానుసారం వేగంగా దూసుకుపోతున్నారు. దీని ఫలితంగా తరచుగా కోతులు, కుందేళ్లు, అడవి పందులు వంటి చిన్న జంతువులు ప్రమాదాల బారిన పడి చనిపోతున్నాయి. ఒక సంరక్షిత ప్రాంతంలోనే ఈ విధమైన మరణాలు సంభవిస్తుండటం అటవీ సంరక్షణ చర్యల అమలుపై ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి.

**అధికారులకి విజ్ఞప్తి, కఠిన చర్యలు అవసరం**

ఈ సంఘటన నేపథ్యంలో, అటవీ శాఖ అధికారులు మరియు పోలీసు శాఖ తక్షణమే కవ్వాల్ టైగర్ జోన్ పరిధిలోని రోడ్లపై వేగ నియంత్రణ చర్యలను కఠినంగా అమలు చేయాలని డిమాండ్లు వెల్లువెత్తుతున్నాయి. తనిఖీ కేంద్రాలు: ముఖ్యమైన పాయింట్ల వద్ద నిరంతర తనిఖీ కేంద్రాలను ఏర్పాటు చేయాలి. జరిమానాలు: అతివేగంతో వెళ్లే వాహనదారులపై వన్యప్రాణుల సంరక్షణ చట్టం కింద భారీ జరిమానాలు విధించాలి. అవగాహన: టైగర్



జోన్ మార్గంలో ప్రయాణించే వారికి వన్యప్రాణుల ప్రాముఖ్యతపై తప్పనిసరిగా అవగాహన కల్పించాలి. వన్యప్రాణులను కాపాడుకోవాల్సిన బాధ్యత కేవలం అటవీ శాఖదే కాదు, ప్రతి వాహనదారుడిది కూడా. డ్రైవర్లు తమ వేగాన్ని నియంత్రించుకొని, రోడ్డుపై కనిపించే ప్రతి మూగజీవి ఉనికిని గౌరవించాలని పర్యావరణ వేత్తలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# నేడు అక్రమ ఇసుక బహిరంగ వేలం పాట

తహశీల్దార్ గ్రేస్ బాయి

నార్సింగి నవంబర్ 16 తెలంగాణ పత్రిక

మెదక్ జిల్లా నార్సింగి మండల సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా మెదక్ మైన్స్ జియాలజీ సహాయక డైరెక్టర్ ఆదేశాల మేరకు మండల శివారులోని రైలు కట్ట దగ్గర మాడపురం ఇప్పల మడుల వద్ద అక్రమంగా ఇసుక డంప్ చేసి అమ్ముకుంటున్నారని చుట్టుపక్కల ప్రజలు రైతులు నుండి ఫిర్యాదు రావటం వలన ఈనెల 14వ తేదీన మండల తహశీల్దార్,పోలీస్ సిబ్బంది ఇసుక డంపు ఉన్న ప్రదేశంను సందర్శించగా సుమారు 15 ట్రాక్టర్ల ఇసుక నిల్వ ఉన్నది.ఇట్టి ఇసుక తహశీల్దార్



నార్సింగి మండల వారి సమక్షంలో పంచనామ నిర్వహించి అట్టి ఇసుకను ప్రభుత్వ అధికారులు స్వాధీన పరచుకోవడం జరిగినదిని కాబట్టి నార్సింగి మండల ప్రజలందరూ అక్రమంగా నిలువ ఉన్న ఇసుకను బహిరంగ వేలం పాట రేపు అనగా సోమవారం మధ్యాహ్నం1:30 నిమిషములకు నార్సింగి శివారులోని రైలు కట్ట దగ్గర్లోని మాడాపురం ఇప్పల మదుల వద్ద నిర్వహించనైనది ఇట్టి ఇసుక వేలంలో ఆసక్తి అన్న వారు ఎవరైనా పాల్గొనవచ్చని మండల తహసిల్దార్ గ్రేస్ బాయ్ తెలిపారు.

# నగరం నడిబొడ్డున విలువైన ప్రభుత్వ భూముల వేలాన్ని ఆపాలి

**ఎన్ హెచ్ ఆర్ సి. వరంగల్ జిల్లా అధ్యక్షులు మెరుగు రాంబాబు**

**ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధి నవంబర్ 16 తెలంగాణపత్రిక**

వరంగల్: మహానగరం అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు మంజూరు చేయలేని దుస్థితిలో ఉండడం మూలాన అభివృద్ధి పనుల పేరుతో కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (కుడా) నగరంలో భూముల అమ్మకం కోసం ప్రకటన విడుదల చేసిందని నిర్ణయాన్ని వెనుకకు తీసుకోవాలని ప్రభుత్వ భూములను కాపాడల్సిన బాధ్యత అధికారులదేనని జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) వరంగల్ జిల్లా అధ్యక్షులు మెరుగు రాంబాబు అన్నారు. ఈ మేరకు బాలసముద్రంలోని రెండెకరాల 34 గుంటల భూమిని వేలం వేసే ప్రకటన జారీ చేసింది. రూ. 85 కోట్ల ప్రాథమిక ధరతో వేలం నిర్వహించనున్నట్లు ప్రకటించారు. నగరం నడిబొడ్డున విలువైన ప్రభుత్వ భూమిని వేలం వేసేందుకు సిద్ధం కావడం పట్ల రాజకీయ పక్షాలు, ప్రజా సంఘాల నుంచి నిరసన వ్యక్తమవుతోంది. భవిష్యత్ అవసరాలకు



ఉపయోగపడే ఈ భూమిని తక్షణావసరం కోసం అమ్మకానికి సిద్ధంకావడం పట్ల విమర్శలు వ్యక్తమవుతున్నాయి. 'కుడా' తీరుపై ప్రజల నుంచి ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఆదాయం కావాలనుకుంటే ప్రభుత్వ భూములను అభివృద్ధి చేసి లీజుకు ఇవ్వడం ద్వారా, వ్యాపార సముదాయాలు, మల్టిప్లెక్స్ లను కట్టించి అద్దెకు ఇవ్వడం ద్వారా తన ఆదాయ మార్గాలను పెంచుకోవచ్చు. ఆదాయ మార్గాలు ఎన్నో ఉన్నప్పటికీ కానీ భవిష్యత్ తరాలకు ఉపయోగపడే నగర నడిబొడ్డున ఉన్నటువంటి విలువైన ప్రభుత్వ భూములను అమ్మడం ద్వారా నగరాన్ని అభివృద్ధి చేస్తామనడం ప్రస్తుతం ప్రజా సంపదగా ఉన్న ప్రధాన స్థలాలను విక్రయించి రానున్నకాలంలో ప్రజావసరాలు, ప్రభుత్వ అవసరాలకు స్థలం అవసరమైతే ఎక్కడి నుండి తెస్తారు. నగర అభివృద్ధికి నిధులు లేవని భూముల వేలానికి పూనుకోవడం సమంజసం కాదని ఆయన అన్నారు. ప్రభుత్వ భూములను రక్షించాల్సిన ప్రభుత్వమే ఇలాంటి వైఖరి తీసుకోవడం సరైన నిర్ణయం కాదని, దీనిపై ప్రభుత్వం పునరాలోచించాలని, లేని పక్షంలో న్యాయస్థానాలను ఆశ్రయిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్, ఉపాధ్యక్షులు సురేందర్, ఖిల్లా వరంగల్ మండల అధ్యక్షులు దిలీప్ కుమార్, దుగ్గొండి మండల అధ్యక్షులు వెంకటేశ్వర్లు, నల్లబెల్లి మండల అధ్యక్షులు మధుకర్, సోషల్ మీడియా కన్వీనర్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్-జర్నలిస్టుల మధ్య స్నేహపూర్వక క్రికెట్ మ్యాచ్

**విన్నర్ గా పోలీస్ జట్టు రన్నరఫ్ గా నిలిచిన జర్నలిస్ట్ జట్టులకు**

**జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ బహుమతులు అందించారు**

**మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా నరేష్ ఆర్ఎస్ఐ**

**వెల్దుర్తిమండల ప్రతినిధి,నవంబర్,16 (తెలంగాణ పత్రిక):**

ఈ రోజు మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, ఆధ్వర్యంలో జిల్లా పోలీసు సిబ్బంది జర్నలిస్టుల మధ్య స్నేహపూర్వక క్రికెట్ మ్యాచ్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెండు జట్లూ ఉత్సాహంతో పాల్గొని క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించాయి. మ్యాచ్ ప్రారంభానికి ముందుగా రెండు జట్లు గ్రౌండ్‌కు చేరుకున్నాయి. మొదట టాస్ గెలిచిన జర్నలిస్టుల జట్టు కెప్టెన్ నరేష్ బ్యాటింగ్ ఎంచుకున్నారు. ప్రతిభావంతమైన షాట్లతో జర్నలిస్టుల జట్టు 15.5 ఓవర్లలో 101 పరుగులు 10 వికెట్లు కోల్పోయారు. తదుపరి ఇన్నింగ్స్‌లో 102 పరుగుల లక్ష్య ఛేదనలో భాగంగా పోలీస్ జట్టు క్రమబద్ధంగా రన్స్ సాధిస్తూ ముందుకు సాగింది. 2 వికెట్లు మాత్రమే కోల్పోయి, 11.4 ఓవర్లలో లక్ష్యాన్ని చెదించగలిగింది. చివరి పరుగును స్వయంగా జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, చేసి





జట్టుకు విజయాన్ని అందించారు.
మ్యాచ్‌లో అత్యధిక పరుగులు చేసిన నరేష్ ఆర్ఎస్ఐ కి "మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్" బహుమతిని, రన్నరప్‌గా నిలిచిన జర్నలిస్టుల జట్టుకు, విన్నర్‌గా నిలిచిన పోలీస్ జట్టుకు జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు మెదక్ ఎమ్మెల్యే బహుమతులను అందజేశారు . జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడలు శారీరక ఆరోగ్యానికి, మానసిక ప్రశాంతతకు, జట్టు భావన అభివృద్ధికి ఎంతగానో దోహదపడతాయని అన్నారు. పోలీస్-మీడియా సంబంధాలు మరింత బలోపేతం కావడానికి ఇలాంటి స్నేహపూర్వక కార్యక్రమాలు కొనసాగుతాయని తెలిపారు. అదేవిధంగా భవిష్యత్తులో మెదక్ పోలీస్ కార్యాలయం ప్రాంగణంలో అత్యాధునిక ప్రమాణాలతో ఏర్పాటు చేస్తున్నా క్రికెట్ గ్రౌండ్ ను అతి త్వరలో ఒక అంతర్జాతీయ క్రికెట్ ప్లేయర్ తో ప్రారంభింప చేస్తామన్నారు. జిల్లా యువత కు ఉచిత క్రికెట్ కోచింగ్ క్యాంపు లు నిర్వహించే విధంగా కృషి చేస్తామన్నారు. భవిష్యత్తులో ఇలాంటి మరిన్ని స్నేహపూర్వహక మ్యాచ్ లు నిర్వహిస్తామని ఎస్పీ తెలిపారు. ఈ ఫ్రెండ్లీ మ్యాచ్ కార్యక్రమంలో మెదక్ అదనపు ఎస్పీ శ్రీ. ఎస్ మహేందర్, మెదక్ డియస్పి ప్రసన్న కుమార్, తూప్రాన్ డియస్పి నరేందర్ గౌడ్, ఏఆర్ డియస్పి రంగా నాయక్, సీఐ లు వెంకట రాజా గౌడ్, రాజా శేఖర్ రెడ్డి, జర్జ్, ఆర్ఐ లు శైలందర్, రామకృష్ణ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నరేష్ గౌడ్ జర్నలిస్ట్ మిత్రులు, పోలీస్ సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వి . మార్ట్ ను రిబ్బన్ కట్ చేసి ఓపెనింగ్ చేసిన మంత్రి దామోదర్ రాజనర్సింహ

**సంగారెడ్డి నవంబర్ 16(తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.....**

సంగారెడ్డి పట్టణంలో విమార్ట్ షాపులు కావడం సంతోషకరమని బైపాస్ రోడ్ లో తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ రిబ్బన్ కట్ చేసి ఓపెనింగ్ చేశారు. సంగారెడ్డిలో షాపింగ్ లు కావడం సంతోషకరమని ఆయన తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండేలా షాపులు పెట్టుకోవాలని ఆరోగ్యానికి హానికరం లేకుండా వస్తువులను పంపిణీ చేయాలని మంచి ప్రొడక్ట్స్ తెచ్చి అమ్ముకోవాలని ఆయన తెలియజేశారు. వి మార్ట్ యాజమాన్యం మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండేటట్లు వస్తువులను అమ్ముతామని ఎవరికీ ఇబ్బంది పడకుండా అన్ని విధాలా తక్కువ ధరలకు అమ్మే ఆలోచనతో మేము ఈ యొక్క కాలను






పెట్టామని సకాలంలో సంగారెడ్డి ప్రజలు లేదా చుట్టుపక్కల ప్రజలు వచ్చి అందుబాటులో ఉన్నటువంటి విమార్ట్ సందర్శించి తగిన వస్తువులు తీసుకొని గిఫ్ట్ లు కూడా తీసుకోవాలని వారు కోరారు. షాపు వచ్చినటువంటి అతిధులకు అందరికీ స్వీట్లు పంచిపెట్టారు. అనంతరం ప్రజలు కొనుగోలు చేయడం స్టార్ట్ చేయడం మూలంగా అందరూ బిజీగా అయిపోయి వి మార్ట్ షాప్ బిజీగా మారిపోయింది బైపాస్ లో ఉన్నటువంటి పెద్ద షాపుగా నిలిచిన విమార్ట్ షాప్ ను యాజమాన్యులు నూతనంగా ప్రారంభించిన సందర్భంగా అందరికీ సీట్లు పంపిణీ చేయడం జరిగినది.

# మిర్యాలగూడ లో మంత్రుల పర్యటన ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న ఎమ్మెల్యే, కలెక్టర్, సబ్ కలెక్టర్

**ఫ్లై ఓవర్లను, నూతన భవనాలను ప్రారంభించనున్న మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

**మిర్యాలగూడ ప్రతినిధి//నవంబర్ 16:(తెలంగాణ పత్రిక):-**

మిర్యాలగూడ నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేస్తున్న పౌర సరఫరాల శాఖ, నీటి పారుదల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి మరియు రోడ్లు మరియు భవన నిర్మాణల శాఖ, సినిమాటోగ్రాఫీ శాఖ మంత్రి వర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి లు పర్యటన పోస్తున్న సందర్భంగా ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తో కలిసి పరిశీలిస్తున్న మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మరియు సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ పర్యవేక్షిస్తున్నారు. ఈ సందర్భంగా వారు



మాట్లాడుతూ మంత్రులు ఉదయం 9:30నిమిషాలకు హెలిప్యాడ్ ల్యాండ్ అయిన అనంతరం రోడ్డు మార్గం ద్వారా కాల్వపెల్లి నందు శెట్టి పాలెం నుంచి అవంతిపురం వరకు నిర్మిస్తున్న ఔటర్ రింగ్ రోడ్డు కు శంకుస్థాపన చేయడం జరుగుతుంది. అనంతరం ఇదులగూడ బైపాస్ నందు గల కే ఎన్ ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల నూతన బిల్డింగ్ ప్రారంభిస్తారు. అనంతరం హౌసింగ్ బోర్డు నందు ప్రభుత్వం జూనియర్ కళాశాల నందు నిర్మించిన నూతన భవనం ప్రారంభిస్తారు. అనంతరం పట్టణంలోని ఫ్లైఓవర్ వద్ద పట్టణంలో మున్సిపాలిటీ పరిధిలో 75 కోట్ల 25 లక్షలో నిర్వహిస్తున్న పలు అభివృద్ధి కార్యక్రమాల శిలాపలకాలు ప్రారంభిస్తారు. అనంతరం పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో బిఎల్ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహా అన్నప్రసాధ కార్యక్రమం లో పాల్గొంటారు.

## 'హైదరాబాది అమృతుల్య టీ స్టాల్' ప్రారంభించిన అజ్మీరా శ్యామ్ నాయక్"

**వాంకిడి, నవంబర్ 16 (తెలంగాణ పత్రిక):-**

వాంకిడి మండల కేంద్రం పోచ్చమ్మబస్తీ కాలనీలో నూతన 'హైదరాబాది అమృతుల్య టీ స్టాల్' ను ఆసిఫాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి అజ్మీరా శ్యామ్ నాయక్ రిబ్బన్ కటింగ్ చేసి ఆదివారం ఉదయం



ప్రారంభించారు. ఈ సందర్భంగా టీ స్టాల్ యజమాని ఖమాన గ్రామానికి చెందిన మల్లేష్‌ను శ్యామ్ నాయక్ అభినందించారు. వ్యాపార రంగంలో మంచి ఆదాయం సంపాదించి, భవిష్యత్తులో మరింతగా అభివృద్ధి



సాధించాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ యువ నాయకుడు ముండే దీపక్, మాజీ ఉపసర్పంచ్ సెల్వట్కార్ పెంటు, బొట్టుపల్లి జైరాం, నాగిరెడ్డి, అంబేద్కర్ యువ సంఘం అధ్యక్షులు దుర్గం దుర్గాజీ ,ప్రధాన కార్యదర్శి విజయ్ ఉప్రే ,నాగసేన్ అలాగే మండల వ్యాపారులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన -పీసీసీ సభ్యులు పెండెం రామాణంద్

**నర్సంపేట నవంబర్ 16 తెలంగాణపత్రిక**

నర్సంపేట పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు పోశాల మమత-రవి దంపతుల కుమారుడు సాయి గణేష్-రమ్య దంపతుల వివాహ మహోత్సవం నెక్కొండ రోడ్డులోని రెడ్డి ఫంక్షన్ హాల్ లో జరగగా వివాహ మహోత్సవంలో పాల్గొని నూతన



వధూవరులను ఆశీర్వదించిన టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ ..ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని రాజేందర్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పంబి వంశీకృష్ణ, నర్సంపేట మార్కెట్ డైరెక్టర్ కొల్లూరి మధుకర్, చెన్నారావుపేట మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఆవుల రాములు, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ కార్యదర్శి చిప్ప నాగ, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి బిట్ల మనోహర్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి మైదం రాకేష్, తదితరులు పాల్గొన్నారు..

## కార్తీక వన సమారాధనకు విశేష స్పందన

**తెలంగాణ పత్రిక దమ్మపేట నవంబర్ 16**

దమ్మపేట మండలం గోపాలపురం గ్రామంలో ఆదివాసి నాయకపోడు సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన కార్తీక వన సమారాధన కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. గోపాలపురం శ్రీ ఆంజనేయ స్వామి



దేవాలయం సమీపంలోని పామాయిల్ తోటలో జరిగిన ఈ వేడుకకు సుమారు 4 వేల మంది ప్రజలు తరలివచ్చారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, మహిళల పోటీలు, ఆటపాటలు భక్తులను ఆకట్టుకున్నాయి. పెద్దమ్మ తల్లి డబ్బు తాళాలతో అందించిన అలంకరణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. నియోజకవర్గంలోని ఐదు మండలాల ప్రజలు తండోపతండాలుగా విచ్చేసి పాల్గొన్నారు. గ్రామ పెద్దలు, మహిళలు, చిన్నారులతో గోపాలపురం ఉత్సవంలో మునిగిపోయింది. ఈ రావుల రామకృష్ణ, కోల లక్ష్మీనారాయణ, పాశం ప్రసాద్, సోమినేని శివశంకర ప్రసాద్, గడ్డం వెంకటేశ్వరరావు, బుద్ధ రాజు, కార్యక్రమంలో రావుల శ్రీను, కొయ్యల అచ్యుతరావు, ఆళ్ల జంగం, కాసిని శ్రీనివాసరావు,నియోజకవర్గ మండల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## పేదవాడి సొంతింటి కల కాంగ్రెస్ ప్రభుత్వం నిజం చేసింది -జారె

**అశ్వరావుపేట ఆర్ సి, నవంబర్ 16, తెలంగాణ పత్రిక.**

అశ్వారావుపేట నియోజకవర్గం పరిధిలోని ములకలపల్లి మండలం, శ్రీతారాంపురం గ్రామంలో దుబ్బ బుల్లెమ్మ ఇందిరమ్మ ఇల్లును ఎమ్మెల్యే జారె ఆదినారాయణ చేతుల మీదుగా గృహప్రవేశ



కార్యక్రమం ఘనంగా జరిగింది. పేదల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిన ఇళ్లను ఎమ్మెల్యే ప్రారంభోత్సవం చేసి లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం, ఎమ్మెల్యే కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు తాండ్ర ప్రభాకర్ ,మాజీ సర్పంచ్ రవి ,సురభి రాజేష్ , కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు....

## మున్నూరు కాపు కార్తీక వనసమారాధనల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ఎడవెల్లి కృష్ణ

కొత్తగూడెం ఆర్ సి నవంబర్ 16 (తెలంగాణ పత్రిక )



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ మండల కేంద్రంలోని, కేశవాపురం గ్రామం పరిధిలో, కార్తీకమాస వనసమారాధన కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా, పాల్గొని కార్తీక మాస వనసమారాధనలో ఎడవల్లి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ, కార్తీక వనసమారాధనలు మనసంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని, ఇలాంటి కార్యక్రమాలు సామాజిక ఐక్యతను, కుటుంబ బంధాల అనురాగాన్ని దృఢపరుస్తాయని అన్నారు. అన్ని వర్గాల ప్రజలు సమిష్టిగా కృషి చేసినప్పుడే ప్రాంతీయ అభివృద్ధి సాధ్యమవుతుందని, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని హామీ ఇచ్చారు. అనంతరం సంఘం సభ్యులు ఎడవల్లి కృష్ణ ని,శాలువాతో ఘనంగా సత్కరించారు. అదేవిధంగా ఉత్సాహంగా, సంఘ సభ్యులతో కలిసి ఆట పాటలతో, పాలుపంచుకున్నారు. కార్తీక మాస వనసమారాధనలో పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలిపారు ఈ యొక్క కార్యక్రమంలో, బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, కొత్తగూడెం నియోజకవర్గం ఇంచార్జ్, మాజీ మంత్రివర్యులు వనమా వెంకటేశ్వరరావు, వనమా రాఘవేంద్రరావు, నూకల రంగారావు, తదితరులు పాల్గొన్నారు.

## మహా చండీ హెూమం లో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నవంబర్ 16 తెలంగాణ పత్రిక



ఉప్పల్ రింగ్ రోడ్డు వద్ద గల శ్రీ బాల ఆంజనేయ రామలింగేశ్వర స్వామి ఆలయం లో జరిగిన మహా చండీ హెూమం లో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ ఆ స్వామి వారి ఆశీస్సులతో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వసతి గృహాల్లో మోను ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలి.

**ప్రభుత్వ హాస్టళ్లలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలి.**

**ఎస్ఎఫ్ఐ మండల నాయకులు ముదిగొండ ప్రశాంత్ డిమాండ్.**

ములకలపల్లి నంబర్ 16 తెలంగాణ పత్రిక



ప్రభుత్వ వసతి గృహాల్లో విద్యార్థులకు మోను ప్రకారం భోజనం పెట్టాలని ఎస్ఎఫ్ఐ మండల నాయకులు ముదిగొండ ప్రశాంత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రము లోని ఎస్సీ బాయ్స్ హాస్టళ్లు ను ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సందర్శించి విద్యార్థులను సమస్యలు అడిగి తెలుసుకొని విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ హాస్టళ్లలో నెలకొన్న విద్యార్థుల సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. హాస్టల్స్ విద్యార్థులకు మోను ప్రకారం భోజనం పెట్టాని అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు ఎటువంటి అనారోగ్యం ఇబ్బందులు ఎదురైనప్పుడు వార్డెన్ అందుబాటులో ఉండి విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. హాస్టల్స్ ను ఎప్పటికప్పుడు జిల్లా స్థాయి అధికారులు పర్యవేక్షించాలని అన్నారు.హాస్టల్ పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు చెపట్టాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ హాస్టళ్లలో విద్యార్థుల సంఖ్య పెరిగేలా ప్రభుత్వ వసతి గృహాలను అభివృద్ధి పరచాలని డిమాండ్ చేశారు. ఎస్సీ బాయ్స్ హాస్టళ్లు వార్డెన్ హాస్టల్ విద్యార్థులకు నిరంతరం అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు సంజయ్,రాము,సాగర్,సాయి,వినిత్, తదితరులు పాల్గొన్నారు.

## బీసీ ఉద్యమకారుల సన్మానించిన మాజీ జడ్పీటిసి

కామారెడ్డి, నవంబర్ 16, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



తెలంగాణ రాష్ట్రంలోబీసీ రిజర్వేషన్లకు కృషి చేస్తూ బీసీల ఐక్యతకు మద్దతుగా, బీసీలను ఐక్యపరచడానికి సమావేశం ఏర్పాటు చేసిన జస్టిస్ ఈశ్వరయ్య గౌడ్, రిటైర్డ్ ఐఏఎస్ ఆఫీసర్ చిరంజీవిలను అండ్ బి గెస్ట్ హౌస్ కామారెడ్డిలో శాలువాతో దోమకొండ మండలం మాజీ జెడ్పీటిసి తీగల తిరుమల గౌడ్, పట్టణ అధ్యక్షుడు సీతారాం మధు ఘనంగా సన్మానించారు.

# డబుల్ బెడ్రూం పథకం రాజకీయంగా ఆర్థికంగా ఏటీఎంగా మారింది

**అర్హులకు ఇల్లు కేటాయించాలి**

**మాజీ మంత్రి జీవన్ రెడ్డి.**

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) నవంబర్ 16



జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడారు.జగిత్యాల పట్టణానికి ప్రత్యేకత ఉంది ఉమ్మడి రాష్ట్రంలో ఇల్లు లేని నిరుపేద వర్గాల అందరికీ ఇల్లు కల్పించాలని ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకంలో భాగంగా నూకపల్లి లో అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూమి తో పాటు 100 ఎకరాల ప్రైవేట్ పట్టా భూములు సేకరించి 4000 మందిని గుర్తించి, లే ఔట్ తో ఇల్లు మంజూరు చేసినారు.ఇళ్ల నిర్మాణం వివిధ దశల్లో ఉండగా, యధావిధిగా నిర్మాణం పూర్తి చేసి ఉంటే 4000 మంది సొంత ఇంటి యజమానులు అయ్యేవారు. కాంగ్రెస్ పార్టీకి ఎక్కడ పేరు వస్తుందో అని డబుల్ బెడ్రూం ఇళ్ల నిర్మాణ పథకం తెర పైకి తీసుకు వచ్చారు.2023 అసెంబ్లీ ఎన్నికల ముందు ఇందిరమ్మ లబ్ధదారులు కాకుండా 3500 మంది లబ్ధిదారులను గుర్తించి, ఇల్లు కేటాయించారు.మౌలిక వసతులు కల్పించకుండా రాజకీయ లబ్ధి కోసం ఇల్లు కేటాయించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అనంతరం మౌలిక వసతులు త్రాగునీరు కు రూ.14.5 కోట్లు, రోడ్డు,విద్యుత్, సౌకర్యాల కోసం రూ.18 కోట్లు కేటాయించారు మౌలిక వసతుల కల్పన అనంతరం కూడా లబ్ధిదారులు ఇళ్లలో చేరలేదు.జగిత్యాల మున్సిపాలిటీ లో రెండు వార్డులు అదనంగా ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావించి, పౌరుల సౌకర్యం కోసం రెండు వార్డులు 49,50 మంజూరు చేశారు.లబ్ధిదారులు తక్షణమే ఇళ్లలో చేరేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్,మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఎటువంటి చర్యలు చేపట్టలేదు.లబ్ధిదారులు ఇళ్లలో చేరకపోవటానికి,ఇల్లు నిర్మాణ నాణ్యత ప్రమాణాలు లోపించి ఉండాలి. లబ్ధిదారుల అర్హత ప్రశ్నార్ధకం అయి ఉండాలి.ఇల్లు లేని వారు సుమారు 50 శాతం ఇళ్ల లో చేరారు.నిర్మాణం పూర్తి చేసి, కేటాయించనీ ఇళ్ళు సిద్ధంగా ఉన్నాయి.ప్రజావాణి లో విజ్ఞప్తి చేసుకున్న వారిలో 530 మందికి కేటాయించారు.3500 మందికి కేటాయించిన ఇళ్లలో వెంటనే చేరాలి.ప్రభుత్వ నిబంధన ప్రకారం ఇల్లు లేని వారిని గుర్తించి ఇల్లు కేటాయించాలి.ప్రభుత్వం అద్దెతో పాటు విద్యుత్ రాయితీతో సుమారు 5000 ఆర్థిక లబ్ది పొందుతున్న లబ్ధిదారులు ఇళ్లలో చేరడం లేదు.ఇల్లు మంజూరు కానీ వారు ఇప్పటికీ ఇల్లు కావాలని అధికారుల చుట్టూ తిరుగుతున్నారు.ఇల్లు లేని నిరుపేదలు జగిత్యాల పట్టణంలో వందల సంఖ్యలో ఉన్నారు.ఖాళీ ఉన్న ఇళ్లను కబ్జా చేసుకునేందుకు ప్రయత్నం చేయడం నిరుపేదల వేదనకు అద్దం పడుతోంది.తాత్కాలికంగా ఉన్న వార్డు ఓటరు లిస్ట్ నుండి తొలగించి, ఇల్లు కేటాయించిన 3500 లబ్ది దారులను వారి ఇళ్ల లోకి తరలించాల్సిన బాధ్యత అధికారుల పై ఉంది.240 కోట్ల వ్యయంతో డబుల్ బెడ్రూం ఇళ్ల నిర్మాణం చేపట్టారు.నూకపల్లి డబుల్ బెడ్రూం కాలనీలో 3500 లబ్ధిదారులు సుమారు 10 వేల ఓటర్లు ఉన్నారు.జగిత్యాలలో 50 వార్డుల్ ఒక్కో వార్డులో 200 ఓట్లు ఉండే అవకాశం ఉంది.. ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేసే అవకాశం ఉంది.మున్సిపల్ ఎన్నికల్లో కుట్ర కొనసాగుతుంది డెడ్లైన్ ఏర్పాటు చేసి, ఇళ్ల లోకి చేరలేని వారి ఇళ్లు నిజంగా ఇల్లు లేని వారికి కేటాయించే అవకాశం ఉంటుంది.స్థానికంగా కళ్లకు కట్టినట్లు ఓటు చోరీ కనపడుతుంది.నూకపల్లి డబుల్ బెడ్రూం పథకం ఏటీఎం గా మారింది.రాజకీయ నాయకులకు రాజకీయంగా, ఆర్థికంగా ఏటీఎం గా మారింది.మున్సిపల్ ఎన్నికల్లో ఓటు చోరీ కుట్ర తో లబ్ది పొందే వారు ఎవరు.ఓటు చోరీ అరికట్టే బాధ్యత జిల్లా కలెక్టర్ పై ఉంది.సమాజంలో నిరుపేద వర్గాలు ఎవరైనా ఇళ్ళు కేటాయించాలి అనే ప్రభుత్వ నిబంధనల ప్రకారం కేటాయించాలి.ఇల్లు కేటాయించిన వారు రెండేళ్ల నుండి ఇళ్లలోకి వెళ్ళడం లేదంటే జిల్లా అధికార యంత్రాంగం పై బాధ్యత లేదా అని ప్రశ్నించారు.ఈ విషయం లేఖ ద్వారా సీఎం రేవంత్ రెడ్డికి దృష్టికి తీసుకెళ్తున్న.లబ్ధిదారులు తాత్కాలికంగా ఉంటున్న ఓటు తరలించాలి లేదంటే ఎన్నికల ప్రక్రియను పరిహాసం చేసినట్టు అవుతుంది.ఎస్ఆర్ఎస్పి ఆక్రమణకు గురి అవుతున్న భూములు, చెరువులు, కుంటలు బఫర్ జోన్ హద్దులు ఏర్పాటు చేయాలని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.రాజ్యంగా నిబంధనలను అనుగుణంగా ప్రభుత్వ భూములు రక్షించేందుకు నావంతు ప్రయత్నం చేస్తున్న.జగిత్యాలలో వినియోగదారులకు అందుబాటులో ఉండాలని పట్టుబట్టి ఇసుక బజార్ ఏర్పాటు చేయించిన.వినియోగదారులకు ధరలు అందుబాటులో ఉండాలి.అని ధరలు తగ్గించాలని కూడా లేఖలు రాశాను.అక్రమ ఇసుక రవాణా బెల్ట్ షాపు లా మారింది.అక్రమ ఇసుక రవాణాను అరికట్టాల్సిన బాధ్యత రెవెన్యూ అధికారులు, మైనింగ్ అధికారులు ప్రజా ప్రతినిధులపై ఉంది అని జీవన్ రెడ్డి స్పష్టం చేశారు.

# సిరిసిల్ల మార్కండేయ మహాక్షేత్రంలో చరిత్రాత్మక రోజు



తెలంగాణ పత్రిక టౌన్

దేవాలయ పునర్నిర్మాణం ఘనంగా ప్రారంభం ఇన్నాళ్లుగా ఆగిపోయి భక్తుల హృదయాల్లో బాధ కనిపించిన మన మార్కండేయ దేవాలయం నిర్మాణం ఈరోజు భక్తి, భవ్యం, ఐక్యత మేళవించిన పుణ్యక్షణంలో మళ్లీ ప్రారంభమైంది. మార్కండేయుని కృపతో పనులు తిరిగి మొదలయ్యాయి. ప్రాంగణం అంతా అడుగుపెట్టిన ప్రతిభక్తి మనసు నిండిపోయి వెలుగులు విరజిమ్మాయి. ఈ దేవాలయ నిర్మాణం పై చూపిన ప్రేమ నిబద్ధత, సేవాభావం ప్రతి దాత, ప్రతి భక్తుడి పేరును చరిత్రలో నిలిచిపోతాయి ఎవరి సహాయం చిన్నది కాదు, ఎవరి సహాయం పెద్దది కాదు ప్రతి రూపాయి ఆధ్యాత్మిక శక్తిగా మారి మార్కండేయ మహాక్షేత్రానికి కొత్త ప్రాణం పోస్తోంది. దాతలు ఒక్కరే కాదు, కుటుంబాలంతా కలిసి ముందుకొచ్చి "మన దేవాలయం మన బాధ్యత" అన్నట్టుగా చందాలు సమర్పించడం ఆలయ పునర్నిర్మాణానికి నిజమైన పునాది అవుతుంది స్వచ్ఛందంగా ముందుకొచ్చి సహాయం చేసిన మీ అందరికీ దేవాలయ నిర్మాణ కమిటీ ప్రత్యేక అభినందనలు తెలియజేస్తోంది. దూరప్రాంతాల్లో ఉన్నవారు కూడా మన పద్మశాలి లందరూ మార్కండేయుడిపై ప్రేమతో గుడి నిర్మాణం కోసం చందాలు పంపించండి సేవాభావం ఇతరులకు స్ఫూర్తి అవుతోంది. పద్మశాలీల ఐక్యత ఈ రోజు చూపింది పద్మశాలి వర్గం ఏకమైతే ఎంత బలాన్ని చేకూర్చిందో ఈరోజు మరోసారి రుజువైంది. దేవాలయం ప్రాంగణంలో అందరూ కలిసి జై మార్కండేయ జై పద్మశాలి అంటూ నిర్మాణ ప్రాంగణం మమత మారు మోగింది.

# కానిస్టేబుల్ కమలాకర్ మృతి తీరనిలోటు

కోదాడ : నవంబర్ 16 (తెలంగాణ పత్రిక)





సూర్యాపేట జిల్లా నాగారం మండలం బంగ్లా పెట్రోల్ బంక్ వద్ద విధినిర్వహణలో ఉన్న కానిస్టేబుల్ కమలాకర్ ను గుర్తు తెలియని కారు ఢీ కొట్టడంతో కమలాకర్ ను సూర్యాపేట హాస్పిటల్ కు తరలించారు. ఈ క్రమంలో వైద్యం పొందుతూ కమలాకర్ మృతి చెందాడు. ఇదే ప్రమాదంలో బైకు మీద వెళ్తున్న మరొక ఇద్దరికీ గాయాలపాలుకాగ డ్యూటీ చేస్తున్న కమలాకర్ మృతి చెందాడు. ఈ క్రమంలో కమలాకర్ మృతదేహాన్ని తన స్వగ్రామం అయిన కోదాడ మండలం గుడిబండ గ్రామానికి తరలించి సూర్యాపేట డీఎస్పీ మరియు స్థానికుల ఆధ్వర్యంలో అంత్యక్రియలను నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ మాట్లాడుతూ కమలాకర్ మృతి చెందడం చాలా బాధాకరమని కమలాకర్ కుటుంబానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరియు పోలీస్ డిపార్ట్మెంట్ అండగా ఉండాలని తెలిపారు. అలాగే ఈ సంఘటన గుడిబండ గ్రామ ప్రజలందరిని కలిచి వేస్తుందని కమలాకర్ కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# పోచారం డ్యాం సందర్శించిన సిద్ధార్థ విద్యాలయం విద్యార్థులు

భిక్నూర్, నవంబర్ 16 ( తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి )



భిక్నూర్ మండలంలోని సిద్ధార్థ విద్యాలయం విద్యార్థులు ఆదివారం పోచారం డ్యాం ను సందర్శించారు. పర్యటనలో భాగంగా ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో విద్యార్థులు డ్యాం నిర్మాణం, నీటి నిల్వ సామర్థ్యం, సాగు నీటి వినియోగం తదితర అంశాలను పరిశీలించారు. విద్యార్థులు డ్యాం సమీపంలోని అటవీ ప్రాంతం, సహజసిద్ధమైన అందాలను ఆస్వాదించడంతో పాటు పర్యావరణ పరిరక్షణ అవసరాన్ని గుర్తించారని ఉపాధ్యాయులు తెలిపారు. విద్యార్థుల్లో పర్యావరణం పట్ల ఆసక్తి పెంపొందించడం ప్రధాన ఉద్దేశంగా ఈ విద్యా పర్యటన ఏర్పాటు చేసినట్లు ప్రధానోపాధ్యాయుడు సుధాకర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, పర్యటన నిర్వాహకులు, పాల్గొన్నారు. పోచారం జలాశయం పరిసర ప్రాంతం పచ్చదనంతో కళకళలాడుతూ విద్యార్థులకు చిరస్మరణీయ అనుభూతిని కల్గించింది.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# ఆర్యవైశ్యులు అన్ని రంగాల్లో ముందుండాలి....!

**రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు దోసపాటి వెంకటేశ్వరరావు.**

మణుగూరు నవంబర్16, తెలంగాణ పత్రిక



ఆర్యవైశ్యులు రాజకీయ, వైద్య, విద్య తదితర అన్ని రంగాల్లో ముందుంటూ సమాజ సేవకు పాటుపడాలని, ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దోసపాటి వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక అటవీ వెన్నెల జలపాతం వద్ద ఆర్యవైశ్య కార్తీక మాస వనభోజన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ఆర్య వైశ్యులు సమాజసేవలో ముందున్నారని, వాసవి క్లబ్ నుండి అన్ని వర్గాల ప్రజలకు ఎన్నో సేవా కార్యక్రమాలు నిత్యం చేస్తూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకునారన్నారు. అదే ఒరవడిని కొనసాగిస్తూ భవిష్యత్తులో ఆర్యవైశ్యులందరూ ఏకతాటి పై వచ్చి ఒకరికొకరు సహకారం అందిస్తూ ఆర్యవైశ్యుల అభ్యున్నతికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మణుగూరు, అశ్వాపురం, పినపాక, కరకగూడెం మండల ఆర్యవైశ్య అధ్యక్ష కార్యదర్శులను, మణుగూరు వాసవి, వనిత వైభవం క్లబ్ అధ్యక్ష కార్యదర్శులను ఘనంగా సన్మానించి వారి సేవలను కొనియాడారు. పిల్లలకు ఆటలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య జిల్లా అధ్యక్షుడు ధారా రమేష్, జిల్లా గౌరవ అధ్యక్షురాలు పెండ్యాల రోజా లక్ష్మి , జిల్లా నాయకులు, దారా రమేష్, ఎలుగూరి నగేశ్ కుమార్, ధారా మల్లిఖార్జున రావు, దోసపాటి నాగేశ్వర రావు, నియోజకవర్గ, మండల, పట్టణ ఆర్యవైశ్య ప్రతినిధులు కత్తి రాము, చిత్తలూరి రమేష్, బండారు నరసింహారావు, కడవండి విశ్వనాథ గుప్త, దోసపాటి స్వర్ణ, స్వరాజ్యరావు, కోటగిరి సందీప్, రేపాక వెంకన్న, కేశ రాజేంద్ర ప్రసాద్, గాదం శెట్టి సుబ్రహ్మణ్యం, వందనపు వాసు, చిట్టురి శేషు బాబు, దింటకుర్తి బ్రహ్మయ్య, మిట్టపల్లి శ్యామ్, బొగ్గవరపు అంజలి, కొత్త ఇందుమతి, సుగ్గల బాను, తదితరులు పాల్గొన్నారు.

# దూదేకుల సంఘానికి కమ్యూనిటీ సెంటర్

**ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నవంబర్16 తెలంగాణ పత్రిక





ఉప్పల్‌లోని దూదేకుల సంఘానికి గొప్ప గౌరవం దక్కింది. ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ మందుముల పరమేశ్వర్‌రెడ్డి కృషితో దూదేకుల వారి కోసం ప్రత్యేకంగా కమ్యూనిటీ సెంటర్‌ను ఏర్పాటు చేయించారు. సుమారు రూ.7 కోట్ల విలువ చేసే 400 గజాల స్థలంలో మరో రూ.కోటిన్నర వ్యయంతో ఈ భవన నిర్మాణాన్ని చేయించారు. సోమవారం ఉప్పల్ దూదేకుల సంఘం నాయకులకు, వారి కుటుంబాలకు కమ్యూనిటీ సెంటర్‌ను అధికారికంగా అప్పగించడం జరిగింది. ఈ సందర్భంగా ఉప్పల్ దూదేకుల సంఘం నాయకులు, వారి కుటుంబ సభ్యులు పరమేశ్వర్‌రెడ్డిని ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిశారు. కమ్యూనిటీ సెంటర్ ఏర్పాటుకు కృషి చేసినందుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఘనంగా సత్కరించారు అభివృద్ధి, సంక్షేమం కోసం కృషి:పరమేశ్వర్‌రెడ్డి ఎలాంటి సమస్యలున్నా, ఏదైనా అభివృద్ధి, సంక్షేమానికి సంబంధిత అంశాలున్నా నా దృష్టికి తెచ్చి పరిష్కరించుకోవాలని ఈ సందర్భంగా పరమేశ్వర్‌రెడ్డి తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి సహకారం, స్థానిక కార్పొరేటర్ రజితాపరమేశ్వర్‌రెడ్డి కృషితోనే కమ్యూనిటీ సెంటర్ అందుబాటులోకి వచ్చిందన్నారు. మీ అందరి కోసం నేను, కార్పొరేటర్ గారు అన్ని వేళలా పని చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు ఈ కార్యక్రమంలో దూదేకుల సంఘం నాయకులు నాగుర్ బాషా,అల్లా భాషా నడిపి మౌలానా పీరంబి,చిన్న మస్తాన్,ఖాజా మౌలానా,సిద్ధయ్య,సిద్ధమ్మ,బక్క పీరయ్య,ఉసేన్,చిన్న మౌలానా,కె ఎన్ పీరయ్య మబ్బు రహమతుల్లా ఎండి హుస్సేన్,ఖాజా భాషా,పకీరయ్య,బాల పీరమ్మ,నవీసాహబ్,రసూల్,నడిపి పేరయ్య,సీను,ఏసి సీను,అదంబి,మౌళ్లబి,ఎండి రఫిక్,డీసీఎం భాషా,డి దస్తగిరి,ఎన్ భాషా,కాసిం కొత్తపల్లి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు లింగంపల్లి రామకృష్ణ ఆకారపు అరుణ్ ఈగ ఆంజనేయులు సల్లా ప్రభాకర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు

# కారా న పోలీస్ స్టేషన్ పరిధిలో రెచ్చిపోయిన నేపాలి గ్యాంగ్

**ఆర్మీ రిటైర్డ్ కల్నల్ ఇంట్లో నేపాలీ దోపిడీ దొంగల బీభత్సం..**

**పని చేస్తున్న ఇంట్లో కన్నం వేసిన గ్యాంగ్..**

**ఓనర్లకు మత్తు మందు ఇచ్చి తాళ్లతో బంధించి ఇల్లు లూటీ..**

**25 తులాల బంగారం, రూ.23 లక్షలతో ఉడాయించిన నేపాలి గ్యాంగ్..**

సికింద్రాబాద్/కంటోన్మెంట్/ తెలంగాణ పత్రిక నవంబర్ 16:





కారా?న పోలీస్ స్టేషన్ పరిధిలో నేపాలీ ముఠా భారీ చోరీ కి పాల్పడ్డారు.. దాదాపు 50 లక్షల విలువైన నగదు,బంగారు నగలు అపహరించుకొని పరారయ్యారు.గన్ రాక్ ఎంక్లేవ్ లో నివాసం ఉండే కెప్టెన్ గిరి అనే వ్యక్తి ఇంట్లో చోరీ జరిగినట్లు పోలీసులు తెలిపారు.గత రెండు సంవత్సరాలుగా ఇతని ఇంట్లో పని చేస్తున్న ఇద్దరు నేపాలి దంపతులు పక్కా ప్రణాళిక ప్రకారం దొంగతనం చేసినట్లు కారా?నా పోలీసులు తెలిపారు.ఇంట్లో పని చేసే నేపాల్ కు చెందిన రాజేంద్ర సాహు అతని భార్య పూజా మరొక నలుగురితో కలిసి దొంగతనం చేసినట్లు తెలిపారు.ఇంట్లోనే పని చేసే నేపాలి దంపతులు మరో నలుగురితో కలిసి ప్రణాళిక రచించినట్లు పోలీసులు తెలిపారు.సినీ ఫక్కిలో ఇంటి యజమాని కాళ్లు చేతులు కట్టేసి, మూతికి ప్లాస్టర్ వేసి నగదు నగలను అపహరించుకొని పరారయ్యారు. ఆయన మొహానికి కాళ్లకు సైతం గాయాలయ్యాయి. 25 తులాల బంగారు ఆభరణాలతో పాటు 23 లక్షల నగదు అపహరణ కు గురైనట్లు పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసుకుని కారా?నా పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. క్రైమ్ టీమ్ లతో సీసీ కెమెరాలు ఆధారంగా కారా?నా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# దార్మికతతో సమాజంలో మార్పు తేవాలి

నర్సంపేట నవంబర్ 16 తెలంగాణపత్రిక





శ్రీ భవాని ప్రసాద్ పిలిపు వికాస తరంగిణి విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశం.....పరమహంస పరివ్రాజకులు,అపర రామానుజులు శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన జీయర్ స్వామి వారి మంగళశాసనాలతో ఈ రోజు హరిత సర్కిల్ హనంకొండ, వికాస తరంగిణి కార్యాలయంలో కార్యకర్తలు సమావేశం సెంట్రల్ కమిటీ స్పెసిఫైడ్ అథారిటీ శ్రీమాన్ భవానీ ప్రసాద్ , జాయింట్ సెక్రెటరీ శ్రీమాన్ భాస్కర్ రావు ముఖ్య అతిధిగా హాజరైనారు, అధ్యక్షులు శ్రీ బచ్చు. రాధాకృష్ణ అధ్యక్షతన వారు మాట్లాడుతు భగవత్ సేవే భాగవత సేవగా ఉమ్మడి జిల్లాల విటి శాఖ బాధ్యులు విస్తృత స్థాయి ఆలయ సందర్శనలు వాటి రిపోర్ట్ నివేదిక చర్చ, పలు అంశాలు కార్యకర్తలు అభిప్రాయాలు అనుభవాలు చెప్పడం జరిగింధి, శ్రీ భాస్కర్ రావు గారు మాట్లాడు జగదాచార్య స్వామి వారి సంఖల్పం కకన బద్దులై కార్యకర్తలు శాఖ సమన్వయ కర్తలు వివిధ ఆలయాలు సందర్శించిన అందరికి కృతజ్ఞతలు స్వామి వారి ఆదేశాలు వరంగల్ జిల్లా నుండే ఒక విప్లవము అని చెప్పారు, ముఖ్య అతిధిగా వచ్చిన శ్రీ భవాని ప్రసాద్ గారు కార్యకర్తలనుదేసించి మాట్లాడుతూ భగవంతుని ప్రేమని పొందడానికి అందరు యోగ్యులే, ఎన్నో కష్టాలు ఓర్చుకొని సమతా మూర్తి నిర్మాణం, అని వర్గాల వారికి సమానత్వం పూర్వం ఎన్నో ఏండ్లక్రితం అపర శ్రీ రామానుజుల వారు మన సమాజములో మార్పులు తేవాలని భగవంతుడికి అందరూ సమానులే అని కులమత బేధం లేదు వైష్ణవ ఆచార్య సంప్రదాయలు ప్రచారం చేయండం, సమతా సందేశాన్ని అందిచాలని దేవుడి గొప్పతనాన్ని తెలపాలి అని, దైవ సంబంధిత జ్ఞానం సరిగ్గా సమాజములో లేదు ఈ మాట బి ఆర్ అంబేద్కర్ గారు కూడా అన్నారు, సామాన్య ప్రజలకి ఆధ్యాత్మిక సదస్సులతో సంకీర్తనా మండలి వారితి ప్రజల్లో చైతన్యం తేవాలని దార్మిక సేవలు సమాజములో వికసింప చేయాలని, ఆచరణ చేయిచడం యువ వికాస బాధ్యులు శిక్షణతో మంచి హృదయంతో వెళ్లి మార్పు ప్రజల్లో తేవాలి, కలిసి కార్యక్రమం చేయడం ఒక ప్రసిద్ధత మనది అనే భావన, ఇది మన స్వంత పని అని దీక్షతో క్రియాశీలకంగా మానవ సంబంధాలు సక్రమంగా నిర్వహించాలని భగవంతుని వైభవాన్ని చాటాళి అని మీరు నేను బేధం వద్దు, అందరము భగవంతుని దాసులమే అని రాబోయే రోజుల్లో యువత పాత్ర కీలకం అని నవ సమాజములో సమతా స్పూర్తి ప్రవాహం ఉండాలని చెప్పారు, ఇట్టి సమావేశం లో వికాస తరంగిణి కార్యవర్గ సభ్యులు, కార్యకర్తలు గూడెప్పాడు, ఆత్మకూరు, నర్సంపేట, తిరుమలాయపల్లి, సన్నూరు, తొర్రూరు, పాలకుర్తి, వల్మిడి, ములుగు తదితర వికాస తరంగిణి కార్యవర్గ సభ్యులందరూ వారి వారి అనుభవాలు చెప్పారు, కార్యక్రమం లో నర్సంపేట అధ్యక్షులు ఎంవీ. కృష్ణా రావు, కార్యదర్శి రంగనాథ స్వామి, సభ్యులు శ్రీధర్, సట్ల. వీరయ్య, సత్యం, రాము తదితరులు మహిళలు సభ్యులు పాల్గొని కార్యక్రమం సుసంపన్నం చేశారు.

## నూతన వస్త్రా ఫల పుష్పాలంకరణ కార్యక్రమంలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన - రాణా ప్రతాప్ రెడ్డి ..

నర్సంపేట నవంబర్ 16 తెలంగాణపత్రిక



నర్సంపేట నియోజకవర్గం, నల్లబెల్లి మండలం కొండైలుపల్లి గ్రామానికి చెందిన పెంతల నాగరాజు – సుమలత దంపతుల కుమార్తె అనన్యా కు నూతన వస్త్ర ఫల పుష్పాలంకరణ కార్యక్రమంలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి. ఈ కార్యక్రమంలో నల్లబెల్లి మండల అధ్యక్షులు తడుక వినయ్ ,మండల నాయకులు చిరంజీవి,బూత్ అధ్యక్షులు సుధాకర్,శ్రీకాంత్,నర్సంపేట మండల ప్రధాన కార్యదర్శి తాళ్లపెల్లి రాము, బీజేవైఎం జిల్లా నాయకులు అచ్చ దయాకర్,కొంకిస విఘ్నేష్,బానోత్ రమేష్,పల్లకొండ శ్రీను,శివ,చిలువేరు అన్వేష్, తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు కార్తీక వనసమారాధనల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ఎడవెల్లి కృష్ణ

కొత్తగూడెం ఆర్ సి నవంబర్ 16 (తెలంగాణ పత్రిక )



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ మండల కేంద్రంలోని, కేశవాపురం గ్రామం పరిధిలో, కార్తీకమాస వనసమారాధన కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా, పాల్గొని కార్తీక మాస వనసమారాధనలో ఎడవల్లి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ, కార్తీక వనసమారాధనలు మనసంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని, ఇలాంటి కార్యక్రమాలు సామాజిక ఐక్యతను, కుటుంబ బంధాల అనురాగాన్ని దృఢపరుస్తాయని అన్నారు. అన్ని వర్గాల ప్రజలు సమిష్టిగా కృషి చేసినప్పుడే ప్రాంతీయ అభివృద్ధి సాధ్యమవుతుందని, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని హామీ ఇచ్చారు. అనంతరం సంఘం సభ్యులు ఎడవల్లి కృష్ణ ని,శాలువాతో ఘనంగా సత్కరించారు. అదేవిధంగా ఉత్సాహంగా, సంఘ సభ్యులతో కలిసి ఆట పాటలతో, పాలుపంచుకున్నారు. కార్తీక మాస వనసమారాధనలో పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలిపారు ఈ యొక్క కార్యక్రమంలో, బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, కొత్తగూడెం నియోజకవర్గం ఇంచార్జ్, మాజీ మంత్రివర్యులు వనమా వెంకటేశ్వరరావు, వనమా రాఘువేంద్రరావు, నూకల రంగారావు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ,ఎస్టీ సంక్షేమ శాఖ,మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసిన మంద హనుమంతు, బొమ్మెర శ్రీనివాస్

**–షెడ్యూల్ కులాల హక్కుల పోరాట జేఏసీ నాయకులు,మంద హనుమంతు, బొమ్మెర శ్రీనివాస్**

కొత్తగూడెం ఆర్ సి నవంబర్ 16 (తెలంగాణ పత్రిక)



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత ఏజెన్సీ ప్రాంతంలో ఎస్సీ కులాలు ఎదుర్కొంటున్న సమస్య రాజ్యాంగ హక్కులు కోల్పోయి, ప్రాథమిక హక్కులకు నోచుకోవడం లేదని వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మెర శ్రీనివాస్ వివరించారు.

వెంటనే,స్పందించిన మంత్రి ప్రభుత్వం పరిష్కరిస్తుందని భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా గోడ రమేష్,పూసపాటి శ్రీనివాస్,మంద హనుమంతు,ప్రవీణ్ కుమార్,రాజన్న తదితరులు ఉన్నారు.

## ఎలిమినేటి జంగారెడ్డి సహకారంతో లింగరాజుపెల్లి ప్రజల కోసం మంచినీరు బోరు ఏర్పాటు.

**బి ఆర్ఎస్ గ్రామ శాఖ సమక్షంలో.**



తెలంగాణ పత్రిక వలిగొండ మండలం నవంబర్ 15.

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల లింగరాజుపల్లి గ్రామంలో ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి సహకారంతో లింగరాజుపల్లి గ్రామ ప్రజలు మంచినీటి కోసం ఇబ్బంది ఉన్నదని టిఆర్ఎస్ గ్రామ శాఖ సమక్షంలో ఎలిమినేట్ జంగారెడ్డిని కలవగా గ్రామ ప్రజల కోసం బోరు వేసి గ్రామంలో నీటి సమస్య తీర్చాలని గ్రామ పెద్దలు అడగగానే స్పందించిన సేవా దృక్పథం అభివృద్ధి సేవ ప్రదాత ఎలిమినేటి జంగారెడ్డి. గ్రామంలో బోరు వేయించడం జరిగింది ఇట్టి బోరు 100% సక్సెస్ కావడంతో గ్రామ ప్రజలు సంతోష వ్యక్తపరిచినారు ఎలిమినేట్ జంగారెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు గ్రామ ప్రజలు తెలిపినారు.

ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచులు గ్రామ పెద్దలు మరియు వివిధ హెూదాలో ఉన్న నాయకులు పాల్గొని ఎలిమినేటి జంగారెడ్డి నీ శాలువాతో ఘనంగా సన్మానించినారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్



## ప్రభుత్వానికి విరుద్ధంగా సెలువ రోజు పాఠశాల నిర్వహిస్తున్న శ్రీ చైతన్య పాఠశాలపై చర్యలు తీసుకోవాలి

**-మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షుడు మూడవత్ జగన్ నాయక్**

మిర్యాలగూడ ప్రతినిధి//నవంబర్ 16:(తెలంగాణ పత్రిక):-




మిర్యాలగూడ పట్టణ కేంద్రం లో ఆదివారం సెలవు దినం రోజు అయినా కూడా పాఠశాలను నిర్వహిస్తున్న శ్రీ చైతన్య పాఠశాల పై చర్యలు తీసుకోవాలి, అని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షుడు ముడవత్ జగన్ నాయక్ అన్నారు. విద్యార్థులు మానసిక ఒత్తిడికి లోను అవుతున్న చైతన్య పాఠశాలలు విద్యార్థుల పై ఒత్తిడి తీసుకొస్తూ ఆదివారం సెలవు దినమైన కూడా విద్యార్థులకు తరగతులు నడుపుతు విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురవుతున్న పరిస్థితి ఉంది తక్షణమే శ్రీ చైతన్య పాఠశాల పై విద్యాధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు, లేనియెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో అనేక ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తాము అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ డివిజన్ కమిటీ సభ్యులు బన్నీ, వెంకటేష్, సుభాష్, కిరణ్, హేమంత్, తరుణ్, తదితరులు పాల్గొన్నారు.

## నామకరణం మహెూత్సవంలో పాల్గొన్న బిజెపి జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి

గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 16



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం ముస్తఫానగర్ గ్రామంలో బిజెపి మండల సోషల్ మీడియా కన్వీనర్ కొక్కు దేవేందర్ దివ్య కుమార్తె నామకరణ మహెూత్సవంలో జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి హాజరై చిన్నారిని ఆశీర్వదించారు ఈకార్యక్రమంలో మండల ఆధ్యక్షులు కోడె రమేష్ మాజీ మండల ఆధ్యక్షుడు గంట అశోక్ పత్తి స్వామి డాక్టర్ సత్యనారాయణ వంతడుపుల సుధాకర్ శేఖర్ రమేష్ చంద్రం యాదవ్ కృష్ణ కాంత్ నారాయణ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించిన ముగ్గురు ఏ,ఎల్ యం.లు సస్పెండ్

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) నవంబర్ 16



జగిత్యాల సర్కిల్ టౌన్ – 1 సెక్షన్ కార్యాలయ ఓయం స్టాఫ్ రూమ్ లో శనివారం ముగ్గురు అసిస్టెంట్ లైన్ మెన్లు ఏ.ప్రభాకర్, బాలకృష్ణ,వి.రాజశేఖర్ మందు పార్టీ చేసుకునట్లు ప్రాథమిక విచారణలో నిర్ధారణ అయినందున వెంటనే ఆ ముగ్గురు అసిస్టెంట్ లైన్ మెన్లను సస్పెండ్ చేయడం జరిగిందని జగిత్యాల డివిజినల్ ఇంజనీర్ గంగారాం తెలిపారు. ఈ విషయంపై సంస్థ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి తీవ్రంగా స్పందిస్తూ ఎన్పీడీసీఎల్ పరిధిలోని 17 సర్కిళ్లలోని అన్ని సబ్‌స్టేషన్‌లు, విద్యుత్ సంస్థ కార్యాలయాలు లేదా సంస్థ ప్రాంగణంలో విధులు నిర్వహించే ప్రదేశాలలో అనైతిక కార్యకలాపాలు,క్రమశిక్షణా విరుద్ధ చర్యలకు పాల్పడితే ఎటువంటి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని ఉద్యోగస్తులకు,సిబ్బందికి హెచ్చరిస్తున్నామని సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి తెలిపారు.ఒక వేళా విధులకు సంబంధించి ఏవైనా ఉద్యోగి ప్రవర్తనా నియమాలను ఉల్లంఘించి అనైతిక చర్యలకు పాల్పడిన పక్షంలో విధుల నుండి తక్షణమే తొలగిస్తామని గట్టిగా హెచ్చరించారు.ఇందుకు సంబంధించి హెచ్ఆర్డి విభాగం నుండి అడ్వైజరీ మెమోను జారీచేసినారు.అందరూ విధుల పట్ల అత్యంత బాధ్యతతో వ్యవహరించి, సంస్థ ప్రతిష్టను కాపాడాలని వినియోగదారులకు మెరుగైన , నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడంలో భాగస్వామ్యులు కావాలని కోరారు.

## మన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ లో లైట్ వెయిట్ జ్యువెలరీ షో ప్రారంభం

(తెలంగాణ పత్రిక నవంబర్ 16 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



ఖమ్మం : మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ షో రూమ్ లో లైట్ వెయిట్ జ్యువెలరీ ఎగ్జిబిషన్ ను ప్రారంభించారు . ఈ షో నవంబర్ 15 నుండి నవంబర్ 24 వరకు ఉంటుందన్నారు . మన ఖమ్మం ప్రజల కోసం ప్రత్యేకంగా మగువల అందాన్ని మరింత మైమరిపించే లైట్ వెయిట్ గోల్డ్ అండ్ డైమండ్స్ ను మరియు ఫ్రీకాయ్స్ జ్యువలరీ కలెక్షన్స్ ను మన ముంగిట తీసుకొచ్చారు . సరికొత్త డిజైన్స్ రోజువారి ఉపయోగానికి పర్ఫెక్ట్ లైట్ వెయిట్ మోడల్స్ లు పెళ్లిళ్లు , ఫంక్షన్ , గిఫ్టింగులకు ప్రత్యేకంగా ప్రదర్శించడం జరిగింది . 18%ని% (క్యారెట్) జ్యువలరీ ఈ షోలో ప్రత్యేకమైన ఆకర్షణంగా నిలుస్తుంది అన్నారు . స్టైల్ , ఎలాగన్స్ ఆర్టిస్ట్ ఈ ఫెస్టివల్ సీజన్ కి మే మెరుపు మా జ్యువలరీ తోనే సాధ్యమన్నారు . ఇంకా ఆలస్యం చేయడం ఎందుకు ! వెళ్దాం రండి ! అన్నట్టు చెప్పడం మారిచి పోయాను . మన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ షో రూమ్ లో కొనుగోలు చేసిన ఆభరణాలకి ఒక సంవత్సరం పాటు ఉచిత ఇన్సూరెన్స్ మరియు లైఫ్ టైం ఫ్రీ మెయింటినెన్స్ సౌకర్యం ఉంటుందన్నారు . ఈ కార్యక్రమంలో స్టోర్ హెడ్ ఎమ్ విష్ణు , అసిస్టెంట్ స్టోర్ హెడ్ నిహాడ్ ఎం, స్టోర్ మేనేజర్ కిషన్ రావు , అసిస్టెంట్ సేల్స్ మేనేజర్ విష్ణు , విజయ్ , కస్టమర్ రజిత , శృతి , సఫియా , రుక్షణా , అప్సనా తదితరులు పాల్గొన్నారు.

## మైదాన ప్రాంత గిరిజనులకు ఎమ్మెల్యే ఎంపీ స్థానాల్లో రిజర్వేషన్ కల్పించాలి

**గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు జైపాల్ నాయక్ డిమాండ్ .**

వెల్దుర్తిమండల ప్రతినిధి,నవంబర్,16 (తెలంగాణ పత్రిక):



పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం ఎమ్మెల్యే, ఎంపీ స్థానాల్లో గిరిజనులకు రిజర్వేషన్ కల్పించాలని గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షుడు జైపాల్ నాయక్ పేర్కొన్నారు.ఆదివారం శివంపేట మండలం పరిధిలోని తుక్యా తాండ లో జరిగిన వివాహానికి హాజరై అనంతరం నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రకారం రాష్ట్రంలో ఉండే మొత్తం గిరిజనుల జనాభా దామాష ప్రకారం రిజర్వేషన్లు, బడ్జెట్టు, ఇతర సౌకర్యాలు లభిస్తాయన్నారు. 2014కు. పూర్వం సమైక్యాంధ్ర ప్రదేశ్ గిరిజనులకు (6) ఆరు శాతం లభించే రిజర్వేషన్లు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తదుపరి పెరిగిన జనాభా ప్రకారం గిరిజనులకు 10 పది శాతం రిజర్వేషన్లు పెరిగాయి. కానీ, తెలంగాణ రాష్ట్ర గిరిజన జనాభాలో కేవలం మూడు జిల్లాల్లో రెండు నుండి మూడు శాతం జనాభా కలిగిన ఏజెన్సీ ప్రాంతాల గిరిజనులకే అసెంబ్లీలో 12, జిల్లాల్లో ఉండే ఏజెన్సీ ప్రాంతాల్లోనే పార్లమెంటులో 2 స్థానాలు కేటాయించి, రాష్ట్ర గిరిజన జనాభాలో ఏడు నుండి ఎనిమిది శాతం గిరిజనులు ఉండే 7 మైదాన ప్రాంత జిల్లాల గిరిజనులకు అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాల్లో ఒక్క స్థానాన్ని కేటాయించలేరన్నారు. దీనిప్రకారం తెలంగాణ రాష్ట్రంలోని పది జిల్లాల్లోని కేవలం మూడు ఏజెన్సీ జిల్లాల గిరిజనులకే అసెంబ్లీ, పార్లమెంట్ చట్టసభల్లో అవకాశం కల్పించి మైదాన ప్రాంతంలోని 7 జిల్లాల మైదాన ప్రాంత గిరిజనులకు చట్టసభలకు రాకుండా నిరోధించారన్నారు. రాష్ట్ర గిరిజన జనాభాలో 70 శాతం మైదాన ప్రాంత జిల్లాలు మహబూబ్ నగర్, మెదక్, రంగారెడ్డి, నిజామాబాద్, కరీంనగర్, నల్లగొండ హైదరాబాద్ అసెంబ్లీ పార్లమెంట్ లో మైదాన ప్రాంత గిరిజనులకు సీట్లు కేటాయించాలన్నారు ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ సంఘం నర్సాపూర్ నియోజకవర్గం నాయకులు దశరత్,శివంపేట మండల నాయకులు రాజు, భిక్య, హన్య నాయక్ కిషన్ నాయక్, నెహ్రు, మీట్య నాయక్ అరుణ్ లు పాల్గొన్నారు.

## హలో మాల-ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**-జాతీయ మాలమహానాడు తెలంగాణ రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యుడు చిట్టిమల్ల సమ్మయ్య.**

మంగపేట,నవంబరు16(తెలంగాణ పత్రిక):



ములుగు జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు ములుగు నియోజకవర్గం ఇన్చార్జి జనగాం రవీందర్ అధ్యక్షతన,హలో మాల-చలో ఢిల్లీ కార్యాక్రమానికి ములుగు జిల్లా ఇంచార్జి రాష్ట్ర అధికార ప్రతినిధి నీరటి రాములు,రాష్ట్ర పోలీట్ బ్యూరో సభ్యుడు చిట్టిమల్ల సమ్మయ్య ముఖ్య అతిథులుగా మాట్లాడుతూ జాతీయ మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఆధ్వర్యంలో నవంబర్ 26న రాజ్యాంగ హక్కుల సాధన కోసం “ఛలో ఢిల్లీ” కి సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించడం జరిగింది. జాతీయ మాల మానాడు తెలంగాణ రాష్ట్ర పోలీస్ బ్యూరో సభ్యుడు చిట్టిమల్ల సమ్మయ్య మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఆమోదంలోకి వచ్చిన రోజు నవంబర్ 26 రోజే ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద రాజ్యాంగ హక్కుల సాధన సభ జరపడం జరుగుతుందని, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు ఈ దేశంలోని పౌరులకు హక్కులు మరియు దేశ ప్రజలందరికీ, ఓటు హక్కుతోనే ప్రజాస్వామ్యాన్ని ఏర్పరచుకునే అవకాశాన్ని కల్గించిన మహెూన్నత నాయకుడు బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రపంచ దేశాలలోనే ఎక్కడ లేని విధంగా,మహిళలకు,పురుషులతో సమాణమైన హక్కులను కల్పించిన మహనీయుడు బాబా సాహెబ్ అంబేద్కర్, ఈ దేశానికి సుస్థిర మహెూత్తర రాజ్యాంగాన్ని అందిస్తే రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 సంవత్సరాలైనా పాలకులు రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీసే విధంగా దళితులపై దాడులు వారి హక్కులకు భంగ%శీ% కల్పిస్తూ పాల్పడుతున్నారు.ఉదాహరణకి గౌరవ సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ గావాయ్ పై సుప్రీం కోర్ట్ లోనే మతోన్మాద లాయర్ షూ విసరడం ఒక దేశ అత్యున్నత పదవిలో ఉన్న దళితులకే ఈ పరిస్థితి ఉంటే ఇక దేశంలో ఉన్న సామాన్య దళితుల పరిస్థితి ఏమిటో అర్థం చేసుకోవాలన్నారు.

## ఎన్ కేర్ సుమన హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరం

**-ఆరోగ్యమే మహాభాగ్యం.**

**-ఎంత సంపద ఉన్నా, ఆరోగ్యం లేకపోతే ఆనందం శూన్యం.**

శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక నవంబర్16.





మంచి అలవాట్లు, సరైన ఆహారం, మరియు వ్యాయామం మన జీవితంలో తప్పక పాటించాల్సిన నియమాలు.బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్ ఈరోజు వివేకానంద నగర్ డివిజన్, వేంకటేశ్వర నగర్ లో ఎన్ కేర్ సుమన హాస్పిటల్ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేసిన డివిజన్ అధ్యక్షులు వంశీ రెడ్డి ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా పాల్గొని ఉచిత మెగా వైద్యపరీక్షల శిబిరాన్ని ప్రారంభించిన బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉచిత మెగా వైద్యపరీక్షల శిబిరాన్ని ఏర్పాటు చేయాలనే ఆలోచనే చాలా గొప్ప విషయం అని, ఈ హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేసిన వివేకానంద నగర్ డివిజన్ అధ్యక్షులు వంశీ రెడ్డి కి, ఎన్ కేర్ సుమన హాస్పిటల్ సిబ్బందికి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు, మన జీవితంలో ఆరోగ్యం అనేది చాలా ముఖ్యమని, మన దగ్గర ఎంత సంపద ఉన్నా, ఆరోగ్యం లేకపోతే మనం ఆనందంగా ఉండలేమని, అందుకే, ఆరోగ్యమే మహాభాగ్యం అని మన పెద్దవాళ్ళు ఎప్పుడూ చెప్తూనే ఉంటారన్నారు,ఈ శిబిరంలో మనకు చర్మ వ్యాధులు, ఆర్థోపెడిక్ పరీక్షలు, బి. పి , షుగర్ టెస్టులు, మరియు రక్త పరీక్షలు ఉచితంగా చేసి, ఏమైనా చిన్న సమస్యలు ఉంటే, ఇక్కడే డాక్టర్లు సలహాలు ఇస్తారన్నారు, ?ఎలాంటి ఆహారం తీసుకోవాలి, రోజూ ఎంత వ్యాయామం చేయాలి అనే విషయాలను మనకు తెలియజేస్తారన్నారు, మన ఎప్పుడూ ?మంచి అలవాట్లు, సరైన ఆహారం, మరియు వ్యాయామం మన జీవితంలో తప్పక పాటించాలని, అప్పుడే మనమందరం ఆరోగ్యంగా, సంతోషంగా జీవించగలమని అన్నారు,ఈ కార్యక్రమంలో దుర్గా ప్రసాద్,నాగభూషణం, నర్సింగ్ రావు, బాలు యాదవ్, భాస్కర్ గౌడ్, రేపన్ రాజు, సాయి, మమత,రేణుక, జయశ్రీ, మరియు కార్యకర్తలు, స్థానిక కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## ముదిరాజు కులస్తులంతా ఐక్యతతో హక్కులను సాధించుకోవాలి





**ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకులు భాష బోయిన భాస్కర్**

కోదాడ: నవంబర్ 16 (తెలంగాణ పత్రిక)

ముదిరాజులు సమాజ అభివృద్ధిలో ముందుండి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ముదిరాజు సంఘం రాష్ట్ర నాయకులు భాష బోయిన భాస్కర్ అన్నారు ఆదివారం పట్టణంలోని రామిరెడ్డి పాలెం వద్ద మామిడి తోటలో ముదిరాజు కులస్తుల ఆధ్వర్యంలో కార్తీక మాస వనభోజన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని జమ్మి చెట్టుకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి అనంతరం ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ ముదిరాజులు ఆర్థికంగా రాజకీయంగా ఎదగాలని అందుకు ముదిరాజు కులస్తులంతా ఐక్యమత్యంగా ఉండి తమ సమస్యల పరిష్కారించు కోవాలని తెలిపారు ముదిరాజులు ఆర్థికంగా రాజకీయంగా ఎదగాలని సమాజ అభివృద్ధికి అనేక సేవా కార్యక్రమాలు చేపట్టి సమాజంలో పేరు ప్రఖ్యాతులు సంపాదించుకోవాలని తెలిపారు ముదిరాజుల సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తానని పట్టణములు మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సహకారంతో ముదిరాజులకు నూతన భవనాన్ని నిర్మించేందుకు తన వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ ముసి శ్రీనివాస్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తమ్మనబోయిన వీరబాబు ,చారుగుండ్ల సత్తయ్య, ముసి మట్టయ్య ,అల్లి వీరబాబు, కైలాస వెంకటేశ్వర్లు ,చిలక రమేష్ గుండ్లపల్లి వెంకయ్య టి రామయ్య, కె నాగార్జున్ ,కాకి సీతారాములు, నాయిని మల్లయ్య, ముదిరాజు మహిళా సోదరులు మరియు ముదిరాజ్ కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# యాదవ సంగం కార్తీకమాస వనభోజన మహోత్సవ





**-కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్, మహేష్ యాదవ్.**

శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక నవంబర్ 16.

ఈరోజు కే.పి.హెచ్.బి గోవర్ధన గిరి ఆలయం వద్ద యాదవ కూకట్పల్లి యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్తీకమాస వనభోజన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందరం కార్తీకమాస వనభోజన కార్యక్రమం నిర్వహించుకోవడం చాల ఆనందకరమైన విషయం అని అన్నారు, వనభోజనాలు, సమావేశాలు మాత్రమే కాకుండా యాదవ సోదరులు అందరూ కలిసి ఒక కమిటీ నీ ఏర్పాటు చేయాలని కోరారు, ఈ కమిటీ ఆర్థికంగా , సామాజికంగా వెనుకబడిన వారిని గుర్తించి వారి ఆరోగ్యపరమైన, విద్యాపరమైన , మాట సాయం అందించి మనం అందరినీ వృద్ధిలోకి తీసుకురావాలని సూచించారు, నా వంతు సహాయ ,సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని, ఎలాంటి సమస్య ఉన్నా నా దృష్టికి తీసుకురావాలని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో మహేష్ యాదవ్, రామచంద్ర యాదవ్, నాగరాజు యాదవ్, శ్రీనివాస్ యాదవ్, శంకర్ యాదవ్, వెంకటేష్ యాదవ్,రమణ, వికాస్,వెంకట సుబ్బయ్య, వెంకటేశ్వర్లు మరియు సంఘ నాయకులు, యాదవ సోదర, సోదరీమణులు పాల్గొన్నారు.

# కష్ట కాలంలో ఉన్న ప్రతి కార్యకర్తకు సహాయం అందించే దిశగా సేవాదళ్ కార్యక్రమం

**-కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చుక్క రమేష్ గౌడ్**

నర్సంపేట/దుగ్గొండి నవంబర్ 16 తెలంగాణపత్రిక



నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఆదేశాల మేరకు దుగ్గొండి మండలం మల్లంపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు సేవాదళ్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టి ప్రారంభించారు. మల్లంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు వెండి సక్కుబాయి తన కళ్ళు ఆపరేషన్ చేయించుకొని ఇంటిదగ్గర విశ్రాంతి తీసుకుంటున్న ఆమెను దుగ్గొండి మండల పార్టీ అధ్యక్షుడు చుక్క రమేష్ స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి వెళ్లి పరామర్శించి,కాంగ్రెస్ సేవాదళ్ కార్యక్రమంలో భాగంగా ఆమెకు 10000 రూపాయల ఆర్థిక సహాయం అందించారు. అనంతరం చుక్క రమేష్ మాట్లాడుతూ నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఆదేశానుసారం సేవాదళ్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని,కష్టకాలంలో ఉన్న మండలంలోని ప్రతీ కార్యకర్తకు సహాయం అందించే దిశగా ఈ సేవాదళ్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని,ఈ సేవాదళ్ కార్యక్రమం నిరంతర ప్రక్రియ అని అన్నారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట ఏఎంసీ డైరెక్టర్ హింగే రామరావు,మాజీ ఎంపీపీ బూరుగు రవీందర్,యూత్ మండల అధ్యక్షులు కొత్తకొండ రవివర్మ,మాజీ మండల ప్రధాన కార్యదర్శి ఎడెల్లి శ్రీనివాస్ రెడ్డి,మండల ప్రచార కార్యదర్శి కూరతోట సురేష్,బ్లాక్ కాంగ్రెస్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాగం శివాజీ,మండల సీనియర్ నాయకులు గన్న ప్రమోద్,దారావత్ రాజు,యార నర్సిరెడ్డి,మట్ట స్వామి యాదవ్,బండారి ప్రకాష్,అకేలి ప్రవీణ్,శంకేసి రమేష్,కానుగుల కుమారస్వామి,కోట నరేష్,కుక్కమూడి రాజు,పొన్నాల మైపాల్,ఇజ్జగిరి నరేష్,మండల కార్యదర్శి జంగిలి రవి,గ్రామ శాఖ అధ్యక్షులు మహ్మద్ సర్వర్,అల్లాపురం ప్రదీప్,ఇట్టబోయిన ఐలయ్య,ఎన్ఆర్ఐ యశ్వంత్ లు పాల్గొన్నారు.

# మున్నూరు కాపు కులస్తులు ఐక్యతగా ఉంటూ అన్ని రంగాల్లో ముందుండాలి

**-రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**

కొత్తగూడెం ఆర్ సి నవంబర్ 16 (తెలంగాణ పత్రిక )





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మున్నూరు కాపు కులస్తులు ఐక్యతగా ఉంటూ అన్ని రంగాల్లో ముందుండాలని,రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, అన్నారు.,కార్తీకమాస వన సమారాధన,సందర్భంగా ఆదివారం పాల్వంచ,మున్నూరు కాపు సంక్షేమ సంఘం,భద్రాచలం డివిజన్ కాపు సంఘం, ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్తీక మాసం వనభోజనాల, కార్యక్రమాల్లో,కొత్వాల, పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మున్నూరు కాపు కులస్తులు అధిక సంఖ్యలో ఉన్నారని,వారు రాజకీయంగా, సామాజికంగా,ఆర్థికంగా, ముందుండాలన్నారు.మున్నూరు కాపు కులస్తులు ఎలాంటి అభిప్రాయ బేధాలు లేకుండా కుల సభ్యుల సమస్యల పరిష్కారానికై కృషి చేయాలని,కొత్వాల, అన్నారు. ఈ కార్యక్రమాల్లో కార్తీక వన సమారాధన ఉత్సవాల నిర్వాహకులు పాల్గొన్నారు.

# భారతీయ ప్రజాస్వామ్యంలో మీడియా పత్రిక ఒక కీలకశక్తి ఐలయ్య యాదవ్

ఓదెల నవంబర్ 16(తెలంగాణ పత్రిక)



భారత ప్రజాస్వామ్యంలో పత్రిక ఒక కీలక శక్తి అని ఐలయ్య యాదవ్ అన్నారు. పత్రిక దినోత్సవం పురస్కరించుకొని ఓదెల మండలం కోలనూరు రైల్వే గేటు దగ్గర తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు గుండేటి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో పత్రిక మిత్రులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు అనంతరం మాట్లాడుతూ భారతీయ పత్రిక దినోత్సవ సందర్భంగా భారతదేశంలో జర్నలిజం మీడియా వ్యవస్థ రిపోర్టర్లు ప్రస్తుతం పరిస్థితుల ఒక సమగ్ర దృష్టి చేసుకోవలసిన అవసరం ఉందని నాలుగో స్తంభం ప్రజాస్వామ్యానికి నాడి భారత ప్రజాస్వామ్యంలో మీడియా ఒక కీలక శక్తి అని అన్నారు ఇది కేవలం వార్తల వహా కం కాదు అధికారాన్ని ప్రశ్నించే ధైర్యం సమాజాన్ని విషాన్ని దేశం చేసే శక్తి పత్రిక అని అన్నారు ప్రజల బాధను ప్రభుత్వానికి వినిపించే రంగమే పత్రిక ఆ రంగాలతోని అవినీతి అరికట్టడం లో పత్రిక కీలకపాత్రాన్ని ఎక్కడ ఏ మూలకు ఏ సంఘటన జరిగిన దేశంలోనే గాక ప్రపంచంలో ఎక్కడైనా సమాచారాన్ని ఇంటింటికి అందించే సాంస్కృతి పత్రిక రంగా. ఎక్కడ అన్యాయం జరిగిన అండగా ఉండి న్యాయం చేసిన చరిత్ర పత్రిక రంగానిధి అన్యాలను అక్రమాలను వెలికి తీసేది రంగం పత్రిక రంగం అని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సామ ఢిల్లీ శంకర్, కర్రలక్ష్మారెడ్డి, జిదులసారయ్య,సాతురి రాజేశం,మేర శంకరయ్య, బండారి చంద్రయ్య,గాజుల శివశంకర్,రవి, గుండేటిరాహుల్,అశోక్, శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి వైపు పరుగులు తీస్తున్న మెదక్

**-మెదక్ అభివృద్ధి కోసం రూ 48.70 కోట్లు విడుదల**

**-ఎమ్మెల్యే కృషితో మెదక్ కు మరిన్ని నిధులు రాబోతున్నాయి**

**-మెదక్ ను సుందరనందనవనంగా తీర్చిదిద్దుతాం**

**-మున్సిపల్మాజీ చైర్మన్ తొడుపునూరి చంద్రపాల్**

మెదక్ జిల్లా ప్రతినిధి నవంబర్ 16(తెలంగాణ పత్రిక)



మెదక్ యువ ఎమ్మెల్యే నాయకత్వంలో మెదక్ అభివృద్ధి వైపు పరుగులు తీస్తుందని మాజీ మున్సిపల్ చైర్మన్ తొడుపునూరి చంద్రపాల్ స్పష్టం చేశారు.ఆదివారం మెదక్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ నేతలతో కలిసి విలేకర్లతో మాట్లాడారు. మెదక్ మున్సిపల్ అభివృద్ధి కి రూ 48.70 కోట్లు విడుదలయ్యాయన్నారు.

టియుఎఫ్ఐడిసి ద్వారా రూ 34 కోట్లు, యూఐడిఎఫ్ ద్వారా రూ 14.70 కోట్లు వచ్చాయాని, వాటి ద్వారా మెదక్ పట్టణంలోని అన్ని వార్డుల్లో అభివృద్ధి పనులు త్వరలోనే ప్రారంభిస్తామన్నారు.గత ప్రభుత్వ హయాంలో ఏనాడూ ఇంత పెద్ద మొత్తంలో నిధులు విడుదల కాలేదన్నారు.పట్టణంలో ని ఆయా కాలనీల్లో ప్రధాన రోడ్లను పూర్తిచేస్తామన్నారు. హైదరాబాద్ లోని కేబుల్ బ్రిడ్జి తరహా లో మెదక్ లో ఉన్న బ్రిడ్జిలను సుందరికరిస్తామన్నారు. డబుల్ బెడ్ రూం కాలనీ, జర్నలిస్టు కాలనీల్లో మౌలిక వసతులు కల్పిస్తామన్నారు. ఇప్పటికే ఏడుపాయల, మెదక్ చర్చి అభివృద్ధి కి రూ 70 కోట్లు ఇచ్చామన్నారు. మెడికల్, నర్సింగ్ కాలేజీలను, ఆర్టీయే కార్యాలయాలను త్వరలోనే నిర్మిస్తామని తెలిపారు. మెదక్ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే అహర్నిశలు శ్రమిస్తున్నారని, రానున్న రోజుల్లో మరిన్ని నిధులు తెచ్చేందుకు ఎమ్మెల్యే రెడీగా ఉన్నారన్నారు. పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డి కి, మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశం లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముత్యం గౌడ్, లల్లూ,లక్ష్మీనారాయణ గౌడ్, హమీద్, ప్రవీణ్ గౌడ్, కోర్వి రాములు, హంజాద్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ తోనే గ్రామాలలో అభివృద్ధి: యువజన నాయకుడు దుర్గం ప్రశాంత్

వాంకిడి, నవంబర్ 16 (తెలంగాణ పత్రిక):-



వాంకిడి మండలంలోని అకిని గ్రామాన్ని కాంగ్రెస్ యువజన అధ్యక్షుడు దుర్గం ప్రశాంత్ ఆదివారం సందర్శించి, గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడారు. గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ పాలనలోనే వేగంగా జరుగుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లను విస్తృతంగా మంజూరు చేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ నని ఆయన అన్నారు. లబ్ధిదారులు ప్రభుత్వం సూచించిన విధంగా గడువులోపు ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయాలని సూచించారు. ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యమని పేర్కొన్నారు. యూత్ సభ్యులు గణేష్, ప్రకాష్, ఈశ్వర్, గణపతి తదితరులు పాల్గొన్నారు.



## కొనుగోళ్లలో ఇంకా వేగం పెంచాలి

**ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

మెదక్ జిల్లా చిన్నశంకరంపేట నవంబర్ 16 (తెలంగాణ పత్రిక)

దాన్యం కొనుగోళ్లలో ఇంకా వేగం పెరగాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు ఆదివారం చిన్న శంకరంపేట మండలం అంబాజీపేట గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తాహ సిల్దార్ మాలతీతో కలిసి పరిశీలించారు. ముందుగా కేంద్రానికి ఇప్పటివరకు వచ్చిన ధాన్యం ఎంత! అందులో ఎంత మేరకు కొనుగోలు చేశారు ఇంకా తేమశాతం రావలసిన ధాన్యం ఎంత ఉంది, కొనుగోలు పూర్తి అయిన ధాన్యం వివరాలు ఆన్లైన్లో నమోదు చేశారా లేదా, అలాగే కొనుగోలు అయిన ధాన్యం ట్యాగ్ చేసి మిల్లులకి తరలించాలని అధికారులకు సూచించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగేలా స్పెషల్ ఇన్స్పెక్షన్ టీంను నియమించి పర్యవేక్షణ చేసేలా తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు ఆ తరువాత చిన్న శంకరంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు ఆరోగ్య కేంద్రంలోని రికార్డులను పరిశీలించారు డ్యూటీలో ఉన్న స్టాప్ హాజరు పట్టికను పరిశీలించారు సెలవు రోజులలో కూడా వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు, నిర్వాహకులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిమాన, జైలు తప్పదు జిల్లా ఎస్పి అశోక్ కుమార్

**రోడ్డు ప్రమాదాల నివారణకే డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు**

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) నవంబర్ 16



మత్తులో వాహనం నడపడం చట్ట విరుద్ధమే కాకుండా, సమాజానికి తీవ్ర ముప్పు.డ్రంకన్ డ్రైవ్పై జీరో టాలరెన్స్ విధానంతో కఠిన అయిన చర్యలు కొనసాగుతాయి. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే తప్పకుండా చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాం అని జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ఐపిఎస్ తెలిపారు. గడిచిన 10 నెలల్లో జిల్లా వ్యాప్తంగా 8686 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేయడం జరిగిందని, మద్యం సేవించి వాహనం నడిపి ప్రమాదాలకు కారణమైన వారిపై 304-2 ఐపిసి సెక్షన్ కింద కేసులు బుక్ చేయడంతో పాటు కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తూ పట్టుబడిన వ్యక్తుల డ్రైవింగ్ లైసెన్స్ రద్దుకు సిఫారసు చేయడం జరుగుతుందన్నారు.జిల్లా లో రోడ్డు ప్రమాద నివారణ చర్యల్లో భాగంగా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిరంతరం నిర్వహిచడం జరుగుతుదని అన్నారు.డ్రంకెన్ డ్రైవ్ లో పట్టుబడిన వారిని వారి కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహిస్తూ, ప్రజలలో అవగాహన కల్పిస్తున్నా%శీ% అన్నారు.

## జిల్లా స్థాయి కబడ్డీ పోటీలకు బాల బాలికల ఎంపిక

ఆత్మకూర్: నవంబర్ 16, (తెలంగాణ పత్రిక ):



జిల్లాస్థాయిలో జరగనున్న కబడ్డీ పోటీలకు ఆత్మకూర్ దామెర శాయంపేట మండలం నుండి ఎంపికైనట్లు బరుపట్ల కిరీటి తెలిపారు. ఆదివారం ఆత్మకూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలోబరుపట్ల కిరీటి ఆత్మకూరు కబడ్డీ ఆసోసియేషన్ ఆధ్వర్యంలో ఆత్మకూరు లో జోన్ కబడ్డీ సెలక్షన్స్ జరిగాయి ఇందులో 140 మంది కబడ్డీ ప్లేయర్స్ బాల బాలికలు పాల్గొన్నాగా 20 మంది బాలపాలికలు ఎంపికైనట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గడ్డం రమేష్ గౌడ్ ,హాసన్ పర్తి జోన్ అధ్యక్షులు జోన్ సెక్రటరీ శ్రీనివాస్, ఆత్మకూరు మాజీ పిఎసిఎస్ చెర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్, వాగ్దేవి కాలేజ్ ఫిజికల్ డైరెక్టర్ కిషన్, మండల ఉపాధ్యక్షులు సంగలా రాజు, సెయింట్ థెరీసా స్కూల్ పిటి శ్రీకాంత్ మండల నాయకులు సంగే మహేందర్, మండల యూత్ కార్యదర్శి కరీం, బయ్యా రవికుమార్, దుర్గ ప్రసాద్ , తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోళ్లలో ఇంకా వేగం పెంచాలి

-ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ జిల్లా చిన్నశంకరంపేట నవంబర్ 16 (తెలంగాణ పత్రిక)

దాన్యం కొనుగోళ్లలో ఇంకా వేగం పెరగాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు ఆదివారం చిన్న శంకరంపేట మండలం అంబాజీపేట గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తాహ సిల్దార్ మాలతీతో కలిసి పరిశీలించారు. ముందుగా కేంద్రానికి ఇప్పటివరకు వచ్చిన ధాన్యం ఎంత! అందులో ఎంత మేరకు కొనుగోలు చేశారు ఇంకా తేమశాతం రావలసిన ధాన్యం ఎంత ఉంది, కొనుగోలు పూర్తి అయిన ధాన్యం వివరాలు ఆన్లైన్లో నమోదు చేశారా లేదా, అలాగే కొనుగోలు అయిన ధాన్యం ట్యాగ్ చేసి మిల్లులకి తరలించాలని అధికారులకు సూచించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగేలా స్పెషల్ ఇన్స్పెక్షన్ టీంను నియమించి పర్యవేక్షణ చేసేలా తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు ఆ తరువాత చిన్న శంకరంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు ఆరోగ్య కేంద్రంలోని రికార్డులను పరిశీలించారు డ్యూటీలో ఉన్న స్టాప్ హాజరు పట్టికను పరిశీలించారు సెలవు రోజులలో కూడా వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు, నిర్వాహకులు పాల్గొన్నారు.

## టీవీ సీరియల్ నటి తండ్రి దశదిన కార్యక్రమానికి హాజరైన పరికపల్లి శ్రీను

నవంబర్ 16 కొణిజర్ల (తెలంగాణ పత్రిక)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: అశ్వాపురం, జగ్గారం టీవీ జయం సీరియల్ యాక్టర్ స్వప్న చౌదరి తండ్రి అమ్మినేని నాగేశ్వరావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు వారి దశదిన కర్మకు హాజరై చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు పరికపల్లి శ్రీను పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



## ఢిల్లీకి బయలుదేరిన ఎమ్మార్పీఎస్ నాయకులు

మెదక్ జిల్లా చిన్నశంకరంపేట మెదక్ జిల్లా నవంబర్ 16 (తెలంగాణ పత్రిక )

హాలో మాదిగ.. చలో ఢిల్లీ కార్యక్రమంలో భాగంగా ఆదివారం మెదక్ జిల్లాచిన్న శంకరంపేట మండలానికి చెందిన ఎమ్మార్పీఎస్ నాయకులు ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. అనంతరం అంబేద్కర్ సంఘం జిల్లా, ప్రధాన కార్యదర్శి ముత్తిగళ్ల రామచంద్రం మాట్లాడుతూ, సుప్రీంకోర్టు జడ్జి సీజేఐ గవాయి మీద జరిగిన దాడికి నిరసనగా ఢిల్లీలోని జనతా వద్ద దళిత ఆత్మగౌరవ ప్రదర్శనలో పాల్గొనడం జరుగుతుందని తెలిపారు. వెంటనే కేంద్ర ప్రభుత్వం స్పందించి దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు తొట్ల దుర్గతి, కొలుపుల రామస్వామి, ముత్తిగళ్ళ జనార్ధన్, ముత్తిగళ్ల రామచంద్రం ఉన్నారు.

## స్పెషల్ లోక్ అదాలత్‌లో 1861 కేసుల్లో రాజీ జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్.

-స్పెషల్ లోక్ అదాలత్ ద్వారా సైబర్ మోసాల్లో కోల్పోయిన రూ.20 లక్షల మొత్తం బాధితులకు రీఫండ్.



జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) నవంబర్16

15వ తేదీ వరకు జరిగిన స్పెషల్ లోక్ అదాలత్ లో భాగంగా, జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీసు స్టేషన్లలో నమోదైన,రాజీ పడటానికి అవకాశం ఉన్నటువంటి,చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న 1861 కేసులలో ఇరు వర్గాలను రాజీ కుదిరచడం జరిగిందని జిల్లా ఎస్పి తెలిపారు.జిల్లాలో నమోదు అయిన 66 సైబర్ క్రైమ్ కేసుల్లో, బాధితులు కోల్పోయిన మొత్తం రూపాయలు 20 లక్షలను తిరిగి పొందేలా రీఫండ్ ప్రక్రియను ఈ స్పెషల్ లోక్ అదాలత్ ద్వారా పూర్తి చేసినట్లు ఎస్పీ తెలిపారు.సైబర్ సేఫ్టీ,బ్యాంకింగ్, కోఆర్డినేషన్ టెక్నికల్ ట్రాకింగ్ మరియు వేగవంతమైన ఫ్రీజింగ్ చర్యల వల్ల ఈ మొత్తాన్ని తిరిగి అందించగలిగామని అన్నారు. స్పెషల్ లోక్ అదాలత్‌ను విజయవంతంగా నిర్వహించిన జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ, పోలీస్ అధికారులు, సిబ్బందిని ఎస్పీ గారు అభినందించారు.

# బిఆర్ఎస్ పార్టీ, కేటీఆర్, హరీష్ రావు పేర్లు ఉచ్చరించే హక్కు కల్వకుంట్ల కవితకు లేదు

-జడ్పీ కోఆప్షన్ మాజీ సభ్యులు మన్సూర్

శివంపేట/తెలంగాణ పత్రిక16



శివ్వంపేట లో విలేకరుల సమావేశంలోమాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ పుణ్యాన ఎంపి గా, ఎమ్మెల్సీ గా ఎన్నికయి పార్టీని విమర్శించడమ్ ఆమె దిగజారుడు రాజకీయనికి నిదర్శనం అని అన్నారు. పార్టీ అధినేత కేసీఆర్ కూతురు కాబట్టే ఇన్ని రోజులు ఓపిక పట్టమని వివరించారు. గతంలో లిక్కర్ కేసులో, జైలుకు వెళ్లడంతోనే, 2023లో పార్టీ అధికారం కోల్పోవడం జరిగిందని అన్నారు. పార్టీలో, ఉద్యమంలోఎంతో మంది నాయకులు ఉన్నా కేసీఆర్ కూతురు కాబట్టే అవకాశాలు వచ్చిన, నాయకులందరు అధిష్టానం నిర్ణయాన్ని శిరసవహించామని అన్నారు, కేసీఆర్ లేకపోతే కవిత అడ్రస్ ఉండదని, ఉద్యమాలగడ్డ మెదక్ వచ్చి కేటీఆర్ ను, హరీష్ రావు ను విమర్శిడం ఆమె చౌకబారుతనానికి నిదర్శనం అని అన్నారు. హరీష్ రావు కు రెడ్డిపల్లి, చిప్పల్ తుర్తి లో 400ఎకరాల్లో ఫార్మ్ హౌస్ ఉందని విమర్శిడం చూస్తుంటే మతిభ్రమి0చిదని అన్నారు. హరీష్ రావు ప్రజల్లో ఉన్న వ్యక్తని, మీ లాగా పార్ట్ టైమ్ పొలిటిషన్ కాదని అన్నారు హరీష్ రావు కు ఫార్మ్ హౌస్ ఉందని నిరూపించకపోతే కవిత ను అడుగడుగునా అడ్డుకుంటామని హెచ్చరించారు. ఇప్పటికయినా అవగాహనాతో మాట్లాడాలని సూచించారు. నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మా రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గంలో పార్టీ బలియమైన శక్తిగా ఎదిగిందని, నర్సాపూర్ నియోజకవర్గంలో రాబోవు రోజుల్లో స్థానికసంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురావేస్తామని ధీమా వ్యక్తం చేశారు.

# అక్రమంగా ఇసుక డంపుల నిల్వ పట్టించుకోని అధికారులు

-ట్రాక్టర్ సహాయంతో యథేచ్ఛగా ఇసుకను వాగుల నుంచి తరలింపు

-అక్రమ ఇసుక రవాణాను అడ్డుకోవాలని భూగర్భ జలాలు అడుగంట కుండా చూడాలి

నార్సింగి నవంబర్ 16 తెలంగాణ పత్రిక

మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలో అధికారుల అండ దండలతో ఇసుక వ్యాపారులు గత కొద్ది రోజులుగా ట్రాక్టర్ సహాయంతో యథేచ్ఛగా ఇసుకను మండలంలోని వాగుల నుంచి తరలించి అక్రమార్జనకు పాల్పడుతున్నారు. కొందరు ఇసుక వ్యాపారులు అదును చూసి రాత్రి పది గంటల నుండి తెల్లవారుజామున అయిదు గంటల వరకు అక్రమ రవాణా చేస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం,అక్రమార్కులకు అడ్డు అదుపూ లేకుండా పోయింది.ఈ నెల14 న స్థానికులు 100 నెంబరు కు ఫోన్ చేసి ఇసుక అక్రమ రవాణా పై సమాచారం ఇవ్వగా తహశీల్దార్, పోలీస్ సిబ్బంది ఇసుక డంపు ఉన్న ప్రదేశంలో సందర్శించి అక్రమంగా నిలువ చేసిన దాదాపు 15 ట్రాక్టర్ల ఇసుక ను పంచనామా జరిపి సీజ్ చేశారు.సీజ్ చేసిన ఇసుక ను ఈ నెల 17 సోమవారం వేలం వేస్తున్నట్లు ప్రకటించారు.ఇక్కడ



విస్మయం కలిగించే విషయం ఏమిటంటే అధికారులు స్వాధీన పరుచుకున్న ఇసుక డంప్ కు వెళ్ళే దారి లోనే మరొక అక్రమ ఇసుక డంప్ దర్శన మివ్వడం దానిని అధికారులు పట్టించుకోక పోవడం, చూసి చూడనట్లు వ్యవహరించడం, ఫిర్యాదు చేసిన డంప్ సీజ్ చేసి దారిలో ఉన్న డంప్ పై చర్యలు తీసుకోకుండా ఉండడం పట్ల ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.సీజ్ చేసిన ఇసుక వేలం జరగక ముందే అదే దారిలో శంకాపూర్ శివారులోని అక్కిరేణి కుంటలో మరో ఇసుక డంప్ ఉంది.రోజు రాత్రి అయితే చాలు వ్యాపారులు అక్రమ ఇసుకను తెల్లార్లూ దర్జాగా తరలిస్తున్నారు.స్థానికులు పలుమార్లు ఇసుక అక్రమ తరలింపు పై ప్రశ్నిస్తే దిక్కున్న చోట చెప్పుకోమని స్థానికులను బెదిరిస్తున్నారు.రాత్రి పూట పెద్దగా శబ్దాలు చేస్తూ వేగంగా ఇష్టం వచ్చినట్టు వీధుల గుండా ట్రాక్టర్లు తిరుగుతూ స్థానికులకు ఇబ్బందులకు గురి చేస్తుండడం పై పలువురు ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు.పగలంతా పనిచేసే అలిసిపోయి నిద్ర పోదాం అనుకుంటే ట్రాక్టర్ల శబ్దాలతో నిద్ర లేకుండా పోతుందని స్థానికులు చిర్రెత్తుతున్నారు.రెవెన్యూ, మైనింగ్ పోలీసు అధికారుల కళ్ళముందే ఇసుక డంప్ చేసినా అక్కడి నుంచి విక్రయించడానికి తరలి పోతున్నా ఎందుకు పట్టించుకోవడం లేదని ఎందుకు ఇలా జరుగుతుందని పరిసర ప్రజలు ప్రశ్నిస్తున్నారు.తరలింపును అడ్డుకోవడానికి ప్రయత్నిస్తే అధికారుల అండ దండల తోనే ఇసుక రవాణా చేస్తున్నామని అక్రమార్కులు బహిరంగంగానే ఒప్పుకోవడం పట్ల ప్రజలు ఆశ్చర్యాన్ని వ్యక్తం చేస్తున్నారు.అధికారులు ఇప్పటికైనా నిద్రావస్థలో నుంచి మేలుకుని అక్రమ ఇసుక రవాణాను అడ్డుకోవాలని భూగర్భ జలాలు అడుగంట కుండా చూడాలని తమ బాధ్యతలను సరిగా నిర్వర్తించేలా సంభందిత శాఖ అధికారులకు జిల్లా స్థాయి అధికారులు ఆదేశించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# ప్రజా తీర్పును గౌరవించడం నేర్చుకోండి

నవంబర్ 16 తెలంగాణ పత్రిక

బిఆర్ఎస్ ప్రజా తీర్పును గౌరవించడం నేర్చుకోవాలని తెలంగాణ రాష్ట్ర పర్యటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. బిఆర్ఎస్ ప్రభుత్వం పదేండ్ల కాలంలో ఎనిమిది లక్షల కోట్ల అప్పు చేసిందని దుయ్యబట్టారు. తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడం తక్కువ, కోట్లకు కోట్లు సంపాదించుకోవడం ఎక్కువ అనే విధంగా బిఆర్ఎస్ పదేళ్ల ప్రభుత్వం పాలన చేసిందని విమర్శించారు. ఎన్నికల్లో బిఆర్ఎస్ 200 కోట్లు ఖర్చు చేసిందని ప్రజల మద్దతుతో గెలిచింది కాంగ్రెస్ అని అన్నారు. సోషల్ మీడియాలో జూబ్లీహిల్స్ అభ్యర్థి వల్లాల నవీన్ యాదవ్ మీద ఎన్నో అబండాలు వేసిన చివరికి ప్రజలు బిఆర్ఎస్ కు తగిన బుద్ధి చెప్పిందని అన్నారు. కాంగ్రెస్ రెండు సంవత్సరాల పాలనకు గెలుపు ఇదే నిదర్శనమని పేర్కొన్నారు. తొందరలోనే లోకల్ బాడీ ఎన్నికలు పెడతారని తెలిపారు. గ్రామాలలో సర్పంచుల పదవులు అయిపోయి రెండు సంవత్సరాలు అవుతుందని, దాని వలన నిధులు రాక గ్రామాలు అభివృద్ధి లో ముందుకు వెళ్లడం లేదని పేర్కొన్నారు. బీసీలకు వ్యతిరేకంగా పనిచేసేది బిజెపి ప్రభుత్వం అని అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో వల్లల నవీన్ యాదవు ను అఖండ మెజార్టీ తో గెలిపించిన జూబ్లీహిల్స్ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. తాను జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఏడు బూతులలో ప్రచారం చేశామని ఆ బూతులో మంచి మెజార్టీ కూడా వచ్చిందని తెలిపారు. బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ కూతురు కల్వకుంట్ల కవిత ప్రెస్ మీట్ లో జగదీశ్వర్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, నిరంజన్ రెడ్డి, వేలకోట్లు ఎలా సంపాదించారో బహిర్గతం చేస్తుందని స్పష్టం చేశారు. ప్రతిపక్ష హోదాలో ఉండి సహకారాన్ని అందించండి స్వాగతిస్తామని అన్నారు. ఈ సమావేశంలో వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ గట్టు గట్టు శీను,సీనియర్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు,డాక్టర్ ఊర రామ్మూర్తి యాదవ్, మాజీ కౌన్సిలర్ వెలుగు వెంకన్న, నేరెళ్ల మధు, దేవేందర్,భైరబోయిన శ్రీను, తండు శ్రీనివాస్, జ్యోతి కరుణాకర్, కుంచం అంజయ్య, యాట వెంకన్న, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.



## లాటరీల పేరుతో ఆర్థికపరమైన మోసాలకు పాల్పడితే కఠిన చర్యలు

నవంబర్ 16 తెలంగాణ పత్రిక



స్థిరాస్తి భూములకు లాటరీలు నిర్వహిస్తూ ఆర్థికపరమైన మోసాలకు పాల్పడితే అలాంటి వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ నరసింహ హెచ్చరించారు. జిల్లాలో అక్కడక్కడ రియల్ ఎస్టేట్ వ్యాపారులు, మరికొంతమంది వ్యవస్థీకృతంగా ఏర్పడి “1000 కట్టు, ఫ్లాటుపట్టు” అంటూ లాటరీ నిర్వహిస్తున్నారని ఇది చట్టపరంగా నేరమని ఎస్పీ తెలిపారు. ఇది వ్యవస్థీకృతమైన ఆర్థిక మోసం అని అన్నారు. ఇలాంటివి పోలీసు దృష్టికి రావడంతో కొంతమందిని ఇలాంటివి మోసపూరితమైన ఆర్థిక నేరమని హెచ్చరించామని మల్ల ఇలాంటి నేరాలకు ఎవరైనా పాల్పడితే అలాంటి వారుపై చట్ట పరంగా కేసులు నమోదు చేసి జైలుకు పంపుతామని తెలిపారు. ఇలాంటి లాటరీలకు ప్రజలు డబ్బు కట్టి మోసపోవద్దని విజ్ఞప్తి చేశారు.

## పోలీసు కుటుంభం మంచి సోదరున్ని కోల్పోయింది



నవంబర్ 16 తెలంగాణ పత్రిక

రోడ్డు ప్రమాదంలో మరణించిన కానిస్టేబుల్ శీలం కమలాకర్ మృతి దేహానికి ప్రభుత్వ ఆస్పటల్ నందు పూలమాల వేసి నివాళి ఘటించారు జిల్లా ఎస్పీ నరసింహ ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదంలో కానిస్టేబుల్ కమలాకర్ మృతి చెందడం చాలా బాధాకరం, ఈ సంఘటన చాలా దురదృష్టకరం, కమలాకర్ మంచి సర్వీస్ రికార్డు కలిగిన వ్యక్తి, ఒక మంచి పోలీస్ కోల్పోయాం అని ఎస్పీ నరసింహ ఆవేద వ్యక్తం చేశారు, కమలాకర్ కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటాం అని, కమలాకర్ ఆశయాలు, ఆలోచనలు ముందుకు తీసుకెళతాము అన్నారు, పోలీసు సిబ్బంది అనుక్షణం ప్రజల రక్షణలో, సమాజ రక్షణలో ప్రాణాలు పణంగా పెట్టీ నిరంతరం పని చేస్తున్నారు. విధుల నిర్వహణలో పోలీసు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి అని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.